12	బ.ఏకాదశి	గురు	శతభిషం	మేషం	ప. 7.28	అన్నప్రాశన, ఊయల, నామకరణం, నూతనకార్యారంభాలు
12	బ.ద్వాదశి	గురు	శతభిషం	తుల	రా. 8.18	నూతన వ్యపారాదులు, క్రయవిక్రయాలు
14	బ.త్రయోదశి	శని	ఉత్తరాభాద్ర	మేష	ప. 7.16	అన్నప్రాశన, ఊయల నామకరణం

Dr. Edupuganti Phanindra Rao

వైశాఖమాసము (17.04.2018 నుండి 15.05.2018 వరకు)

ఏప్రిల్ 2018

18	శు.చవితి	బుధ	రోహిణి	కుంభం	రా. 3.52	వివాహము
18	శు.చవితి	బుధ	రోహిణి	మీనం	రా.4.30	వివాహము
19	శు.పంచమి	గురు	మృగశిర	కుంభం	రా.3.49	వివాహము
21	శు.సప్తమి	శని	పునర్వసు	మీనం	రా.4.21	ప్రయాణములు, నూతన వ్యవహారములు
22	శు.అష్టమి	ఆది	పుష్యమి	వృశ్చికం	రా. 8.38	గర్భాదానం, గృహప్రవేశం, నూతన కార్యాలు
22	శు.అష్టమి	ఆది	పుష్యమి	కుంభం	రా.3.41	కూపఖననము
22	శు.అష్టమి	ఆది	పుష్యమి	మీనం	తె. 4.14	కూపఖననము
25	శు.ఏకాదశి	బుధ	పుబ్బ	వృశ్చిక	రా. 8.21	గర్భాదానము
26	శు.ద్వాదశి	గురు	ఉత్తరఫల్గుని	మీనం	రా. 4.01	కూపఖననము, ప్రయాణములు, నూతన వ్యవహారములు
27	శు.త్రయోదశి	శుక్ర	హస్త	మీనం	రా.3.59	కూపఖననము
28	శు.చతుర్దశి	శని	చిత్త	వృశ్చిక	రా. 8.15	వివాహము, గర్భాదానం, గృహప్రవేశం
28	శు.చతుర్దశి	శని	చిత్త	కుంభం	రా.3.08	వివాహం, గృహారంభం, గృహప్రవేశం
29	పూర్ణిమ	ఆది	స్వాతి	కుంభం	రా. 3.04	వివాహం, గృహారంభములు

మే 2017

03	బ.చవితి	గురు	మూల	కుంభం	రా. 2.58	వివాహము
04	బ.పంచమి	శుక్ర	మూల	వృశ్చికం	రా.7.51	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు, ప్రయాణము
09	బ.నవమి	బుధ	శతభిషం	వృశ్చికం	రా.7.52	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు
11	బ.ఏకాదశి	శుక్ర	ఉత్తరాభాద్ర	వృశ్చికం	రా.7.45	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు

అధిక జ్యేష్ఠమాసము (16.05.2018 నుండి 13.06.2018 వరకు)

26	శు.ద్వాదశి	శని	చిత్త	సింహం	ప. 1.08	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారాలు, ప్రయాణాలు
26	శు.ద్వాదశి	శని	చిత్త	కన్య	ప. 2.10	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారాలు, ప్రయాణాలు

Eduupuguanti Vaidyaraja Rao

26	శు.ద్వాదశి	శని	చిత్త	తుల	సా. 5. 23	ఊయల, వ్యాపారవ్యవహారములు, సాధరణ కార్యాలు
27	శు.త్రయోదశి	ఆది	స్వాతి	సింహం	ప. 11. 41	ఊయల, క్రయవిక్రయాలు, నూతన కార్యారంభం
27	శు.త్రయోదశి	ఆది	స్వాతి	కన్య	ప. 2. 31	ప్రయాణాలు వ్యాపారవ్యవహారాలు, క్రయవిక్రయాలు
31	బ.విదియ	గురు	మూల	సింహం	ప. 12. 48	క్రయవిక్రయాలు, నూతన వ్యవహారాలు
31.	బ.విదియ	గురు	మూల	కన్య	ప. 2. 13	ప్రయాణాలు, వ్యాపార వ్యవహారాలు, క్రయవిక్రయాలు

జూన్ 2018

02	బ.చవితి	శని	ఉత్తరాషాఢ	కన్య	ప. 2. 05	క్రయవిక్రయాలు, నూతన కార్యారంభాలు, ప్రయాణాలు
02	బ.చవితి	శని	ఉత్తరాషాఢ	తుల	సా. 4. 55	ఊయల, నూతనకార్యారంభాలు, వ్యాపారవ్యవహారాలు
03	బ.పంచమి	ఆది	ఉత్తరాషాఢ	సింహం	ప. 11. 31	ఊయల, నామకరణం, నూతన కార్యారంభాలు
03	బ.పంచమి	ఆది	శ్రవణం	కన్య	ప. 2. 01	క్రయవిక్రయాలు, నూతనకార్యార్బాలు
06	బ.అష్టమి	బుధ	శతభిషం	సింహం	ప. 11. 16	ఊయల, నామకరం, నూతనకార్యారంభాలు
08	బ.దశమి	శుక్ర	ఉత్తరాభాద్ర	కన్య	ప. 1. 43	క్రయవిక్రయాలు, నూతనకార్యారంభాలు
10	బ.ఏకాదశి	ఆది	అశ్వని	సింహం	ప. 10. 55	ఊయల, నామకరణం, నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు

నిజ జ్యేష్ఠమాసము (14.06.2018 నుండి 13.02.2018 వరకు)

16	శు.తదియ	శని	పుష్యమి	సింహం	ప. 10. 31	అన్నప్రాశన, ఊయల, నామకరణం
18	శు.షష్టి	సోమ	మఖ	సింహం	ప. 10. 23	వివాహం, ఊయల, నామకరణం, అన్నప్రాశన
18	శు.షష్టి	సోమ	మఖ	తుల	ప. 2. 12	నూతన కార్యారంభాలు, వ్యాపార వ్యవహారములు
20	శు.అష్టమి	బుధ	హస్త	మేషం	రా. 2. 40	వివాహము
20	శు.అష్టమి	బుధ	ఉ.ఫల్గుని	కన్య	ప. 12. 56	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు, ప్రయాణాలు
21	శు.నవమి	గురు	చిత్త	మేషం	రా. 2. 50	వివాహం
22	శు.దశమి	శుక్ర	చిత్త	కన్య	ప. 12. 21	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు
22	శు.దశమి	శుక్ర	చిత్త	తుల	మ. 2. 24	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు
23	శు.ఏకాదశి	శని	స్వాతి	సింహం	ప. 11. 18	ఊయల, నామకరణం, క్రయవిక్రయాలు
25	శు.త్రయోదశి	సోమ	అనూరాధ	తుల	ప. 1. 53	క్రయవిక్రయాలు, వ్యాపార వ్యవహారాలు, ప్రయాణములు

Vijaya Edupuganti Kakinada Rural

27	శు.పూర్ణిమ	బుధ	మూల	సింహం	ప.11.01	అన్నప్రాశన, ఊయల, నామకరణం, నూతనకార్యారంభాలు
27	శు.పూర్ణిమ	బుధ	మూల	తుల	ప.3.20	క్రయవిక్రయాలు, వ్యాపార వ్యవహారాలు, ప్రయాణములు
30	బ.తదియ	శని	ఉత్తరాషాఢ	కన్య	ప.12.15	క్రయవిక్రయాలు, వ్యాపార వ్యవహారాలు, ప్రయాణములు
జూలై 2018						
01	బ.తదియ	ఆది	శ్రవణ	కన్య	ప.12.12	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారాలు, సమావేశములు
01	బ.తదియ	ఆది	శ్రవణ	తుల	ప. 3.05	క్రయవిక్రయాలు, ప్రయాణములు, నూతనకార్యారంభాలు
01	బ.చవితి	ఆది	ధనిష్ఠ	కుంభ	రా.11.05	వివాహము
02	బ.చవితి	సోమ	ధనిష్ఠ	సింహం	ప.10.41	అన్నప్రాశన, సీమంతం, ఊయల, నామకరణం, వివాహం
05	బ.సప్తమి	గురు	ఉత్తరాభాద్ర	కన్య	ప.11.56	నామకరణం, ఊయల, అన్నప్రాశన
05	బ.సప్తమి	గురు	ఉత్తరాభాద్ర	తుల	ప. 2.48	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు, ప్రయాణాలు
05	బ.సప్తమి	గురు	ఉత్తరాభాద్ర	కుంభ	రా.10.48	వివాహం, గర్భాదానం, గృహప్రవేశం
05.	బ.అష్టమి	గురు	ఉత్తరాభాద్ర	మేషం	రా. 1.53	వివాహము (వ్య.చం.)
06	బ.అష్టమి	శుక్ర	రేవతి	తుల	ప. 2.44	నూతనకార్యారంభాలు, వ్యాపార వ్యవహారములు
06	బ.అష్టమి	శుక్ర	రేవతి	కుంభ	రా.10.45	వివాహం, గర్భాదానం
06	బ.నవమి	శుక్ర	రేవతి	మేషం	రా. 1.48	వివాహం (వ్య.చం)
07	బ.నవమి	శని	అశ్వని	సింహం	ప. 9.08	అన్నప్రాశన, నామకరణం, ఊయల, ముఖ్యకార్యక్రమాలు

ఆషాఢమాసము (14.07.2018 నుండి 11.08.2018 వరకు)

14	శు.విదియ	శని	పుష్యమి	సింహం	ప. 9.54	నామకరణం, అన్నప్రాశన, ఊయల
14	శు.విదియ	శని	పుష్యమి	కన్య	ప.11.30	నామకరణం, అన్నప్రాశన, ఊయల
15	శు.తదియ	ఆది	మఖ్య	తుల	ప. 2.08	నూతనకార్యారంభాలు, క్రయవిక్రయాలు, వ్యాపారవ్యహారములు
18	శు.షష్టి	బుధ	హస్త	కన్య	ప.11.06	నామకరణం, అన్నప్రాశన, నూతన కార్యారంభాలు
18	శు.షష్టి	బుధ	హస్త	తుల	ప. 1.56	వ్యాపారవ్యవహారములు, ప్రయాణములు, క్రయవిక్రయాలు
19	శు.సప్తమి	గురు	చిత్త	సింహం	ప. 9.34	నామకరణం,ఊయల, అన్నప్రాశన
19	శు.సప్తమి	గురు	చిత్త	కన్య	ప.11.58	నామకరణం,ఊయల, అన్నప్రాశన

Sri Eduluganti Ramaraju Rani

20	శు.అష్టమి	శుక్ర	స్వాతి	సింహం	ప. 9.30	నామకరణం, అన్నప్రాశన, నూతన కార్యారంభాలు
20	శు.అష్టమి	శుక్ర	స్వాతి	కన్య	ప.10.58	నామకరణం,ఊయల, అన్నప్రాశన, వ్యాపారవ్యవహారాలు
21	శు.నవమి	శని	స్వాతి	సింహం	ప. 9.06	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
22	శు.దశమి	ఆది	అనూరాధ	తుల	ప. 1.41	వ్యాపారవ్యవహారములు, నూతన కార్యారంభాలు, ప్రయాణములు
23	శు.ఏకాదశి	సోమ	అనూరాధ	సింహ	ప. 9.18	నామకరణం, ఊయల, అన్నప్రాశన, నూతనకార్యాలు
23	శు.ఏకాదశి	సోమ	అనూరాధ	కన్య	ప.10.46	నామకరణం, ఊయల, అన్నప్రాశన, వ్యాపారవ్యవహారములు, సీమంతం
25	శు.త్రయోదశి	బుధ	మూల	సింహం	ప. 9.11	నామకరణం, ఊయల, అన్నప్రాశన,
25	శు.త్రయోదశి	బుధ	మూల	కన్య	ప.10.39	నామకరణం, ఊయల, అన్నప్రాశన, క్రయవిక్రయాలు
25	శు.త్రయోదశి	బుధ	మూల	తుల	ప. 1.31	వ్యాపార వ్యహారములు, నూతనకార్యారంభాలు, ప్రయాణాలు
30	బ.తదియ	సోమ	శతభిషం	సింహం.	ప. 8.51	నామకరణం, ఊయల, అన్నప్రాశన
30	బ.తదియ	సోమ	శతభిషం	కన్య	ప.10.18	నామకరణం, ఊయల, అన్నప్రాశన,క్రయవిక్రయాలు

ఆగస్టు 2018

01	బ.పంచమి	బుధ	ఉత్తరాభాద్ర	తుల	ప. 1.03	క్రయవిక్రయాలు, సమావేశములు, వ్యాపార వ్యవహారములు
02	బ.షష్టి	గురు	ఉత్తరాభాద్ర	తుల	ప.12.58	క్రయవిక్రయాలు, సమావేశములు, వ్యాపార వ్యవహారములు
03	బ.షష్టి	శుక్ర	రేవతి	కన్య	ప.10.02	నామకరణం, అన్నప్రాశన, వ్యాపార వ్యవహారాలు
04	బ.అష్టమి	శని	అశ్వని	తుల	ప.12.51	క్రయవిక్రయాలు, సమావేశములు, వ్యాపారవ్యవహారములు
08	బ.త్రయోదశి	బుధ	మృగశిర	కన్య	ప. 9.42	వ్యాపారవ్యవహారములు, నూతనకార్యారంభాలు

శ్రావణమాసము (12.08.2018 నుండి 09.09.2018 వరకు)

15	శు.పంచమి	బుధ	హస్త	సింహం	ప. 7.39	నామకరణం, సీమంతం, అన్నప్రాశన, ఊయల, వివాహము
15	శు.పంచమి	బుధ	హస్త	తుల	ప.10.33	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారములు, ప్రయాణములు
15	శు.పంచమి	బుధ	చిత్త	మీన	రా. 8.44	గర్భాదానము
16	శు.షష్టి	గురు	చిత్త	సింహం	ప. 7.40	నామకరణం, సీమంతం, వివాహము
16	శు.షష్టి	గురు	చిత్త	కన్య	ప. 9.12	నామకరణము, ఊయల, వ్యాపారవ్యహారములు
16	శు.షష్టి	గురు	చిత్త	తుల	ప.11.40	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారులు, ప్రయాణములు

Sri Eduppaganti Pagnaiah Reddy

19	శు.నవమి	ఆది	అనూరాధ	కన్య	ప. 8.59	ఊయల, నామకరణం, సీమంతం అన్నప్రాశన, గృహప్రవేశం
19	శు.నవమి	ఆది	అనూరాధ	తుల	ప.11.27	ఊయల, నామకరణం, సీమంతం అన్నప్రాశన,వివాహము
23	శు.త్రయోదశి	గురు	ఉత్తరాషాఢ	తుల	ప.11.34	నామకరణం, ఊయల, అన్నప్రాశన
24	శు.చతుర్దశి	శుక్ర	శ్రవణం	తుల	ప. 9.58	నామకరణం, ఊయల, అన్నప్రాశన
25	శు.చతుర్దశి	శని	ధనిష్ఠ	తుల	ప.11.28	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యహారములు, ప్రయాణము
25	శు.చతుర్దశి	శని	ధనిష్ఠ	మీనం	రా. 8.05	వివాహము
26	పూర్ణిమ	ఆది	ధనిష్ఠ	కన్య	ప. 8.32	సీమంతం, అన్నప్రాశన, నామకరణం, వివాహం, గృహారంభములు (ష.చం)
27	బ.పాడ్యమి	సోమ	శతభిషం	కన్య	ప. 8.28	సీమంతం, అన్నప్రాశన, నామకరణం, వివాహం, గృహారంభములు (ష.చం)
27	బ.పాడ్యమి	సోమ	శతభిషం	తుల	ప.11.19	సీమంతం, అన్నప్రాశన, నామకరణం, వివాహం, గృహారంభములు
29	బ.తదియ	బుధ	ఉత్తరాభాద్ర	కన్య	ప. 8.20	నామకరణం, ఊయల, సీమంతం, అన్నప్రాశన, గృహారంభములు (ష.చం)
29	బ.తదియ	బుధ	ఉత్తరాభాద్ర	తుల	ప.11.11	నామకరణం, ఊయల, సీమంతం, అన్నప్రాశన, గృహారంభములు (ష.చం)
29	బ.చవితి	బుధ	రేవతి	మేషం	రా.10.16	గర్భాదానం, ముఖ్యకార్యక్రమాలు
30	బ.చవితి	గురు	రేవతి	తుల	ప.11.07	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యారంభాలు
30	బ.చవితి	గురు	రేవతి	మీనం	రా. 8.02	వివాహం, గర్భాదానం
31	బ.పంచమి	శుక్ర	అశ్వని	మీనం	రా. 7.58	వివాహం, గర్భాదానం

సెప్టెంబర్ 2018

02	బ.అష్టమి	ఆది	రోహిణి	మేషం	రా.10.00	వివాహం, గృహారంభం
03	బ.నవమి	సోమ	మృగశిర	మేషం	రా.9.56	వివాహం, గృహారంభం
06	బ.ఏకాదశి	గురు	పునర్వసు	కన్య	ప.7.49	క్రయవిక్రయాలు, వ్యాపారవ్యవహారములు

భాద్రపద మాసము (10.09.2018 నుండి 9.10.2018 వరకు)

12	శు.తదియ	బుధ	చిత్త	కన్య	ప.7.25	అన్నప్రాశన, నామకరణం, వ్యాపారవ్యహారములు
13	శు.చవితి	గురు	స్వాతి	వృశ్చికం	ప.11.12	నామకరణం,అన్నప్రాశన, క్రవిక్రయాలు, నూతనకార్యాలు
15	శు.షష్టి	శని	అనూరాధ	తుల	ప.10.05	క్రయవిక్రయాలు, ప్రయాణాలు, నూతనకార్యారంభాలు
19	శు.దశమి	బుధ	ఉత్తరాషాఢ	వృశ్చికం	ప.10.48	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు

Dr. Eduupuganti Ramaiah Rao

20	శు.ఏకాదశి	గురు	ఉత్తరాషాఢ	వృశ్చికం	ప. 11. 03	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు
21	శు.ద్వాదశి	శుక్ర	శ్రవణం	తుల	ప. 9. 42	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతన వ్యాపార వ్యవహారాలు
21	శు.ద్వాదశి	శుక్ర	శ్రవణం	వృశ్చికం	ప. 10. 40	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు
22	శు.చతుర్దశి	ఆది	శతభిషం	వృశ్చికం	ప. 10. 33	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు
26	బ.విదియ	బుధ	రేవతి	తుల	ప. 9. 22	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతన వ్యాపార వ్యవహారాలు
26	బ.విదియ	బుధ	రేవతి	వృశ్చికం	ప. 10. 21	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు
27	బ.తదియ	గురు	అశ్వని	తుల	ప. 9. 18	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతన వ్యాపార వ్యవహారాలు
30	బ.షష్టి	ఆది	రోహిణి	మేషం	రా. 8. 09	నూతన వ్యాపార వ్యవహారములు, ప్రయాణములు

అక్టోబర్ 2018

01	బ.సప్తమి	సోమ	మృగశిర	మేషం	రా. 8. 06	నూతన వ్యాపార వ్యవహారములు, క్రయవిక్రయాలు
03	బ.నవమి	బుధ	పునర్వసు	తుల	ప. 8. 55	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యక్రమాలు
04	బ.దశమి	గురు	పుష్యమి	తుల	ప. 8. 51	నామకరణం, అన్నప్రాశన, నూతన వ్యాపార వ్యవహారాలు

అశ్వీయుజమాసము (10.10.2018 నుండి 07.11.2018 వరకు)

10	శు.విదియ	బుధ	చిత్త	తుల	ప. 8. 27	ఊయల, నామకరణం, అన్నప్రాశన
11	శు.తదియ	గురు	స్వాతి	తుల	ప. 8. 22	ఊయల, నామకరణం, అన్నప్రాశన,వివాహం
12	శు.చవితి	శుక్ర	అనూరాధ	సింహం	రా. 3. 56	వివాహం
13	శు.పంచమి	శని	అనూరాధ	తుల	ప. 8. 14	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనవ్యవహారాలు
14	శు.షష్టి	ఆది	మూల	సింహం	రా. 3. 45	వివాహం
15	శు.సప్తమి	సోమ	మూల	వృశ్చికం	ప. 9. 06	ఊయల, నామకరణం, అన్నప్రాశన, వివాహం
15	శు.సప్తమి	సోమ	పూర్వాషాఢ	మేషం	రా. 7. 13	గర్భాదానం
17	శు.అష్టమి	బుధ	ఉత్తరాషాఢ	వృశ్చికం	ప. 8. 58	అన్నప్రాశన, నూతనవ్యాపారాలు
20	శు.ఏకాదశి	శని	శతభిషం	వృశ్చికం	ప. 8. 46	నామకరణం, అన్నప్రాశన, నూతనవ్యవహారాలు
24	పూర్ణిమ	బుధ	రేవతి	వృశ్చికం	ప. 8. 31	అన్నప్రాశన, ముఖ్యకార్యక్రమాలు, సమావేశాలు
25	శు.పాడ్యమి	గురు	అశ్వని	వృశ్చికం	ప. 8. 26	అన్నప్రాశన, నామకరణం, ఊయల

Dr. Eduru Gari Kamala Rao

27	బ.తదియ	శని	రోహిణి	వృశ్చికం	ప.9.02	అన్నప్రాశన, నామకరణం, ఊయల
28	బ.చవితి	ఆది	మృగశిర	వృశ్చికం	ప.8.58	అన్నప్రాశన, ముఖ్యకార్యక్రమాలు, సమావేశాలు
31	బ.సప్తమి	బుధ	పుష్యమి	వృశ్చికం	ప.8.46	అన్నప్రాశన, ముఖ్యకార్యక్రమాలు, సమావేశాలు

కార్తీకమాసము (08.11.2018 నుండి 07.12.2018 వరకు)

నవంబర్ 2018

09	శు.విదియ	శుక్ర	అనూరాధ	వృశ్చికం	ప.7.28	అన్నప్రాశన, సమావేశములు, నూతనవ్యవహారములు
11	శు.చవితి	ఆది	మూల	వృశ్చికం	ప.8.03	అన్నప్రాశన, సమావేశములు, నూతనవ్యవహారములు
14	శు.పంచమి	బుధ	శ్రవణం	వృశ్చికం	ప.7.51	అన్నప్రాశన, సమావేశములు, నూతనవ్యవహారములు
15	శు.అష్టమి	గురు	శ్రవణం	వృశ్చికం	ప.7.46	అన్నప్రాశన, సమావేశములు, నూతనవ్యవహారములు
16	శు.అష్టమి	శుక్ర	ధనిష్ట	వృశ్చికం	ప.7.42	అన్నప్రాశన, సమావేశములు, నూతనవ్యవహారములు
24	బ.విదియ	శని	రోహిణి	మీనం	ప.2.06	నూతనవ్యవహారములు, సమావేశములు
26	బ.చవితి	సోమ	పునర్వసు	మీనం	ప.2.00	నూతనవ్యవహారములు, సమావేశములు
29	బ.సప్తమి	గురు	మఖ	మీనం	ప.1.47	నూతనవ్యవహారములు, సమావేశములు

మార్గశిరమాసము (08.12.2018 నుండి 06.01.2019 వరకు)

డిసెంబర్ 2018

10	శు.తదియ	సోమ	ఉత్తరాషాఢ	మీనం	ప.1.36	నూతన వ్యవహారములు, సమావేశములు
12	శు.పంచమి	బుధ	శ్రవణం	మీనం	ప. 1.28	నూతన వ్యవహారములు, సమావేశములు
12	శు.షష్టి	బుధ	ధనిష్ట	తుల	రా. 4.14	వివాహం
13	శు.షష్టి	గురు	శతభిషం	కన్య	రా. 1.20	వివాహం, గృహప్రవేశం, శంఖస్థాపన
22	పూర్ణిమ	శని	మృగశిర	మీనం	ప.12.48	నూతన కార్యక్రమాలు, సమావేశములు
24	బ.విదియ	సోమ	పునర్వసు	కుంభం	ప.10.18	అన్నప్రాశన, నామకరణం, వ్యాపారవ్యవహారములు
27	బ.షష్టి	గురు	మఘ	కుంభం	ప.10.06	అన్నప్రాశన, నామకరణం, వ్యాపారవ్యవహారములు
28	బ.సప్తమి	శుక్ర	ఉత్తరఫల్గుని	తుల	రా. 3.12	వివాహం
28	బ.అష్టమి	శుక్ర	ఉత్తరఫల్గుని	వృశ్చికం	రా. 4.10	వివాహం
30	బ.దశమి	ఆది	చిత్త	తుల	రా. 3.04	వివాహం
31	బ.దశమి	సోమ	స్వాతి	కుంభం	ప.10.07	వివాహం, గృహప్రవేశం

Sri Edupuganti Panchangam

పుష్యమాసము (07.01.2019 నుండి 04.02.2019 వరకు)

జనవరి 2019

07	శు.విదియ	సోమ	ఉత్తరాషాఢ	కుంభం	ప. 9.40	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
09	శు.తదియ	బుధ	ధనిష్ఠ	కుంభం	ప. 9.32	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
10	శు.చవితి	గురు	శతభిషం	కుంభం	ప. 9.28	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
12	శు.షష్ఠి	శని	ఉత్తరాభాద్ర	కుంభం	ప. 9.20	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
13	శు.సప్తమి	ఆది	ఉత్తరాభాద్ర	కుంభం	ప. 9.16	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
14	శు.అష్టమి	సోమ	రేవతి	కుంభం	ప. 9.12	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
19	శు.త్రయోదశి	శని	మృగశిర	కుంభం	ప. 8.51	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
21	పూర్ణిమ	సోమ	పుష్యమి	కుంభం	ప. 8.44	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
27	బ.సప్తమి	ఆది	చిత్త	కుంభం	ప. 9.11	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
28	బ.అష్టమి	సోమ	స్వాతి	కుంభం	ప. 9.15	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు

మాఘమాసము (05.02.2019 నుండి 06.03.2019 వరకు)

ఫిబ్రవరి 2019

06	శు.విదియ	బుధ	ధనిష్ఠ	కుంభం	ప. 8.40	ఊయల, నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
07	శు.తదియ	గురు	శతభిషం	కుంభం	ప. 8.36	సీమంతం, అన్నప్రాశన, ఊయల, నామకరణం
07	శు.తదియ	గురు	శతభిషం	మీనం	ప. 9.14	సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన, ఉపనయనము
09	శు.చవితి	శని	ఉత్తరాభాద్ర	మీనం	ప. 9.05	సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన
09	శు.చవితి	శని	ఉత్తరాభాద్ర	వృశ్చికం	రా. 1.22	వివాహం
10	శు.పంచమి	ఆది	రేవతి	మీనం	ప. 9.01	సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం
11	శు.షష్ఠి	సోమ	అశ్వని	కుంభం	ప. 8.20	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
11	శు.షష్ఠి	సోమ	అశ్వని	మీనం	ప. 8.56	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
13	శు.నవమి	బుధ	రోహిణి	వృశ్చికం	రా. 1.06	గృహప్రవేశములు, గృహారంభములు
14	శు.నవమి	గురు	రోహిణి	మీనం	ప. 8.45	సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, కేశఖండన, ఉపనయనము,గృహప్రవేశములు

Dr Eduvugati Pavan Kumar

15	శు.దశమి	శుక్ర	మృగశిర	మీనం	ప. 8.41	సీమంతం, అన్నప్రాశన, ముఖ్యకార్యక్రమాలు
18	శు.చతుర్దశి	సోమ	పుష్యమి	మీనం	ప. 8.29	సీమంతం, అన్నప్రాశన, కేశఖండన,
21	బ.విదియ	గురు	ఉత్తరఫల్గుని	మీనం	ప. 8.17	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
22	బ.తదియ	శుక్ర	హస్త	మీనం	ప. 8.13	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు
22	బ.చవితి	శుక్ర	చిత్త	వృశ్చికం	రా. 1.13	వివాహం
23	బ.పంచమి	శని	స్వాతి	వృశ్చికం	రా. 1.09	వివాహం
27	బ.నవమి	బుధ	మూల	వృశ్చికం	రా.12.57	వివాహం
28	బ.దశమి	గురు	మూల	మీనం	ప. 7.50	నామకరణం, అన్నప్రాశన, నూతనకార్యాలు

ఫాల్గుణమాసము (07.03.2019 నుండి 05.04.2019 వరకు)

మార్చి 2019

09	శు.తదియ	శని	రేవతి	వృశ్చికం	రా.11.32	వివాహం
09	శు.చవితి	శని	అశ్వని	మకరం	రా. 4.11	వివాహం
10	శు.చవితి	ఆది	అశ్వని	మీనం	ప. 7.43	నామకరణం, ఊయల, అన్నప్రాశన, నూతనకార్యాలు
13	శు.సప్తమి	బుధ	రోహిణి	మీనం	ప. 7.31	నామకరణం, ఊయల, అన్నప్రాశన, నూతనకార్యాలు
13	శు.సప్తమి	బుధ	రోహిణి	మకరం	రా. 3.55	వివాహం
14	శు.అష్టమి	గురు	మృగశిర	మీనం	ప. 7.27	నామకరణం, ఊయల, అన్నప్రాశన, నూతనకార్యాలు
16	శు.ఏకాదశి	శని	పుష్యమి	కుంభం	తె. 5.33	కూపఖననము, గృహప్రవేశం
21	బ.పాడ్యమి	గురు	హస్త	మకరం	రా. 3.24	వివాహం
22	బ.విదియ	శుక్ర	చిత్త	మకరం	రా. 3.18	వివాహం
22	బ.తదియ	శుక్ర	చిత్త	కుంభం	రా. 4.28	వివాహం
23	బ.చవితి	శని	స్వాతి	మకరం	రా. 3.16	వివాహం
23	బ.చవితి	శని	స్వాతి	కుంభం	రా. 4.24	వివాహం

Dr. Edupuganti Padmaja Rani

మేషరాశి :

అశ్విని 1,2,3,4 పాదములు
భరణి 1,2,3,4 పాదములు
కృత్తిక 1వ పాదము

ఆదాయం 02 - వ్యయం 14 | **రాజపూజ్యం 05 - అవమానం 07**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈరాశివారికి సం॥ ప్రారంభము నుండి 11.10.2018 వరకు సప్తమస్థానమందు, తదుపరి 29.03.2019 వరకు అష్టమస్థానమందు, అటు పిమ్మట సంవత్సరాంతము వరకు నవమస్థానమందు, శని ఈ సం॥అంతయు నవమస్థానమైన ధనూరాశియందు, రాహు, కేతువులు ఉగాది నుంచి మార్చి 7వ తేదీ వరకూ చతుర్థ, దశమ స్థానాల యందును అటు పిమ్మట సంవత్సరాంతము వరకు తృతీయ, నవమస్థానాలయందును సంచరించును. గ్రహగతులను పరిశీలించగా గురుడు సప్తమ స్థాన సంచారము వలన వివాహ ప్రయత్నములు కలిసి వస్తాయి. భాగస్థులతో మంచి సంబంధాలు మెరుగు. పెద్దవారి సహాయ సహకారాలు, శుభ కార్యాలకై ఖర్చులు. వ్యక్తిగత హోదా పెరుగుతుంది. గురువుల ఆశీస్సులతో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. చిన్ననాటి మిత్రులు మరియు ఇరుగుపొరుగు తోడ్పాటు విదేశీ మిత్రుల ద్వారా శుభవార్తా శ్రవణము. తండ్రిగారి ఆరోగ్యముపై శ్రద్ధ.గురుడు అష్టమస్థాన సంచారము వలన ఆసక్మిక ఖర్చులు, ప్రయాణములు, వృత్తిలో బదిలీలు, తండ్రిగారికి సంబంధించిన వ్యవహారాలయందు మార్పులు, కుటుంబంలో ఖర్చులు, విద్యార్థులకి స్థానమార్పులు, నూతన ప్రదేశాలలో సీట్లు, విద్యాపరమైన ఆటంకాలు. మార్చి 29 నుండి నవమస్థాన సంచారముచే సంవత్సరాంతము వరకు విద్యార్థులకి ప్రోత్సాహకరంగా వుంటుంది. శుభవార్త వింటారు. తండ్రిగారి ఆదాయం, ఆరోగ్యం, అభివృద్ధి, పెద్దలు, గురువుల సహకారం, పుణ్యక్షేత్ర సందర్శన. విదేశీ విద్యకై ఎదురు చూసేవారికి చక్కని అవకాశాలు, దూరప్రాంతాల్లో నిరుద్యోగులకి వృత్తిలో తగిన ప్రోత్సాహకాలు గుర్తింపు, గౌరవం, సమాజంలో - అవార్డులు, మిత్రుల సహకారం, కమ్యూనికేషన్, జర్నలిజం రంగాలలోవారికి ఆశాజనకం.

శని భాగ్యస్థాన సంచారము వలన ఈ సంవత్సరము అంతా కొంత కష్ట నష్టముల నుండి విముక్తి. వృత్తి వ్యాపారములు, వ్యవహారాల యందు ఏర్పడిన ప్రతిబంధకములు తొలగి నూతన ఉత్సాహం ఏర్పడును. పుణ్యక్షేత్రముల సందర్శన. కోర్టు సమస్యల నుండి విముక్తి. గతంలో ఉద్యోగం కోల్పోయిన వారికి తిరిగి ఉద్యోగము లభిస్తుంది. నిందలు కూడా తొలుగుతాయి. శిక్షల నుండి బయట పడతారు.

రాహువు చతుర్థస్థాన సంచారము వలన స్థిరాస్తులు అమ్మే ప్రయత్నము, తల్లిగారి ఆరోగ్యంలో కొంచెం ఇబ్బందులు, హాస్టల్‌లో ఉండి చదువుకొనుట, వృత్తిలో ఇతరుల జోక్యం, ఆకస్మిక మార్పులు, ఉపాధికై స్వంత ఊరు విడిచి అన్య ప్రాంతములకు వెళ్ళుట. కేతువు దశమ స్థాన సంచారము వలన ఉపాధి అవకాశములు తగ్గుట లేక కోల్పోవుట, ఆహారము, వసతి విషయములలో అసౌకర్యాలు. జ్యోతిష్కులు, ఉపాధ్యాయులు, పురోహితులకు సంపాదన బాగుంటుంది. ఎక్కువగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొందురు. ఆర్థిక పరమైన సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

మార్చి 7 తరువాత రాహువు ప్రభావం వలన పోటీలలో విజయం, ఇతరులపై పెత్తనం చేయుదురు. వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. క్రీడాకారులు తమలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. రక్షణశాఖలో ఉద్యోగం సంపాదించాలనే వారి కోరిక ఫలిస్తుంది. ఆలోచనలలో మార్పు వస్తుంది. స్నేహితుల వలన మోసపోతారు. సంతకాలు చేయునపుడు జాగ్రత్తగా ఉండాలి. ఇతరులు చేసిన తప్పులకు మీరు బాధ్యత వహించాలి. వేగంగా వాహనం నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కేతువు ప్రభావం వలన దైవభక్తి పెరుగుతుంది. పెద్దలను గౌరవించి వారికి కావాల్సిన సదుపాయములు, సేవలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు ఉన్నత విద్య, విదేశ అవకాశములు వస్తాయి. దేవాలయాల అభివృద్ధికి సహాయపడతారు. మీరు చేయని తప్పులకు శిక్ష అనుభవించవలసి వస్తుంది.

అంగారకుడు దశమస్థానము అయిన మకరములో ఉచ్ఛలో చాలా స్పీడుగా వుంటారు. నూతన కార్యక్రమాల ప్రారంభం, రియల్‌ఎస్టేట్, భూముల కొనుగోలు ఆశాజనకంగా వుంటుంది. స్థిరాస్తులు పెరుగు తాయి. స్థిరాస్తుల అభివృద్ధి, కొత్తవెంచర్లు లాభసాటిగా వుంటాయి. పిల్లలు సహకరిస్తారు. కొత్త ఆలోచనలు అమలు పరుస్తారు. ఇక అంగారకుడు లాభస్థానమైన కుంభరాశి యందు ప్రవేశము వలన అధికమొత్తంలో

ధనము చేతికి అందుతుంది. దూరప్రాంత స్నేహితుల నుండి అనుకున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. రహస్య ఆదాయము లభించే అవకాశాలున్నాయి. వారసత్వంగాగాని, అదృష్టంగాగాని ప్లైజు, లాటరీద్వారా గాని లాభాలుంటాయి.

అంగారకుడు వ్యయస్థానమైన మీనరాశియందు వుండుట వలన స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు, అన్నదమ్ములకి ఆర్థిక సహకారాలు అందిస్తారు. అనవసర వ్యయాలు మీకు ఎక్కువగా వుంటాయి. డిపాజిట్‌లు చేస్తుంటారు. ఋణాలు తీర్చటం, వైద్యపరమైన ఖర్చులు, శత్రువులపై కేసులు వేయటం, న్యాయపరంగా, వైద్యపరంగా, ఋణాలు, పెట్టుబడులకి అవకాశము. భూమి అభివృద్ధికి కృషి చేస్తారు.

కుజుడు ఉగాది నుండి జన్మరాశిలో ఉండుట వలన శరీరానికి సంబంధించిన బాధలు కలిగే సూచన, రక్తసంబంధ వ్యాధులు, అనారోగ్యం, ప్రమాదాలకి దూరంగా వుండాలి. వ్యాపారనష్టం, వ్యవహారాలలో ఇబ్బందులు, అవమానాలు, పేరుప్రతిష్టల భంగం, శరీరానికి కష్టం, స్థానచలనం విద్య ఆటంకాలు, తల్లి, వాహనం, స్థిరాస్తులకు సంబంధించిన చికాకులు.

కుజుడు ద్వితీయమున ఉండుట వలన ఆకస్మిక ధనలాభం, స్నేహితులు సోదరుల వలన లాభము, ఇన్సూరెన్స్, చిట్స్ అనుకూలము. భూమి అమ్మటం వలన ధనం చేతికి రావటం, కుటుంబంలో గొడవలు, కంటికి ఇబ్బందులు, మాటపట్టింపు, గొడవలు.

పరిహారం: దగ్గరలో ఉన్న పుణ్య నదిలో స్నానము చేయుట, విష్ణు సహస్ర నామ పారాయణం, సంకట చతుర్థి వ్రతము చేయుట, ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయం సందర్శించుట, 4 మంగళవారములు సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆవుపాలతో అభిషేకం, పేద విద్యార్థులకు చదువుకు కావలసిన పుస్తకములు దానం చేయుట. గురు, శని, రాసు, కేతు గ్రహసంబంధ జపాలు, దానాలు, దత్తాత్రేయ, దక్షిణమూర్తి స్తోత్రము, శ్రీ సాయిబాబాకు సంబంధించిన పారాయణములు ఎంతోమేలు.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

వృషభరాశి:

కృత్తిక 2,3,4 పాదములు
రోహిణి 1,2,3,4
పాదములు మృగశిర 1,2 పాదములు

ఆదాయం 11 – వ్యయం 05	రాజపూజ్యం 01 – అవమానం 03

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విళంబి నా సం॥లో గురుడు ఈ రాశివారికి సం॥ ప్రారంభము నుండి 11.10.2018 వరకు షష్టస్థాన సంచారము, తదుపరి 29.3.2019 వరకు సప్తమస్థానమందు, అటుపిమ్మట అష్టమస్థాన సంచారము చేయును. శని ఈ రాశివారికి సం॥ అంతయు ఉగాది నుంచి అష్టమస్థామందే వుండుట, రూహు, కేతువులు సం॥ప్రారంభం నుండి 7.03.2019 దాకా తృతీయ, నమస్థాములయందును, అటు పిమ్మట ద్వితీయ, అష్టమ స్థానముల యందు సంచారము చేయుటచే గ్రహగతులను పరిశీలించగా షష్టస్థాన సంచారము వలన శత్రు, రోగ, ఋణముల నుండి విముక్తి,వృత్తియందు నూతన అవకాశములు. శ్రమ, ఆరోగ్యపరమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ. వృత్తిలో అదనపు బాధ్యతలు, ఆదాయములో అభివృద్ధి, ఆకస్మిక ఖర్చులు, దీర్ఘకాలిక పెట్టుబడుల యోచన. కుటుంబ సభ్యులకు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత.

అక్టోబరు 12 నుండి గురుగ్రహము సప్తమస్థాన సంచారము వలన వివాహమునకు సంబంధించిన ఆలోచనలు, భాగస్వాములలో వ్యాపార పరంగా నిర్ణయాలకై దృష్టి, కళాకారులకు దూరప్రాంతముల నుంచి ఆహ్వానాలు, విదేశీ ప్రయాణములకై మంతనాలు, మిత్రులు, చిన్ననాటి మిత్రుల సహకారము, శుభవార్తా శ్రవణం దూరప్రాంత సన్నిహిత వ్యక్తుల నుంచి. మార్చి 29 నుంచి అష్టమస్థాన సంచారము వలన ఆరోగ్యపరంగాను, ఖర్చుల అంశాలలో జాగరూకత అవసరము. వృత్తిలో చికాకులు, మార్పులు, దీర్ఘకాలిస పెట్టుబడులకై యోచన. ఆకస్మిక సంఘటనలు.

శని అష్టమ స్థాన సంచారము వలన కొన్ని ఆకస్మిక సంఘటనలు జరుగును. గతంలో చేసిన పొరపాట్లకు ఇప్పుడు చింతించవలసి వస్తుంది. చిరు ఉద్యోగులు ఉద్యోగం కోల్పోవుట. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనములు కలుగును. దీర్ఘకాలిక వ్యాధులు బయటపడతాయి. కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వస్తాయి. బంధుమిత్రులు శత్రువులుగా మారతారు.

Digitized by Siripuram Library

రాహువు ప్రభావం వలన పోటీలలో విజయం, ఇతరులపై పెత్తనం చేయుదురు. వ్యక్తిగత సామర్థ్యం పెరుగుతుంది. క్రీడాకారులు తమలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. రక్షణశాఖలో ఉద్యోగం సంపాదించాలనే వారి కోరిక ఫలిస్తుంది. ఆలోచనలలో మార్పు వస్తుంది. స్నేహితుల వలన మోసపోతారు. సంతకాలు చేయునపుడు జాగ్రత్తగా ఉండాలి. ఇతరులు చేసిన తప్పులకు మీరు బాధ్యత వహించాలి. వేగంగా వాహనం నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కేతువు ప్రభావం వలన దైవభక్తి పెరుగుతుంది. పెద్దలను గౌరవించి వారికి కావాల్సిన సదుపాయములు, సేవలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు ఉన్నత విద్య, విదేశ అవకాశములు వస్తాయి. దేవాలయాల అభివృద్ధికి సహాయపడతారు. మీరు చేయని తప్పులకు శిక్ష అనుభవించవలసి వస్తుంది.

మార్చి 7 నుండి రాహు ప్రభావం వలన కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహకారం లేకపోవుట, పరుషపదజాలంతో కుటుంబసభ్యులను దూషించుట, కుటుంబం విడిపోవుట మొదలగు సంభవించును. కుటుంబంలో ఆకస్మిక, అనవసర ఖర్చులు పెరిగి ధనం, రుణం చేయవలసి వస్తుంది. ఆచార వ్యవహారములలోనూ ఆహారపు అలవాట్లలోనూ మార్పు వస్తుంది. కుటుంబంలో చేయవల్సిన శుభకార్యములు వాయిదా పడును. కంటి, పంటి సమస్యలు వేదిస్తాయి. రాజకీయనాయకులు తమ వాగ్ధాటితో ప్రతిపక్షంవారిని అదుపు చేయుదురు. కేతువు ప్రభావం వలన ఆకస్మిక ఆదాయం లభిస్తుంది. దీర్ఘకాలిక వ్యాదులు ఇబ్బంది పెడతాయి. ఆకస్మికంగా ప్రయాణములు, ప్రయాణములలో ప్రమాదములు వంటివి జరుగును. విత్తంవులను, వృద్ధులను, అనాధపిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కలిస్తారు. మీరు చేయు మంచి పనులు ఇతరులు అపార్థం చేసుకొని విమర్శిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

కుజుడు మకరంలో ఉచ్ఛ స్థానములో నవమ సంచారం వలన ఖర్చులు పెరుగుతాయి. జీవిత భాగస్వామికి ఖర్చు, భాగస్వాములతో సెటిల్‌మెంట్, స్థిరాస్తులు కొనడానికి ప్రయత్నాలు, దూరప్రాంత ప్రయాణాలకి అవకాశాలున్నాయి. కుటుంబ సమస్యలు, సభ్యులమధ్య అవగాహనారాహిత్యం వుంటుంది. కుజుడు రాజస్థానంలో కుంభరాశియందు సంచరించు కాలంలో వృత్తిలో మార్పుకి చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకి ఉద్యోగంలో మార్పు ఉంటుంది. (ట్రాన్స్‌ఫర్, చోటు మార్పు) జీవిత భాగస్వామికి ఉపాధి అవకాశాలున్నాయి. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. వృత్తి వ్యాపారాభివృద్ధికి ప్రయత్నాలు, భాగస్వాముల నుంచి ధనం అందుతుంది.

కుజుడు మీనరాశిలో లాభస్థాన సంచార సమయంలో పార్టనర్స్, జీవిత భాగస్వామి సహకారం, ప్రోత్సాహం లభిస్తాయి. స్థిరాస్తులపై ఆదాయం పెరగటం, సంఘంలోని వ్యక్తులతో సమస్యల పరిష్కారాలు, కుటుంబంలోనివారికి ఉద్యోగ అవకాశాలు, మిత్రులు, సంతాం, సహకారం పెరగటం, ఆర్థిక సమస్యలు పరిష్కార సూచనలు. పోలీసు డిపార్ట్‌మెంటువారికి నూతన అవకాశాలుంటాయి. గతంలో కొన్న భూమివిలువ పెరగటం, రియల్ ఎస్టేట్ వారికి అభివృద్ధి.

కుజుడు ఉగాది నుండి వ్యయములో వుండుట వలన ఆర్థిక పరమైన నష్టాలు, కుటుంబానికి దూరంగా ఉండడం, శతృవుల వలన నష్టాలు, ఆయుధాల వలన శారీరక బాధలు, గాయాలు, భార్యభర్తల మధ్య విభేదాలు, జీవిత భాగస్వామి చలన నష్టాలు, భాగస్తులు మోసగించడం, మానసిక అశాంతి, దాంపత్య సౌఖ్యం లోపించడం. కుజుడు జన్మమున ఉండుట వలన బంధువులతో విరోధం, పౌరుష పదజాలంతో దూషించుట, కుటుంబసభ్యులు దూరమగుట, భార్య భర్తల మధ్య అవగాహన లోపం, కుటుంబ సభ్యులమధ్య పరస్పర సహకారం లోపించడం, అధిక ధనవ్యయం, కంటికి,పంటికి సంబంధించిన అనారోగ్యాలు, ఆర్థిక ఇబ్బందులు.

పరిహారాలు: 8 శుక్రవారములు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుంకుమ అర్చన, గురు చరిత్ర పారాయణం, 3 గురువారములు 750 గ్రా॥ శనగలు, గుగ్గిళ్ళుగా చేసి సాయి ఆలయంలో ఇవ్వవలెను, వృద్దులకు రోగగ్రస్తులకు సేవ చేయుట, వారి మందులకు కావలసిన ధనం ఇచ్చుట, వారికి ఉపయోగపడే వస్తువులు దానం చేయుట.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

మిథునరాశి:

మృగశిర 3,4 పాదములు
ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

ఆదాయం 14 - వ్యయం 02	రాజపూజ్యం 04 - అవమానం 03

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభము నుండి 11.10.2018 వరకు పంచమస్థానమందు, తదుపరి 29.3.2019 వరకు షష్టమస్థానమందు, తదుపరి సప్తమస్థానమందును, శని ఈ రాశివారికి సం॥ అంతయు సప్తమస్థానమందు, ఇక రాహు కేతువులు, సం॥ ప్రారంభము నుండి 7.3.2019 వరకు ద్వితీయ, అష్టమ స్థానములందు, తదుపరి జన్మ, సప్తమ స్థానములలో సంచారము చేయును. గ్రహతులను పరిగణింపగా 11.10.2018 వరకు పంచమ స్థానమందు గురు సంచారము వలన సంతానానికి సంబంధించిన శుభకార్యాలు, మంచి ఆలోచనలు, భక్తి భావము పెరుగుట, సాంప్రదాయాలను గౌరవించుట. విద్యార్థులకు పి. హెచ్. డి వంటి ఉన్నత డిగ్రీలు పూర్తి. విదేశాలలో న్నత విద్యావకాశాలు, సంఘంలో వ్యక్తిగత హోదా, గౌరవం, ఆరోగ్యము మెరుగుపడుట. వృత్తిలో అధికాదాయం, గుర్తింపు. భాగస్వామి కృషికి తగిన గౌరవము, విలువ పెరుగుట జరుగును.

ఇక గురు సంచారము షష్టస్థానములో 12 అక్టోబరు నుండి చూడగా భాగస్వామి ఆరోగ్య అంశాలలో శ్రద్ధ అవసరము. వృత్తిలో నూతన మార్పులు. అదనపు బాధ్యతలు, నినిరుద్యోగులకు క్రొత్తచోట్ల వ్రాత మరియు మౌఖిక పరీక్షల అవకాశాలు కుటుంబ సభ్యులకు ఒకరికి వృత్తిపరమైన దూరప్రపంతాల్లో అవకాశాలు. ఇక మార్చి 29 నుండి గురు సప్తమస్థాన సంచారము వలన వివాహాది శుభకార్యాలకి మరియు జీవిత భాగస్వామి వృత్తిపరమైన అభివృద్ధికి, శుభవార్తా శ్రవణమునకు, ప్రయాణాలలో పరిచయమైన వ్యక్తుల వలన లాభము కలిగే అవకాశము. వృత్తిపరంగా విదేశీ అవకాశములు. ఇంతవరకూ ఆగిన పనులు ముందుకు వెళ్ళే సమయం.

శని సప్తమ స్థాన సంచారమువలన భార్యాభర్తల మధ్య అవగాహన లోపం. తాత్కాలిక ఎడబాటు, వృత్తి మార్పుకు ప్రయత్నం చేస్తారు. దూరప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు వస్తాయి. దీర్ఘకాలిక వ్యాధుల వలన ఇబ్బందులు. వృత్తి వ్యవహారాలలో వేగం తగ్గుతుంది. వ్యక్తిగత శ్రద్ధ తగ్గును. వ్యసనములపై ఆసక్తి. పనికిరాని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తిగత ఆకర్షణ తగ్గుతుంది.

• రాహు ప్రభావం వలన కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహకారం లేకపోవుట, పరుషపదజాలంతో కుటుంబసభ్యులను దూషించుట, కుటుంబం విడిపోవుట మొదలగు సంభవించును. కుటుంబంలో ఆకస్మిక, అనవసర ఖర్చులు పెరిగి ధనం, రుణం చేయవలసి వస్తుంది. ఆచార వ్యవహారములలోనూ ఆహారపు అలవాట్లలోనూ మార్పు వస్తుంది. కుటుంబంలో చేయవల్సిన శుభ కార్యములు వాయిదా పడును. కంటి, పంటి సమస్యలు వేదిస్తాయి. రాజకీయనాయకులు తమ వాగ్ధాటితో ప్రతిపక్షంవారిని అదుపు చేయుదురు. కేతువు ప్రభావం వలన ఆకస్మిక ఆదాయం లభిస్తుంది. దీర్ఘకాలిక వ్యాదులు ఇబ్బంది పెడతాయి. ఆకస్మికంగా ప్రయాణములు, ప్రయాణములలో ప్రమాదములు వంటివి జరుగును. వితంవులను, వృద్ధులను, అనాధపిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కలిస్తారు. మీరు చేయు మంచి పనులు ఇతరులు అపార్థం చేసుకొని విమర్శిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

మార్చి 7 నుండి రాహువు ప్రభావం వలన వ్యక్తిగత అలవాట్లలో మార్పువస్తుంది. ఇతరులపై అనవసరంగా పెత్తనం చెలాయిస్తారు. విప్లవ భావాలతో పది మందికి ఉపయోగపడే పనిని ఏదో ఒకటి చేయాలనే తపన కలుగుతుంది. వాత, అజీర్ణ, చర్మ సంబంధవ్యాధుల వలన ఇబ్బందులు, భార్యాభర్తల మధ్య ఎడబాటు, భాగస్థుల చేతిలో

Dr. Kasinadhuni Pradeep Kumar

మోసపోవుట, సినీ, టీవీ రంగంలో వారికి కంప్యూటర్ విద్యార్థులకు నూతన అవకాశములు వస్తాయి. సాహసములకు పోయి ప్రమాదములలో ఇరుక్కుంటారు. ధైర్యంతో నిర్ణయాలు తీసుకుంటారు. కేతువు ప్రభావం వలన భార్యా లేదా భర్తకు అనారోగ్యం, వితంతువులు, పెద్ద వయసు ఉన్న స్త్రీలతో పరిచయాలు, ఉపవాసములు చేసి శరీరమున కష్టబెట్టుట, యోగ, ఆసనములు ప్రాణాయామం వంటివి నేర్చుకొని వారిని అభ్యసిస్తారు. సంఘంలో గౌరవంగా కనిపించాలనే ప్రయత్నం చేస్తారు. ఆశ్రమాలు సందర్శిస్తారు. విమానయానం దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు.

కుజుడు అష్టమమున మకరరాశి యందు ఉండుట వలన ఆకస్మిక ధనలాభము, గుప్తరోగాలు బయటపడటం. జీవిత భాగస్వామి మాటలు వినాలి. వారి ప్రకారము నడవాలి. ఆదాయము పెరగటం, శత్రువులు మనపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యతల స్వీకరించడము, వ్యాపారాభివృద్ధికి ఋణ ప్రయత్నాలు ఫలించటం. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, ప్రయాణాల్లో జాగ్రత్తలు చాలా అవసరము! నవమమున కుంభరాశి యందు ఉండుట వలన తండ్రి ఋణాలు, ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము, విద్యార్థుల ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యనిమిత్తము ప్రకృతి ఆశ్రమాలు పర్యటన దగ్గర బంధువులు, స్నేహితులతో విరోధాలు, అవగాహనా రాహిత్యము. రావల్సిన సమాచారము సరైన సమయానికి అందక ఇబ్బందులు. తల్లి ఆరోగ్యము, ఋణంలో స్థిరాస్థి వాహనాలు రిపేరు, తోటలు, పాడిపరిశ్రమలు, వ్యవసాయముపై మక్కువ పెరుగును.

కుజుడు రాజ్యస్థానమున మీనరాశి యందు ఉండుట వలన వృత్తిలో సమస్యలు, అదనపు బాధ్యతలు, ఆదాయము, శ్రమాంతర విజయములు స్వతంత్ర వృత్తి ప్రారంభమునకై ఆలోచనలు. రియల్ ఎస్టేట్‌కి అభివృద్ధి, శ్రమకు తగిన ప్రతిఫలము తగ్గుటము. స్పెక్యులేషన్ నందు నష్టాలు! నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలించుటము.

కుజుడు మేషంలో లాభంలో ఉండుటవలన దీర్ఘకాలిక ఋణాలు వసూలు, శత్రువులపై విజయము, వ్యక్తిగత సామర్థ్యము పెంపు, శత్రు, రోగ, ఋణముల నుంచి విముక్తి, ఆలోచనలు అమలు పరుస్తారు. అధికారంలోని మిత్రులు లభిస్తారు, వృత్తిలో ఆదాయము పెరుగుతుంది.

కుజుడు వ్యయములో ఉండుట వలన ఋణ సమస్యల నుండి విముక్తి, దూరప్రాంత ఉద్యోగ ప్రయత్నాలు ఫలింపు, స్థిరాస్థులపై పెట్టుబడి, తోడబుట్టిన వారు సహకారము.

పరిహారాలు: అనాథ శరణాలయాల అభివృద్ధికి శక్తికొలది విరాళము చేయుట, శనివారం రోజు శనిగ్రహమునకు 800 గ్రా॥ నల్లనువ్వుల నూనెతో అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, దగ్గరలో ఉన్న పుణ్యనదిలో స్నానం చేయుట, వృద్ధులైన స్త్రీలకు సేవ చేయుట, వారికి కావలసిన వస్తువులను దానం చేయుట, విష్ణు సహస్రనామ పారాయణం. లగ్న, వ్యయ, అష్టమ స్థానాలలో కుజ సంచార సమయములలో సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకము మరియు హనుమంతునికి ఆకుపూజ, వడమాల అవసరం.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జనకాల దశాఫలములు శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

Dr. Ravuri Ganni Ramana Rao

కర్కాటకరాశి

పునర్వసు 4 పాదము
పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

ఆదాయం 08 - వ్యయం 02 | **రాజపూజ్యం 07 - అవమానం 03**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభము నుండి 11.10.2018 వరకు చతుర్థస్థానమున, అటు పిమ్మట మార్చ 29 వరకు పంచమస్థానమందు, తదుపరి షష్టస్థానమందును, శని ఈ సం॥ ప్రారంభము నుండి చివరి వరకు షష్టస్థానమందు, రాహు, కేతువుల్పువరంభము నుంచి 7.3.2019 వరకు జన్మ, సప్తమ స్థానములందు, తదుపరి వ్యయ, షష్టస్థానములయందు సంచారము చేయును. గ్రహగతులను పరిశీలించగా, గురుగ్రహ చతుర్థస్థాన సంచారము వలన విద్య,వ్యవసాయ, పాడి పరిశ్రమలు అభివృద్ధి పరంగా ఉండును. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత. తల్లిగారి ఆరోగ్యము మెరుగు. ప్రత్యేకశ్రద్ధ, ఆకస్మిక అవకాశాలు, పరిశోధనా రంగంలో వారికి నూతన అవకాశాలు గుర్తింపు. స్థిరాస్థి అభివృద్ధి ప్రయత్నాలు. తండ్రి గారి కీర్తి ప్రతిష్టలు పెరుగును. సౌకర్యాలు మెరుగు గృహనిర్మాణ, వాహన కొనుగోలు ప్రయత్నాలు ఫలింపు, వ్యక్తిగత ఆకర్షణ, గౌరవము, అవార్డులు, అక్టోబరు 12నుంచి పంచమ స్థానసంచారముచే సంతానార్థులకి శుభవార్తా శ్రవణం, సంతానము అభివృద్ధికి వచ్చుట, ఉన్నత విద్యలు ఆశించేవారికి సరియైన సమయం, మంచి వలోచనలు కార్యరూపము ధరించుట, విదేశీ ఆహ్వానాలు, పెద్దల సలహాలు, సహాయ సహకారాలు, మంచి వృత్తిలో నూతన అవకాశాలు సరీరము ఆకర్షణ పెరుగుట, సంఘంలో గుర్తింపు, గౌరవము, అవార్డులు, ప్రోత్సాహకాలు. మార్చి 29 నుంచి గురుగ్రహ షష్టస్థాన సంచారము వలన శత్రు, రోగ, ఋణాల సంబంధిత అంశాలు తగ్గుముఖము. తండ్రిగారు ఆరోగ్యము బాగుండుట. ఇంతకాలము కాని పనులు ముందుకు సాగుట. వృత్తిలో ప్రమోషన్లు, అదనపు బాధ్యతలు. దీర్ఘకాలిక పెట్టుబడుల యోచన. మాట విలువ పెరుగుట, కుటుంబలో వ్యక్తికి నూతన ఉద్యోక అవకాశాలు. ఖర్చులు పెరుగుట. తండ్రిగారి ఆదాయము పెరుగుటకు అవకాశాలు.

శని షష్ఠస్థాన సంచారం వలన చాలాకాలంగా వేధిస్తున్న సమస్యల నుండి పరిష్కారం లభిస్తుంది. నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయి. శత్రువులపై విజయం లభిస్తుంది. విద్యార్థులు పోటీపరీక్షలలో విజయం లభిస్తుంది. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం లభిస్తుంది. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

రాహువు ప్రభావం వలన వ్యక్తిగత అలవాట్లలో మార్పువస్తుంది. ఇతరులపై అనవసరంగా పెత్తనం చెలాయిస్తారు. విప్లవభావాలతో పది మందికి ఉపయోగపని ఏదో ఒకటి చేయాలనే తపన కలుగుతుంది. వాత, అజీర్ణ, చర్మ సంబంధవ్యాధుల వలన ఇబ్బందులు, భార్యాభర్తల మధ్య ఎడబాటు, భాగస్థుల చేతిలో మోసపోవుట, సినీ, టీవీ రంగంలో వారికి కంప్యూటర్ విద్యార్థులకు నూతన అవకాశములు వస్తాయి. సాహసములకు పోయి ప్రమాదములలో ఇరుక్కుంటారు. ధైర్యంతో నిర్ణయాలు తీసుకుంటారు. కేతువు ప్రభావం వలన భార్యా లేదా భర్తకు అనారోగ్యం, వితంతువులు, పెద్ద వయసు ఉన్న స్త్రీలతో పరిచయాలు, ఉపవాసములు చేసి శరీరమున కష్టబెట్టుట, యోగ, ఆసనములు ప్రాణాయామం వంటివి నేర్చుకొని వారిని అభ్యసిస్తారు. సంఘంలో గౌరవంగా కనిపించాలనే ప్రయత్నం చేస్తారు. ఆశ్రమాలు సందర్శిస్తారు. విమానయానం దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు.

Dr. Pathuri Padmaja Part

మార్చి 7 నుండి రాహువు ప్రభావం వలన అనవసర ఖర్చులు, వ్యాపారంలో నష్టములు ఏర్పడును. అనవసర వ్యక్తులు మీ చుట్టూ తిరుగుతూ ఉంటారు. వారి వలన మీకు ధననష్టం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కుటుంబంలో పెద్దల అనారోగ్యం వలన హాస్టల్ చుట్టూ తిరగవలసి వస్తుంది. దూర ప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నమ్మకద్రోహం జరుగును. స్థిరాస్తులు కొనేటప్పుడు ఎవరికైనా ధనం అప్పుగా ఇచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. పిల్లల అభివృద్ధికి వారి ఉన్నత విద్యకు, విదేశ చదువులకు రుణం చేయవలసి వస్తుంది. కేతువు ప్రభావం వలన కోర్టు సమస్యల నుండి విముక్తి, అనారోగ్య సూచనలు, అజీర్ణ, నరములకు సంబంధించిన వ్యాధులు వచ్చును. స్త్రీలతో శత్రుత్వం ఏర్పడును.

కుజుడు సప్తమమున మకరరాశి యందు ఉండుట వలన ఆకస్మిక ధనలాభము, గుప్తరోగాలు బయటపడటం. జీవిత భాగస్వామి మాటలు వినాలి. వారి ప్రకారము నడవాలి. ఆదాయము పెరగటం, శత్రువులు మనపై విజయం సాధించటం, వృత్తిలో శ్రమ, అదనపు బాధ్యతల స్వీకరించడము, వ్యాపారాభివృద్ధికి ఋణ ప్రయత్నాలు ఫలించటం. ఈ సమయమునందు ఆచి తూచి మాట్లాడటము ఎంతో అవసరము, ప్రయాణాల్లో జాగ్రత్తలు చాలా అవసరము. అష్టమమున కుంభరాశి యందు ఉండుట వలన తండ్రి ఋణాలు, ఆరోగ్యముపై శ్రద్ధ అవసరము, విద్యార్థుల ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యనిమిత్తము ప్రకృతి ఆశ్రమాలు పర్యటన దగ్గర బంధువులు, స్నేహితులతో విరోధాలు, అవగాహనా రాహిత్యము. రావల్సిన సమాచారము సరైన సమయానికి అందక ఇబ్బందులు. తల్లి ఆరోగ్యము, ఋణంలో స్థిరాస్థి వాహనాలు రిపేరు, తోటలు, పాడిపరిశ్రమలు, వ్యవసాయముపై మక్కువ పెరుగును.

కుజుడు నవమమున మీనరాశి యందు ఉండుట వలన వృత్తిలో సమస్యలు, అదనపు బాధ్యతలు, ఆదాయము, శ్రమాంతర విజయములు స్వతంత్ర వృత్తి ప్రారంభమునకై ఆలోచనలు. రియల్ ఎస్టేట్‌కి అభివృద్ధి, శ్రమకు తగిన ప్రతిఫలము తగ్గుటము. స్పెక్యులేషన్‌నందు నష్టాలు! నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలించుటము.

కుజుడు దశమస్థానమున ఉండుటవలన వృత్తిపరమైన బదిలీలు, వృత్తిలో కొలిగ్స్ శ్రేయోభిలాషులకై ఖర్చు, తోటి వారితో వృత్తి పరమైన సహకార లోపం, అదనపు బాధ్యతలు, సంతానానికి వారివృత్తి రీత్యా ఖర్చు చేయాల్సి రావటం, సంతానం, వృత్తి నిమిత్తమై దూరప్రాంతాలకి వెళ్ళడం, తల్లిగారి స్థిరాస్తులను పెట్టుబడి పెట్టి వృత్తి ప్రారంబించటానికి ఆలోచనలు, సంతానార్థులు జాగ్రత్తగా ఉండాలి. కుజుడు లాభస్థానమున ఉండుటవలన దూరప్రాంతంలో వుండే విదేశీ మిత్రుల సహకారంతో సంతానం ఉన్నత విద్యకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల ఆదాయము పెరుగుతుంది. విదేశి ద్రవ్యం వలన లాభం ఉంటుంది. సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధించి దూరంగా వెళ్ళే అవకాశాలు.

పరిహారాలు: దగ్గరలో ఉన్న పుణ్య నదిలో స్నానము చేయుట, విష్ణు సహస్ర నామ పారాయణం, సంకట చతుర్థి వ్రతము చేయుట, ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయం సందర్శించుట, 4 మంగళవారములు సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆవుపాలతో అభిషేకం, పేద విద్యార్థులకు చదువుకు కావలసిన పుస్తకములు దానం చేయుట. గురు, శని, రాసు, కేతు గ్రహసంబంధ జపాలు, దానాలు, దత్తాత్రేయ, దక్షిణమూర్తి స్తోత్రము, శ్రీ సాయిబాబాకు సంబంధించిన పారాయణములు ఎంతోమేలు.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభఫలితాలను పొందగలరు.

Dr. Ayyagari Padma Raju

సింహరాశి:

మఖ 1,2,3,4 పాదములు
పుబ్బ 1,2,3,4 పాదములు
ఉ.ఫ 1 పాదము

ఆదాయం 11 - వ్యయం 11	రాజపూజ్యం 03 - అవమానం 06

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభము నుండి 11.10.2018 వరకు తృతీయస్థానమున, తదుపరి మార్చి 29 వరకు చతుర్థస్థానమున, అటి పిమ్మట పంచమస్థానమందు, శని సం॥ ప్రారంభము నుంచి పంచమస్థానమందు, రాహు, కేతువులు సం॥ ప్రారంభము నుంచి 7.3.2019 వరకు వ్యయ, షష్టస్థానములందును, తదుపరి లాభ, పంచమ స్థానములందు సంచారము చేయును. ఇక గ్రహగతులను పరిశీలించగా, గురుగ్రహ ప్రభావము వలన తృతీయ స్థాన సంచారముచే సహకారము పెరుగును. మిత్రులు, ఇరుగుపొరుగు, సోదరులతో సఖ్యత, కమ్యూనికేషన్ బాగుంటుంది. ప్రయాణాలు చేస్తారు. పోటీల్లో నెగ్గుతారు. సంతానం సహకరిస్తారు. నూతన ఆలోచనలు అమలు పరిశోధనా రంగములో వారికి విశేష గుర్తింపు. వివాహాలు కుదిరేఅవకాశాలు. ఆకస్మిక ధనలాభాలు, సంతానానికి దూరప్రాంతాల్లో విద్యావకాశాలు.

అక్టోబరు 12 నుంచి చతుర్థస్థాన సంచారముచే గురుగ్రహము వ్యవసాయము, పెట్టుబడులకై, తల్లిగారి ఆరోగ్య అంశాలపై విద్యార్థుల ప్రాథమిక విద్య, హాస్టలు వసతికై గృహనిర్మాణ, వాహన రిపేరులు, మరమ్మత్తుల అంశాలపై ప్రత్యేక శ్రద్ధ. ఆకస్మిక ఖర్చులు. అహోర స్వీకరణ అంశాలలో మార్పులు, వృత్తిలో చికాకులు దూరప్రాంత ప్రయాణాలు, అదనపు బాధ్యతలు. మార్చి 29 నుంచి గురు గ్రహ పంచమస్థాన సంచారము వలన విద్య, పరంగా సంతానమునకు, మరియు సంతానార్థులకి విశేషమైన సమయం. ఆలోచనలు కార్యరూపములోనికి వస్తాయి. విదేశీ విద్య, ఉద్యోగం ఆశించేవారికి సరియైన సమయం. దూరప్రదేశాల నుంచి సంతానపరంగా మంచి వార్తాశ్రవణం. సంతాన సంబంధ విశేష ఖర్చులు ఆకస్మిక పెట్టుబడులు. పిల్లల సంబంధ విద్య, ఉద్యోగ అంశాలలో వారికి ప్రత్యేక గుర్తింపు, హోదా, స్కాలర్‌షిప్‌లు, అవార్డులు.

ఉగాది నుండి శని పంచమ స్థాన సంచారము వలన ఇష్టమైన వ్యక్తులు దూరం అవుతారు. స్పెక్యులేషన్ వ్యాపారంలో నష్టాలు. సంతానం అభివృద్ధి విషయాలలో అసంతృప్తి. శుభకార్యాలు వాయిదాపడుట, జ్ఞాపకశక్తి లోపం వలన విద్యార్థులు చదువులో వెనుకబడుట, అనారోగ్య సమస్యలు, రావలసిన ధనం సమయానికి రాకపోవుట వలన ఇబ్బందులు శ్రమకు తగిన గుర్తింపు లేకపోవుట.

రాహువు ప్రభావం వలన అనవసర ఖర్చులు, వ్యాపారంలో నష్టములు ఏర్పడును. అనవసర వ్యక్తులు మీ చుట్టూ తిరుగుతూ ఉంటారు. వారి వలన మీకు ధననష్టం తప్ప వేరే ప్రయోజనం ఉండదు. కుటుంబంలో పెద్దల అనారోగ్యం వలన హాస్టల్ చుట్టూ తిరగవలసి వస్తుంది. దూరప్రాంతంలో ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నమ్మకద్రోహం జరుగును. స్థిరాస్తులు కొనేటప్పుడు ఎవరికైనా ధనం అప్పుగా ఇచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. పిల్లల అభివృద్ధికి వారి ఉన్నత విద్యకు, విదేశ చదువులకు రుణం చేయవలసి వస్తుంది. కేతువు ప్రభావం వలన కోర్టు సమస్యల నుండి విముక్తి, అనారోగ్య సూచనలు, అజీర్ణ, నరములకు సంబంధించిన వ్యాధులు వచ్చును. స్త్రీలతో శత్రుత్వం ఏర్పడును.

మార్చి 7 నుండి రాహువు ప్రభావం వలన విదేశంలో ఉన్న మిత్రులనుండి ఇతర మతస్థుల నుండి సహాయ సహకారములు లభించును. పెద్ద మొత్తంలో రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. దూర ప్రాంతములలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సంతాప సభలయందు పాల్గొంటారు. ఇతరుల జోక్యం వలన వృత్తిలో సమస్యలు, అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం, స్త్రీల నుండి సహాయం లభించును. కేతువు ప్రభావం వలన ఇష్టమైన ప్రియమైన వారు ఏదో కారణం వలన దూరం అగుదురు. పిల్లల విషయంలో చెడు వార్తలు వింటారు. సంతానం కోరుకునే దంపతులు జాగ్రత్తగా ఉండాలి. స్పెక్సులేషన్,

Dr.Sowpuganti Nagendra@gmail.com

జూదం, రేసుల వలన నష్టములు కలుగును. సరైన నిర్ణయాలు తీసుకొనక ముఖ్యమైన పనులు వాయిదా పడును. ఆధ్యాత్మిక ఆలోచనలు, కొత్త అలవాట్లు ఏర్పడును.

కుజుడు మకరంలో ఉచ్ఛలో ఉండుట వలన న్యాయపరమైన అంశాలు అనుకూలంగా వుంటాయి. స్థిరాస్తులు ఋణాలు చేసి పొందుతారు. పోటీలో విజయం. క్రీడ మరియు నిరుద్యోగులకి ఆశాజనకంగా వుంటుంది. శత్రువులు మిత్రులుగా మెలిగే సూచన, తల్లి, తండ్రికి సంబంధించిన సమస్యలు, శత్రు, రోగ, ఋణ, పరిష్కారము కేసులలో విజయం లభిస్తుంది. ఉన్నత విద్య, దూరప్రాంత ప్రయాణాలు, అవార్డులు, గుర్తింపు, తండ్రికి సహకారము, ఋణాలు తీర్చటం, మెడికల్ బిల్స్ కట్టడం, ఇన్‌స్టాల్‌మెంట్స్, భవన సంబంధమైన పన్నులు చెల్లించటం, తల్లికి వైద్య ఖర్చులు, దూర ప్రాంత పర్యటన, స్థిరాస్థి పెట్టుబడి, లీగల్ మొదలైన ఖర్చులు వుంటాయి, వ్యక్తిగత పోటీ తత్వం పెరగటం, శత్రువులకి భయం కలగటం, ప్రభుత్వ, రాజకీయ నాయకుల గుర్తింపు హోదా, విజయం వుంటుంది. మాట చలామణి వుంటుంది. గౌరవం పెరుగుతుంది. వైద్య, న్యాయవాద వృత్తివారికి గుర్తింపు, అధికారులకి అందరూ సహకరిస్తారు.

కుజుడు కుంభరాశి యందు సప్తమ స్థానములో ఉండుట వలన భాగాస్వాములతో, భాగస్తులు, కుటుంబ సభ్యులతో వివాదం తలెత్తే అవకాశాలు వున్నాయి. వృత్తి పరంగా చికాకులు, ఇబ్బందులు భార్య తరపు ఆదాయం, మాటల వల్ల గొడవలు, ఆత్మ విశ్వాసం పెరగటం, కంటికి ఇబ్బందులు ఉంటాయి. వివాహ ప్రయత్నాలు వాయిదా సంఘంలో వివాదాలు కూడా వుండవచ్చు. ఖాతాదారులతో సమస్యలు, కోపం ఉద్వేగము పెరగవచ్చు, భూ, గృహ, ఇంటి అద్దె మొదలయిన ఆదాయాలు పెరుగుతాయి.

కుజుడు మీనరాశిలో ఉండుట వలన అకస్మిక వార్తలు, అనుకోని విషయాలు వినటం, మనసుకి బాధ కలిగించే సంఘటనలు, ప్రమాదాలకి ఆస్కారం వుంది. ఇన్సూరెన్స్, చిట్స్‌ద్వారా రావలసిన ధనం వస్తుంది. అక్రమ, అన్యాయ మార్గాలలో సంపద పరులకి సంపాదన లభ్యం, కుటుంబంలో మనస్పర్ధలు, చికాకులు, విమర్శలు, ఖర్చులు కుటుంబంలోవారికి ఎదురయ్యే ఇబ్బందులకి అశాంతి దారితీయటం ఇరుగుపొరుగు, మిత్రులు, అన్నదమ్ములతో సంబంధాలు ఉంటాయి. గతంలోని ఒప్పందాలు రద్దు, కమ్యూనికేషన్స్ లోపం అవగాహన లోపం, అపార్థాలు, చిన్న ప్రయాణాలలో వస్తువులు నష్టం.

కుజుడు నవమ స్థానమున ఉం డుట వలన దూర ప్రాంత ప్రయాణాలు, ఉన్నత విద్య తల్లి తండ్రులకి సంబంధించిన ఖర్చులు, గృహ మరమ్మత్తులకి, వాహనాలు మార్చడానికి ఖర్చులు. స్థిరాస్తులపై పెట్టుబడి, తండ్రిగారి సహకారము పెరుగుతుంది. గతంలో మనస్పర్ధలు సోదరులు, మిత్రులతో తొలగుతాయి కుజుడు దశమమున ఉండుట నలన తల్లిగారితో సత్సంబంధాలు మెరుగుపడతాయి వ్యక్తిగత పోటీ ధైర్య సాహసాలు, పౌరుషం పెరుగుతాయి. వృత్తి పరంగా పని భారం పెరుగుతుంది, మంచి అవకాశాలు ఆదాయం పెరుగుతుంది. పనులు వేగవంతం, ప్రతిభకు గుర్తింపు, అదనపు సంపాదన చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

పరిహారం: శనిగ్రహమునకు 800 గ్రా॥ నల్లనువ్వుల నూనెతో శనివారం అభిషేకం చేయుట, రామ రక్షా స్తోత్ర పారాయణ, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివునికి అభిషేకం, హనుమాన్ ఆలయంలో 4 మంగళవారములు 108 తమలపాకులతో అర్చన, వృద్ధులైన స్త్రీలను ఆదరించుట వారికి సేవలు చేయుట వారికి ఉపయోగపడే వస్తువులు ఇచ్చుట.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికి, మీ జననకాల దశాఫలములు, శుభముగా వుంటే రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును, చిన్న చిన్న పరిహారాలు పాటించి, శుభఫలితాలను పొందగలరు.

Dr. Padmaja Rani Kolanupaka

కన్యారాశి:

ఉత్తర 2,3,4 పాదములు,
హస్త 1,2,3,4
పాదములు చిత్త 1,2 పాదములు

ఆదాయం 14 - వ్యయం 02	రాజపూజ్యం 06 - అవమానం 06

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభము నుండి 11.10.2018 వరకు ద్వితీయమున, అటు పిమ్మట తృతీయ స్థానమందు, తదుపరి 29.03.2019 నుంచి చతుర్థస్థానమునందు సంచారము. ఇక శని ప్రారంభము నుంచి సంవత్సరమంతా చతుర్థస్థాన సంచారము (అర్ధాష్టమశని), రాహువు, కేతువులు, సం।। ప్రారంభము నుంచి 07.03.2019 వరకు లాభ, పంచమ స్థానములయందు, అటు పిమ్మట దశమ, చతుర్థస్థానములలో సంచారము గ్రహగతులను పరిశీలించగా గురుగ్రహ ప్రభావము వలన గురుడు ద్వితీయ సంచారముచే వాక్చాతుర్యము పెరుగును. కుటుంబ ఆదాయము పెరుగును. తల్లిగారు లేదా జీవిత భాగస్వామి వలన స్థిర ఆస్థులు లేదా ఆదాయము. నూతన ఉద్యోగ అవకాశాలు. జీవిత భాగస్వామికి మరియు వృత్తిలో శ్రమ, బాధ్యతలు. శత్రు, రోగ, ఋణముల నుండి కుటుంబ సభ్యులకు ఊరట కలుగును. స్వంత సమస్యలు పరిష్కరించుకునే ఆలోచనా విధానము. ఆకస్మిక లాభాలు, సంఘంలో మాట చలామని, గుర్తింపు, గౌరవము పెరుగును. 11.10.2018 నుంచి తృతీయస్థాన సంచారము వలన కమ్యూనికేషన్ రంగాలలో వారికి ప్రోత్సాహం. ఇరుగుపొరుగు, మిత్రులతో అభిప్రాయభేదాలు రాకుండా చూసుకోవాలి. వారి సహకారము పొందుటకు ముందు వారికి సహకరించాలి. సేవకులు, మిత్రులు, ప్రయాణాలు మొదలైన అంశాలలో జాగ్రత్త వహించాలి. తోబుట్టువులకి ఆర్థికంగా ఎదుగుదల, నూతన అవకాశాలు. వారికి వృత్తి సంబంధించిన ముఖ్యమైన వార్తాశ్రవణం, మార్చి 29 నుంచి అర్ధాష్టమ గురు ప్రభావము వలన వృత్తి, తల్లిగారి ఆరోగ్యం, భాగస్వామి అంశాలలో, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. నూతన నిర్మాణాలు, వాహనాలపై యోచన. విద్యార్థులు ప్రాథమిక విద్యకై శ్రద్ధ అవసరం. బదిలీలకి అవకాశాలు.

ఉగాది నుండి శని చతుర్థ స్థాన సంచారం వలన విద్యార్థులకు విద్యలో ఆటంకములు. తల్లిగారికి అనారోగ్యం. గృహంలో అశాంతి, ఆర్థిక సమస్యలు మనస్సుకు కష్టం కలిగించే వార్తలు వింటారు. స్థాన చలనం, గృహం విడిచి ఇతరుల గృహంలో ఆశ్రయం పొందుట. ఋణ సమస్యలు వేధిస్తాయి. వృత్తిలో అభివృద్ధి లేకపోవుట దాంపత్య సౌఖ్యం లేకపోవటం, గౌరవభంగం.

రాహువు ప్రభావం వలన విదేశంలో ఉన్న మిత్రులనుండి ఇతర మతస్థుల నుండి సహాయ సహకారములు లభించును. పెద్ద మొత్తంలో రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. దూర ప్రాంతములలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సంతాపసభలయందు పాల్గొంటారు. ఇతరుల జోక్యం వలన వృత్తిలో సమస్యలు, అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం, స్త్రీల నుండి సహాయం లభించును. కేతువు ప్రభావం వలన ఇష్టమైన ప్రియమైన వారు ఏదో కారణం వలన దూరం అగుదురు. పిల్లల విషయంలో చెడు వార్తలు వింటారు. సంతానం కోరుకునే దంపతులు జాగ్రత్తగా ఉండాలి. స్పెక్యులేషన్, జూదం, రేసుల వలన నష్టములు కలుగును. సరైన నిర్ణయాలు తీసుకొనక ముఖ్యమైన పనులు వాయిదా పడును. ఆధ్యాత్మిక ఆలోచనలు, కొత్త అలవాట్లు ఏర్పడును.

మార్చి 7 నుండి రాహువు ప్రభావం వల ఇతరుల జోక్యం వలన వృత్తిలో ఇబ్బందులు, కంప్యూటర్ రంగంలో వారికి నూతన అవకాశములు, విదేశ అవకాశములు వచ్చును. సంతాప సభలయందు పాల్గొంటారు. తండ్రిగా ఆరోగ్యం గురించి జాగ్రత్త అవసరం. ఆకస్మిక వార్తలు వింటారు. అనుకోకుండా ఉద్యోగులకు తాత్కాలిక అభివృద్ధి కలుగును. ప్రియమైన వారిని దూరం చేసుకుంటారు. గృహంలో విలువైన వస్తువులు రిపేరుకు వస్తాయి. వాహనముల వలన ఇబ్బందులు, విషజంతువుల వలన ప్రమాదములు,

Dr. Bhupathi Raju Sastry Pandit

కేతువు ప్రభావం వలన విద్యార్థులకు విద్యాభంగములు, తల్లి గారికి అనారోగ్యం, సొంత గ్రామం విడిచి పరాయి రాష్ట్రములు, జీవనోపాధికి వెళ్లుట, గృహ వాహన సౌకర్యములు లోపించుట, స్థిరాస్తులు అమ్మవలసి వస్తుంది. నూతన విద్యలు నేర్చుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. స్నేహితుల గురించి ధనం వ్యయం చేస్తారు.

కుజుడు మకరంలోకి ఉచ్ఛరాశిలో ఉండుట వలన పిల్లల విషయంలో ఇబ్బందులు, సంతానార్ధులకి ఆటంకాలు, ఆకస్మిక వార్తలు మనసుకు కష్టం కలిగిస్తాయి, కోపం పెరుగుతుంది, నిర్ణయాలు వేగంగా తీసుకుంటారు, అనుకోని ఆపదలు, తగని నిర్ణయాల వలన ఇబ్బందులు, అవమానాలు, ఇష్టంలేని ప్రదేశాలకి వెళ్ళటం (కోర్టు, పోలీసుస్టేషన్), ఇష్టమైన వ్యక్తులు దూరం కావటం, మిత్రులు, ఇరుగుపొరుగు సోదరుల సహకారంతో సమస్య పరిష్కారము, స్పెక్యులేషన్, తెలివి తేటలతో, మీడియేటర్ షిప్, సేవా వలన, పందాలు మొదలైన వాటి వలన లాభాలు ఉంటాయి. వ్యసనాలకై ఖర్చు, విందు వినోదాలు, వినోద వస్తువులు కొనడం, పురాతన వస్తువుల సేకరణ, భూసంబంధ పెట్టుబడులు ఉంటాయి. స్థిరాస్థి సేకరణ ప్రయత్నాలు, స్కీమ్స్ కట్టడం, మిత్రుల కొరకు అన్నదమ్ములకొరకు ప్రయాణాలకై వారి ఆరోగ్యంకై ఖర్చు ఉండే సూచన.

తృతీయ అష్టమాధిపతియైన కుజుడు కుంభరాశిలో ఉండుట వలన శత్రువులపై విజయం, సేవకుల సహకారం, శత్రు రోగ ఋణాలకి సంబంధించిన అంశాలలో అనుకూలత, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి, తండ్రి వృత్తి పరమైన మార్పు, తండ్రిగారి సహకారంతో ఋణాలు తీర్చటం, క్రీడలలో రాణిస్తారు. గురువులు, పెద్దలు సహకారం ఉంటుంది. వ్యక్తిగతముగా, న్యాయ, వైద్య సంబంధ ఖర్చులుంటాయి. మంచి ఫలితముంటుంది, మిత్రుల, అన్నదమ్ముల అప్పులు తీరుస్తారు, దీర్ఘకాలిక ప్రయోజనాలకి స్థిరాస్తి కొనటం, డిపాజిట్స్, పెద్దల ఆస్తిని అభివృద్ధి పరచటం, రహస్య ఖర్చులు (అప్పులు), పెట్టుబడులు ఉంటాయి. వ్యక్తిగత పోటీ, హుషార్ పౌరుషంగా ఉంటారు, ధైర్య సాహసాలు పెరుగుతాయి, బంధుమిత్రుల సహకారం, మంచికి వెళితే చెడు కావచ్చు కనుక జాగ్రత్తలు తీసుకోవాలి.

కుజుడు మీనరాశియందు ప్రవేశము వలన భార్యభర్తలు, భాగాస్వాముల మధ్య అపోహలు, భాగాస్వాములు ఇతరుల జోక్యంవల్ల విడిపోవడం, జీవిత భాగస్వామికి ఉద్యోగం వలన ఎడబాటు, వ్యాపారములో భాగస్వాముల మధ్య అపార్థాలు, ఎడబాటు, పరిష్కారము, పనిభారం పెరుగుతు వృత్తిలో మార్పు అవకాశాలు, వ్యక్తిగత ప్రతిష్ట, చురుకు, కోపం, ఉత్సాహం, పనులు వేగవంతం అదనపు సంపాదనకి ప్రయత్నాలు, ప్రతిభకు గుర్తింపు, వ్యాయమము, కరాటే, యోగ ఫిజికల్ ఫిట్‌నెస్, రన్నింగ్ మొదలైన వాటికి అభిరుచి పెరుగుతుంది.

క్రీడాకారులకి ఆదాయం, అకస్మిక ధనం, జీవిత భాగస్వామి నుండి ఆదాయం, కుటుంబం నుండి ఒకరు బయటకు వెళ్ళటం, గొడవలు అవటం, పంటి సంబంధిత, కంటి అనారోగ్యం, మాటతీరువలన ఇబ్బందులు, అపనిందలు, ఆహారపు అలవాట్లు మార్పు చెందుతాయి. బంధువులతో పౌరుషంగా ఉంటారు.

కుజుడు అష్టమమున ఉండుట వలన వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి, అనుకోని నిందలు అవమానాలు నమ్మిన వ్యక్తుల చేతిలో మోసం, ఇతరుల తప్పుకు బలికావడం అకస్మిక ఇబ్బందులు, వృత్తిలో భంగం, అప్రతిష్ట మార్పులు. కుజుడు నవమస్థానమున ఉండుట వలన ఇరుగు, పొరుగు, అన్నదమ్ముల అభివృద్ధికి సహకారము, ఉన్నత విద్య, స్థిరాస్తిపై నూతన గృహనిర్మాణలకై ప్రయత్నాలు, తండ్రికి సంబంధించిన ఖర్చులు, జనాలకు సహకరించే పనులు చేస్తారు.

పరిహారం: గురు చరిత్ర పారాయణ, గోవులకు సేవ చేయుట గురువులను సత్కరించుట, సంకష్టహరచతుర్థి వ్రతము చేయుట, మాసశివరాత్రి రోజు శివునికి అభిషేకం చేయుట ప్రతి మంగళవారం హనుమాన్ ఆలయ ధర్శనం, హనుమాన్ చాలిసా పారాయణ, శుక్రవారం నియమంగా ఉండుట. మినుములు, ఉలవలు ఆవుకి ఆహారంగా పెట్టటము, చాలా మంచిది, దుర్గాదేవికి కుంకుమ పూజ.

గమనిక: గోచార రీత్యా రాశి ఫలములు అశుభముగా వుండి, దోషములు వున్నప్పటికీ, మీ జననకాల దశాఫలములు శుభముగా వుంటే, రాశి ప్రస్తుత అశుభ ఫలాలు స్వల్పంగా జరుగును. చిన్నచిన్న పరిహారాలు పాటించి, శుభఫలితాలను పొందగలరు.

తులారాశి:

చిత్త 3,4 పాదములు
స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

ఆదాయం 11 - వ్యయం 05	రాజపూజ్యం 02 - అవమానం 02

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిళంబి నామ సంవత్సరములో గురుడు ఈ రాశివారికి సంవత్సరం ప్రారంభము నుండి 11.10.2018 వరకు జన్మరాశియందు, తదుపరి ద్వితీయస్థానమందును 29.03.2019నుంచి తృతీయస్థానమందును, శని ఈ రాశివారికి సం॥ప్రారంభము నుంచి తృతీయస్థాన సంచారము, రాహు, కేతువులు వీరికి 7.3.2019 వరకు దశమ, చతుర్థ స్థానాల్లోను అటుపిమ్మట నవమ, తృతీయస్థానాల్లోను సంచారము చేయును. గ్రహగతులను పరిశీలిస్తే గురుడు జన్మరాశి సంచారముచే శరీర ఆకర్షణ, పోటీల యందు ఉత్తీర్ణతను, తీర్థకాలిక వ్యాధుల నుండి ఉపశమనం, అన్నదమ్ముల అభివృద్ధి, శుభకార్యములు, వ్యక్తిగత సామర్థ్యము మిత్రులకు, ఇరుగు పొరుగుకి సహకారము అందించి వారి వలన శుభవార్తా శ్రవణము. వృత్తిలో అభివృద్ధి, ఆశించిన చోటుకి మార్పు. భార్యా భర్తల మధ్య సత్సంబంధాలు, భాగస్వామికి, తండ్రి గారికి పేరు ప్రతిష్టలు. ఋణములు వసూలు, ప్రయాణాలు ఫలిస్తాయి. అక్టోబరు నుంచి ద్వితీయస్థాన సంచారము వలన గురుగ్రహము ఈ రాశివారికి కుటుంబ పరమైన ఖర్చులు, సంపాదనలో ప్రగుదల, ఆరోగ్యపరంగా కన్ను, పంటికి సంబంధిత చికాకులు, లాయర్, డాక్టరులకి అభివృద్ధి. తోబుట్టువులకి, మిత్రులకి ఆశించిన వృత్తియందు ఉనుకూల సమయం. ఇంతకాలం ఆగిన పనులు కోర్టులు, అమ్మకాలు మొదలైనవి ముందుకు వెడతాయి. కుటుంబంలో వ్యక్తుల ఆరోగ్యము కొంత వరకు మెరుగు. వాక్కు విలువ పెరుగును. 29 మార్చి 2019 నుంచి గురుడు4వ స్థాన సంచారము వలన వృత్తిలో చికాకులు, బదిలీలు, తల్లిగారి ఆరోగ్యముపై శ్రద్ధ, ఆకస్మిక ఖర్చులు, దూర ప్రాంత ప్రయాణాలు వుంటాయి. తీర్థయాత్రలు, స్థానచలనాలు, విద్యార్థుల జ్ఞానపకశక్తికై శ్రద్ధ అవసరం.

ఉగాది నుండి శని తృతీయస్థాన సంచారమువలన గత $7^1/_2$ సంవత్సరాలుగా పీడిస్తున్న ఏలినాటి శని నుండి విముక్తి లభిస్తుంది. నూతన ఉత్సాహంతో పనులు ప్రారంభిస్తారు. పూర్వవైభవం వస్తుంది. దూరమైన బంధుమిత్రులు దగ్గర అవుతారు. శుభవార్తలు వింటారు. గతంలో కోల్పోయిన గౌరవం, పదవి తిరిగి లభిస్తాయి. విదేశీ ప్రయత్నాలు కలిసి వస్తాయి. కళారంగంలో ఉన్న వారికి నూతన అవకాశాలు వస్తాయి.

రాహువు ప్రభావం వల్ల ఇతరుల జోక్యం వలన వృత్తిలో ఇబ్బందులు, కంప్యూటర్ రంగంలో వారికి నూతన అవకాశములు, విదేశ అవకాశములు వచ్చును. సంతాప సభలయందు పాల్గొంటారు. తండ్రిగా ఆరోగ్యం గురించి జాగ్రత్త అవసరం. ఆకస్మిక వార్తలు వింటారు. అనుకోకుండా ఉద్యోగులకు తాత్కాలిక అభివృద్ధి కలుగును. ప్రియమైన వారిని దూరం చేసుకుంటారు. గృహంలో విలువైన వస్తువులు రిపేరుకు వస్తాయి. వాహనముల వలన ఇబ్బందులు, విషజంతువుల వలన ప్రమాదములు, కేతువు ప్రభావం వలన విద్యార్థులకు విద్యాభంగములు, తల్లి గారికి అనారోగ్యం, సొంత గ్రామం విడిచి పరాయి రాష్ట్రములు, జీవనోపాధికి వెళ్లుట, గృహ వాహన సౌకర్యములు లోపించుట, స్థిరాస్తులు అమ్మవలసి వస్తుంది. నూతన విద్యలు నేర్చుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. స్నేహితుల గురించి ధనం వ్యయం చేస్తారు.

మార్చి 7 నుండి రాహువు ప్రభావం వలన తండ్రి తరపు బంధువులతో విరోధం, తండ్రిగారి ఆరోగ్యం గురించి ఆందోళన దూరప్రాంతమందు ఉన్నత విద్యా అవకాశములు, అలవాట్లు, వేష బాషలయందు మార్పులు, పేరు, ప్రతిష్టలకు భంగం కలుగుట, పరిచయం లేని వారి చేతిలో మోసపోవుట, దూర ప్రయాణములలో విలువైన వస్తువులు పోవుట, విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం, దైవభక్తి తగ్గుట, అనుకోకుండా సంబంధంలేని గొడవలలో ఇరుక్కొనుట, కేతువు ప్రభావం వలన నూతన విద్యలు నేర్చుకొనుట, ధనమునకు ఇబ్బందులు, కుటుంబంనకు దూరంగా ఆశ్రమాలలో జీవించాలనే కోరిక, కంటి, పంటి సమస్యలు, వాహన ప్రమాదములు, అన్నదమ్ములతో తగువులు, గృహంలో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు.

Dr. Thulasi Raju Padala

చర నక్షత్రాలు : స్వాతి, పునర్వసు, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం ఈ నక్షత్రాల విషయంలో అభిప్రాయ భేదాలున్నాయి. గజ, అశ్వాది ఆరోహణాలకు, తోటలు, యాత్రాదులకు మంచిది, సోమవారం ప్రశస్తం.

యోగాలు - ఉపయోగాలు

విష్కుంభ :చౌలం, విత్తులు నాటడం, కఱ్ఱపని (వడ్రంగం), శత్రువులను వెళ్ళగొట్టడం మొ॥ పనులకు మంచిది. దంతకల్పనం.

ప్రీతి : స్నేహం, అలంకరణ, ధారణ, భూక్రయం, రాజవశ్యం, ఉత్సాహ కార్యాలు మొ॥ మంచివి.

ఆయుష్మాన్ : నూతన వస్త్రధారణ, వివాహ ఉపనయనాలు అలంకరణ, సౌభాగ్య కర్మలు, ఋణాలు, బీజావాపనం.

సౌభాగ్య : నూతన వస్త్రధారణ, అలంకరణ, సౌభాగ్య కర్మలు.

శోభన : పదవీస్వీకారం, వివాహం, దానాలు, ఆయుర్వృద్ధికర్మలు, భూ, స్థలవిక్రయం.

అతిగండ : యుద్ధం, నిగ్రహం, వధ, రోదనం, బంధనం, వృక్షచ్ఛేదనం.

సుకర్మ : చిత్రలేఖనం, గృహారంభం, పట్టాభిషేకం, ఆర్జన, మంగళమైనపనులు.

ధృతి : దేవాలయం, గృహనిర్మాణం, ప్రాకారం, వంతెన, తోరణాది నిర్మాణాలు.

గండ : యుద్ధ శత్రుహరణములు, తటాక వంతెన, భూసంస్కరణలు.

శూల : క్రూర, మారణ, దహన, శత్రు సంహారక క్రియలు, బంధనం, విత్తులు చల్లడం, అవమానక క్రియలు.

వృద్ధి : భూ సంపాదనం, వివాహాదులు, శుభకర్మలు, ఆయుష్కర్మలు, విత్తులు చల్లడం.

ధ్రువ : వస్త్ర, రత్నధారణ, గృహారంభం, తటాక, సేతుబంధన, అలంకరణలు.

వ్యాఘాత : బంధన, రోదన, ఘాతన, ఛేదన, క్రూరకర్మలు.

హర్ష : వివాహాదులు, శుభకర్మలు, భూ సంపాదన, ఆయుష్కర్మలు, వాహనరోహణం, వస్త్రధారణ.

వజ్ర : వివాహాదులు, శుభకర్మలు, భూ సంపాదన, ఆయుష్కర్మలు, సౌమ్యకర్మలు.

సిద్ధి : ఉంగరాలు, హస్తాభరణాలు, కంఠాభరణాలు.

వ్యతీపాత : శుభకర్మలు చేయరాదు. శ్రాద్ధక్రియలు, దానాలు, ఉచ్చాటన, విషహరణ క్రియలు చేయవచ్చు.

వరీయాన్ : ఆభరణ ధారణం, హారాలు, హస్తాభరణాలు, ఉంగరాలు, మొలత్రాడు కట్టుట.

Dr. Equipment Rajendra Reddy

పరిఘ : బంధనం, భేదనం, క్రూరకర్మలు, విషప్రయోగాలు.

శివ : పుష్పమాలలు, అలంకారాలు ధరించవచ్చు, గజ్జెల అలంకారాలు, కటిసూత్రం.

సిద్ధ : దేవతా ప్రతిష్ఠలు, గృహారంభం. నగర, ప్రాకార, తోరణాది నిర్మాణాలు.

సాధ్య : దేవ గురుపూజ, సరస్వతీ పూజ, మంత్రదీక్ష.

శుభ : గృహారంభ, ప్రవేశాలు, విత్తనాలు నాటడం, రత్నధారణ, భూమిని కొనడం, ధనధాన్య సంగ్రహం.

శుక్ల : కన్యాదానం, భూషణం, లేపనం.

బ్రహ్మ : గ్రహశాంతులు, రోగశాంతులు, ఉపనయనం, చౌలం, క్షౌరం.

ఇంద్ర : గజారోహణ, కావ్య నాటక గాన విద్యలు నేర్పడం.

వైధృతి : ఇతర రాష్ట్ర వంచన, క్రూరకర్మలు, హింస, తగులబెట్టటం.

కరణాలు - కార్యక్రమాలు

బవ : చరకరణం. అధిపతి ఇంద్రుడు. ఇందులో శుభ కార్యాలు, ధర్మకార్యాలు, పుష్టిని కలిగించే పనులు, వాణిజ్య, పశు సంబంధమైన, ధాన్య సంబంధమైన పనులు, శ్రౌతస్మార్తాది కర్మలు చేయవచ్చు, తాత్కాలికమైన, స్థిరమైన పనులు.

బాలవ : చరకరణం. అధిపతి బ్రహ్మ. ధర్మకార్యాలు, స్నేహం, మంగళ కృత్యాలు, ఉత్సవాలు, అన్నప్రాసనాదులు, వాస్తుక్రియలు, రాజ్యాభిషేకాలు, యుద్ధక్రియలు చేయవచ్చు, బ్రాహ్మణులకు హితాన్ని కూర్చే పనులు.

కౌలవ : చరకరణం. అధిపతి మిత్రుడు అను రవి. కన్యావరణము (కన్యానిర్ణయమునకు) శుభకార్యాలు, స్నేహం, బాలవకు చెప్పినవి, ఏనుగులు, ఒంటెలు, గుఱ్ఱాలకు సంబంధించిన పనులు, ఉపనయనం, అడవులను పెంచడం, నరకడం వంటి పనులకు మంచిది.

తైతుల : చరకరణం. అధిపతి ఆర్యముడు అను రవి. ముఖ్యులతో కలవడం, గృహసంబంధ కృత్యాలు, తోటలు, విగ్రహాలు, క్రయవిక్రయాదులు, యాత్ర, బావులు, చెఱువులు.

గరజి : చరకరణం. అధిపతి భూమి. కృషి, బీజావాపనం, ప్రాకారాలు కట్టడం, వ్యవసాయపు పనులు, జలసంబంధ క్రియలు, గృహాలలో నాటే విత్తనాలు, ప్రాకారాలు.

వణజి : చరకరణం. అధిపతి లక్ష్మి. వ్యాపారాలు, స్థిర కార్యాలు, ధాతుక్రియలు, ఇతరులతో కలసిమెలసి ఉండటాన్ని.

భద్ర : చరకరణం. అధిపతి యముడు. అశుభ కార్యాలు, మంత్ర, శత్రునాశనానికి, వధ, బంధన, దున్నపోతు, ఒంటెలకి, విషప్రయోగాలకి, అగ్ని, భేదన, ఉచ్చాటన నిర్వర్తించవచ్చు, మంగళ కర్మలు చేయరాదు.

శకుని : స్థిరకరణం. అధిపతి కలి. ఓషధులను గ్రహించడం, వ్యాధి నివారణ, ఔషధాలు తేవడం, నూరడం, మంత్ర సాధన, మంత్రోపదేశం, పౌష్టిక క్రియలు చేయరాదు, గో సంబంధక్రియలు, ఓషధసేవ.

చతుష్పాత్ : స్థిరకరణం. అధిపతి వృష (రాక్షసుడు) గో సంబంధ కార్యాలు, పితృదేవతలను గూర్చి బ్రాహ్మణులకు దానమివ్వడం, తీసుకోవడం, రాజ కార్యాలు.

నాగవం : స్థిరకరణం. అధిపతి ఫణి. దారుణ కర్మలు, అందరికి ద్వేషం కలిగించే ద్వేష కర్మలు, ఇతరులకి ఉపకారం చేసే కర్మలు.

కింస్తుఘ్నం : స్థిరకరణం. అధిపతి వాయువు. శుభకర్మలు, పుత్ర కామ్యాది యజ్ఞకర్మలు, శరీర పోషణ, వివాహాది మంగళకర కార్యాలు, సిద్ధి కార్యాలు. బవ, బాలవ, కౌలవ, గరజి, వణజి ఈ 5 కరణాలు శుభాలు.

Dr. Bhupathi Santi Padmaja Rani

27 నక్షత్రములు - ప్రభావములు

అశ్విని : ఈ నక్షత్రానికి అశ్వినీదేవతలు అధిపతులు. గుఱ్ఱము ముఖముగల ఆకృతిలో 3 చుక్కలుంటాయి. గుఱ్ఱమువలె చురుకుదనము వుండుటవలన అశ్విని అని పేరు. గుఱ్ఱము జ్ఞానానికి సంకేతము. ఏ విషయాన్నైనా త్వరితంగా గ్రహిస్తారు. ఆపదలు ముందే పసిగట్టి జాగ్రత్తలు తీసుకుంటారు. అత్యంత జ్ఞానము, చురుకు, గ్రహణశక్తి, ఆరోగ్యము బాగుంటుంది. తగిన విధముగా వ్యాయామములు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వుంటారు.

భరణి : ఈ నక్షత్రానికి యముడు అధిపతి. త్రికోణాకృతిలో 3 చుక్కలు వుంటుంది. ఈ నక్షత్రములో జన్మించినవారు శత్రువులను కలిగివుంటారు. దీర్ఘాయుర్దాయము కలిగినవారు. యమధర్మరాజువలె ధర్మాన్ని, సత్యాన్ని, కాపాడుతూ వుంటారు. నిద్ర మరణముతో పోల్చబడినందువలన 'సుఖనిద్ర' కలిగినవారు. అధికారహోదా కలిగి ఇతరులను నియమించే ప్రవర్తన కలిగి దర్పము ప్రదర్శించగలరు.

కృత్తిక : ఈ నక్షత్రానికి అగ్నిదేవత అధిపతి. మంగలికత్తి ఆకారము 6 చుక్కలు తేజస్సు కలిగినవారై వుంటారు. కాంతి అన్ని విషయాలను గ్రహించినట్లుగా అన్ని గ్రహిస్తారు. మంచి బుద్ధి కలిగినవారు, అందర్నీ ఆకర్షిస్తారు. అందరిపైనా ప్రేమాభిమానాలు వుంటాయి. 'అగ్ని'కి ఎలాగైతే ఇతరుల సహాయము అక్కర్లేదో అదేవిధముగా స్వయంశక్తితో ఎదుగుతారు. తాముగా వృద్ధినొంది, ఇతరులకి సహాయపడేవిధంగా వుంటారు.

రోహిణి : ఈ నక్షత్రానికి 'బ్రహ్మ' అధిపతి. శకటాకారములో 5 చుక్కలు వుంటాయి. బ్రహ్మ సృష్టికర్త కావటమువలన ఈ నక్షత్రములో జన్మించినవారు నూతన ఆవిష్కరణలు చేయగలుగుతారు. మంచి రూపవంతులుగా వుంటారు. ఉత్పాదకశక్తి, నేర్పు గలవారు. నలుగురిని మంచి మార్గములో నడిపించగల సమర్థత, సంస్కారముగల వ్యక్తులుగా పేరుపొందుతారు.

మృగశిర : ఈ నక్షత్రానికి చంద్రుడు అధిపతి. 3 చుక్కలతో దండాకారము ఆకృతి. చంద్రుడు సౌమ్యుడు కావటమువలన ఈ నక్షత్రజాతకులు సౌమ్యముగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా వుంటారు. ఇతరులను నొప్పించకుండా అందరికీ ఆహ్లాదకరంగా వుంటారు. మాతృకారకుడు కావటముచే మాతృప్రేమ కలిగివుంటారు. త్వరగా విషయములు గ్రహిస్తారు. చంద్రుడు శీఘ్రగామి కనుక విషయాలని నిర్ణయించుటలో ఆలస్యముండును.

ఆరుద్ర : ఈ నక్షత్రానికి రుద్రుడు అధిపతి. ఎఱ్ఱని వర్ణముతో ఒక చుక్క వుంటుంది. ఎవరును ఆచరణలో లోపాలు చేయకుండా అందరికీ ఉపదేశాలు చేస్తారు. తామునూ సరయిన ఆచరణ కలిగివుంటారు. అధినాధుడు మృత్యుంజయుడు కనుక దీర్ఘాయువు కలిగి వుంటారు. మిథునరాశిలో వుంటూ బుధుని ప్రభావము కూడా వున్నందున అమ్మకము, కొనటము మొదలైన వ్యాపార విషయములలో నైపుణ్యము, కొన్ని విషయములలో పట్టువిడుపు ప్రదర్శించాలి.

పునర్వసు : ఈ నక్షత్రానికి దేవమాత అధిపతి. చక్రములా 5 చుక్కలుంటాయి. ఇతరులకు ఆనందము కలిగించటము, పుణ్యానికి ప్రాధాన్యత ఇవ్వటము, సత్యము పలకటము, మంచి గుణములు, దైవత్వము, త్యాగముపైన ఇష్టత కలిగి వుంటారు. హాస్యముతో, చమత్కారముతో అందరినీ ఆకట్టుకోవటము, పనులలో నేర్పుతో వ్యవహరించగలగటము వీరి ప్రత్యేకత.

పుష్యమి : ఈ నక్షత్రానికి బృహస్పతి అధిపతి. 3 చుక్కలు బండి ఆకారములో, ఏ పనినైనా ఆటంకాలు లేకుండా వచ్చిన ఆటంకాలని అవలీలగా జయిస్తూ అన్ని విషయాలలోనూ జ్ఞానము కలిగివుంటార. ఇతరుల లోపాలను గుర్తించి వ్యక్తీకరించే ధోరణివలన దీర్ఘకోపులుగా వుంటారు. ఇతరుల సమస్యను పరిష్కరించే నేర్పుతో ఏ పనిని ఎలా చేస్తే సమగ్రంగా అవుతుందో గుర్తించకలిగి వుంటారు.

ఆశ్లేష : నక్షత్రానికి సర్పము అధిపతి. సర్పాకారములో 6 చుక్కలుంటాయి. కన్నులలో కోపము, నిరంతర ప్రయాణములు చేయుట, తమపై ఇతరులకి భయాన్ని కలిగించటము అనే లక్షణాలు. విశేషించిపాములు ఆధ్యాత్మిక చింతనకు సంకేతము

Dr. Pulipaka Murali Krishna Murthy Garu

కావటముచే తమ పుణ్యాన్ని కాపాడుకునేవారుగా ఇతరులకై మేలు చేయుటకు లక్ష్యంగా వ్యవహరించేవారు, సత్యము పలుకుట, సంపదలు రక్షించుకుంటారు. ధనప్రాధాన్యత లేని సత్‌శీలురై వుంటారు.

ముఖ : ఈ నక్షత్రానికి పితృదేవతలు అధిపతులు. పల్లకీ బొంగు ఆకారములో 5 చుక్కలుంటాయి. మంచి గుణములు కలవారు, విద్యావంతులు, వినయశీలురు, తమ నిత్య ప్రవర్తనలో ధనప్రాధాన్యత లేకుండా సత్ప్రవర్తనకు అనుకూలంగా వుంటారు. శీఘ్రంగా కోపము రావటము, ధనము సంపాదించే నేర్పులో బంధువర్గానికి వుపయోగపడుతూ, వారు కూడా అభివృద్ధి చెందుతారు. తరచుగా ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటారు.

పుబ్బ : ఈ నక్షత్రానికి భర్గుడు అనే సూర్యుడు అధిపతి. 2 నక్షత్రాలు దండాకారము. సూర్యుడు వృక్షజాతులను వృద్ధిచేస్తాడు కనుక పంటపొలాలు, ధనధాన్యాలు వుంటాయి. తేజస్సు, ఇతరులకి వుపకారము, దాతృత్వము, ప్రజలకు ప్రియమైన వ్యక్తిగా చలామణి. ప్రజాప్రీతి అలంకారప్రియత్వము. ఇతరులకు ఉపకరించుటకు అధిక వ్యయము, ఉత్తమ వస్తుసేకరణ, తమ ప్రభావాన్ని ఇతరులపై అధికముగా చూపటము.

ఉత్తర : ఈ నక్షత్రానికి అర్యముడు అనే సూర్యుడు అధిపతి. ఎరుపు రంగులో దండాకృతిలో 2 చుక్కలుంటాయి. ఆత్మకారకుడైన సూర్యుడు అధిపతి కనుక ఆత్మాభిమానము, పనులలో నేర్పు, ధర్మాచరణ, ఇతరులపై తమ ప్రభావాన్ని చూపే పరాక్రమము, ఉష్ణశరీరము, సౌఖ్యము, వినయము, పాండిత్యము, చమత్కారక్రియత్వము, సంభాషణా చాతుర్యము, అందరూ తమని ఎక్కువగా చేసి గౌరవిస్తుంటే తక్కినవారిని తక్కువ చేసే గర్వము, గర్వాన్ని విడనాడటం ద్వారా లౌకిక, ఆధ్యాత్మిక ప్రగతితో ముందుకు సాగే అవకాశముంది.

హస్త : ఈ నక్షత్రానికి సూర్యుడు అధిపతి. హస్తాకారములో ఐదు చుక్కలు ఆకృతి. సూర్యలక్షణములైన గాంభీర్యము, ప్రసిద్ధి, ఎదుటివారు ఆపదలో వుంటే ఆదుకునే దయాగుణము, ధనధాన్యసమృద్ధి (పంటలు పండాలంటే సూర్యకాంతి వుండాలి) తీవ్రస్వభావము, ధర్మమందు నిష్ఠ. తద్వారా వివేకము, గురుపూజ చేసే స్వభావము. బుద్ధికుశలత, శత్రుసంహారము, ఇతరులపై పరాక్రమము చూపించటము.

చిత్త : ఈ నక్షత్రానికి 'స్రష్ట' అధిపతి ముత్యములా ఒక చుక్క వుంటుంది. కొంచెం సూక్ష్మంగా చిన్ని చిన్ని చుక్కలు చుట్టూ వుండటము వలన శిరస్సు ఆకారాన్ని కూడా పొంది వుంటుంది. (చిత్రః శిరః అని వేదవాక్యము) స్త్రీలయందు సానుకూల భావన, సుందరాకారము, పొడవైన శరీరము, మృదువుగా మాట్లాడటము, సుగంధాల అలంకారము అందరికీ ఇష్టంగా వుండటము. తనకి ఇబ్బంది కలిగించే వారిపై దీర్ఘకోపము, ఉగ్రస్వభావము. ఇతరులకి మేలు చేయుట.

స్వాతి : ఈ నక్షత్రానికి వాయువు అధిపతి. వాయువు అందరినీ కాపాడిన రీతిలో ఆపదలో వున్నవారిని ఆదుకోవటము, కావాల్సిన సౌకర్యాలు అందించుట, దాతృత్వము, ధైర్యము, పొడవైన శరీరము, వికసించిన హృదయము, పేరుప్రఖ్యాతులు, బంధుజనప్రీతి. ఇతరులపై ప్రభావాన్ని చూపించుట, ఎక్కువగా మాట్లాడటము, కోపము కలిగినవారుగా వుంటారు.

విశాఖ : ఎరుపురంగులో 5 నక్షత్రాలు. ఇంద్రుడు, అగ్ని, అధిదేవతలు. 'కుమ్మరిసారె ఆకారములో వుంటుంది. ఇంద్రునివలె నాయకులు అగ్నివలె స్వచ్ఛత, బంధువులలో విరోధము, తన చుట్టున్న వారిని ఆకట్టుకునే లక్షణములో హాస్యప్రీతి. దీర్ఘాయువు. ధనము, పనులు చేసే నేర్పు. బంధువర్గానికి మేలు చేయటము, ఇతరుల చేత పనులు చేయించే నేర్పు. స్పష్టమైన సంభాషణ అప్పు చేసే నేర్పు.

అనూరాధ : దిశపుష్ప ఆకారమువలె 3 చుక్కలుంటాయి. మిత్రుడను సూర్యుడధిపతి. మైత్రి అంటే ఇష్టము. ఇతరులకి ఉపకారము చేయటము, ప్రజ్ఞ, సంపద. ఋజుమార్గములో ప్రవర్తించటము, అందరికీ ఇష్టముగా వుండుట. ఉష్ణతత్వము గల శరీరము. తమ ప్రభావాన్ని ఇతరులపై చూపటము ప్రఖ్యాతి. సంతోషముగా వుండటము. వినయము, శాస్త్రాన్ని అనుసరించుట, ఆదర్శవ్యక్తిత్వము వుంటాయి.

జ్యేష్ఠ : ఎరుపురంగులో 3 చుక్కలు గొడుగు ఆకారములో వుంటాయి. ఇంద్రుడు అధిపతి. భోగాలయందు అభిరుచి. అధిక సంతతి, స్నేహము, సంతృప్తి, నాయకత్వము. సత్యము పలకటము. దృఢమైన శరీరము శత్రువులధికముగా వుండటము. ఇంద్రియలోలత, హాస్యచతురత, గర్వము, ఆరోగ్యలోపము వుంటాయి.

మూల : 5 చుక్కలు. నాగలి ఆకారము. 'నిరుతి' అనేవాడు అధిపతి. స్వప్రయోజనములయందు శ్రద్ధ, ఇతరులయొక్కసందేహములు, ధర్మసందేహములను తీర్చటము, ధనమునందు ప్రాధాన్యము. అభిమానము, బంధుప్రీతి, తన సంపదను తను కాపాడుకోవటము, ఇతరుల శ్రమను తాను వినియోగించుకోవటము, చంచలమైన మనస్సు.

పూర్వాషాఢ : తెలుపురంగులో 2 నక్షత్రాలు దండాకారము. "అధిదేవత గంగ. చిన్న శరీరము. అన్నిపనులకైఆసక్తి. బుద్ధికుశలత, సూక్ష్మవిషయాలను గ్రహించగలగటము. పవిత్రమైన ప్రవర్తన. ఇతరులకి మార్గదర్శకులుగా వుండటము, మృదువుగా మాట్లాడటము. భోగభాగ్యాలు అధికముగా కలిగివుండటము. దయ చూపటము, ఆరోగ్యము.

ఉత్తరాషాఢ : విశ్వదేవతలు అధిపతులు. నాలుగు చుక్కలు మంచపుకోళ్లు, ఆకారము ఎక్కువ విషయాలు తెలిసి వుండటము. పరిశుభ్రమైన ఆచరణ. సద్గుణాలు కలిగివుండటము. అతిథులయందు భక్తి. హాస్యచతురత. సత్సంతానము, వినయము, దయ, ఎదుటి వ్యక్తులను మంచిమార్గములో పెట్టుటకు కాఠిన్యము ప్రదర్శించుట, గురుభక్తి, ధర్మాచరణ. అందరినీ ఆనందపరచటము వీరి లక్షణాలు.

శ్రవణము : అధిపతి విష్ణువు. చేప ఆకారములో 3 చుక్కలు అందరియందు అనుకూల భావనలు కలిగి, భోగప్రీతి. బలిష్టమైన శరీరము. అవసరమైన వారిని ఆదుకునే లక్షణము. బంధుప్రీతి. మాటవిలువ కలిగి వుండటము. ఇచ్చిన మాటలు నిలబెట్టుకొనే లక్షణము. పతి ప్రదేశాలు, విదేశాలలో సంచారము, వివేకము.

ధనిష్ట : అధిపతి అష్టవసువులు 3 చుక్కలు, మద్దెల ఆకారము. సద్గుణాలు. సంపదన, చక్కని ఆకారము. తన కర్తవ్యాన్ని నిర్వహించటము. దానముపై అభిరుచి, కర్తవ్యనిర్వహణలో ఇతరులపై క్రూరంగా మాట్లాడటము, ఉష్ణప్రకృతి, స్థూలశరీరము, క్రొత్త విషయాలపై ఆసక్తి, దానము చేసే స్వభావము. ధైర్యము. స్నేహితుల విషయములో కొన్ని చిక్కులు.

శతభిషము : అధిపతి వరుణుడు. 3 చుక్కలు. 'ఒంటె' ఆకారము. అందరిపై ప్రీతి. విశాల హృదయము. బంధుప్రీతి. శత్రువులను కూడ ఇబ్బందిపెట్టని సౌమ్యత. సత్వగుణము, జ్ఞానమువలన ఆనందము. వ్యవహారములో నైపుణ్యము. సంభాషణా చాతుర్యము. గురుభక్తి. వ్యవసాయప్రీతి. పాపభీతి. స్నేహగుణములు. పుణ్యకార్యములకై ఆసక్తి.

పూర్వాభాద్ర : అజయ్‌కపాత్ అధిపతి. ఖడ్గాకారములో 2 చుక్కలు. జ్ఞానము, వినయము, ఔదార్యము, విశిష్టమైన కార్యములు చేయటము. విష్ణుభక్తి. భోగాలయందు స్త్రీలు, సాహసము, దాతృత్వము. వ్యవహార నైపుణ్యము. వస్తువుల విలువలను గుర్తింగలగటము. అందరిపైనా ఆదరణ చూపటము. మాతృభక్తి.

ఉత్తరాభాద్ర : 'అజర్ బుద్ధీయుడు. అధిపతి. 2 నక్షత్రాలు దండాకారము. ధైర్యము, నీతి, బద్ధకము. ఒక విషయముపై స్థిరముగా వుండకపోవటము. శీఘ్రకోపము, శీఘ్రముగా తగ్గిపోవటము. పైత్య శరీరము. వ్యాపారాదులలో నేర్పు. వ్యవహారములో తెలివితేటలు. మంచి సంపాదన. చెడు స్నేహితుల వలన నష్టపోవటము.

రేవతి : పూషా అనే సూర్యుడు అధిపతి. చేప ఆకారములో 3 చుక్కలు. ఆరోగ్యము, స్థూలశరీరము, తేజస్సు, అందరినీ ఆకట్టుకోవటము, రక్షించుట, భోగప్రీతి, త్వరగా నిర్ణయించే వివేకము. ఆనందముగా వుండే స్వభావము. ఇతరులకి సహాయము చేయటము. దూరప్రదేశాలలో నివసించుట. అన్నదానముపై ఆసక్తి. ధర్మకార్యాచరణ. ఇతరులను సన్మార్గములో పెట్టుటకు కోపము ప్రదర్శన.

Sri Vishnu Nagarjuna Padma Jyotishalaya

శిశు జనన నక్షత్ర పాద దోషములు

నక్షత్రము	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
అశ్వని	తండ్రికి గండం	శుభం	శుభం	శుభం
భరణి	శుభం	శుభం	శుభం	శిశువుకి గండం
కృత్తిక	శుభం	శుభం	శుభం	తల్లికి గండం
రోహిణి	తండ్రికి గండం	మేనమామలకు	గండం	4 పాదములకు
మృగశిర	శుభం	శుభం	శుభం	శుభం
ఆరుద్ర	శుభం	శుభం	శుభం	శుభం
పునర్వసు	శుభం	శుభం	శుభం	శుభం
పుష్యమి	శుభం రా.తల్లికి	ప. తండ్రికి, రా.తల్లికి	పగలు తండ్రికి	శుభం
ఆశ్లేష	శుభం	శిశువుకి గండం	తల్లికి గండం	తండ్రికి గండం
మఖ	తండ్రికి గండం	తండ్రికి గండం	శుభం	శుభం
పుబ్బ	శుభం	శుభం	శుభం	తల్లికి గండం
ఉత్తర	ప.తండ్రికి, రా.తల్లికి	శుభం	శుభం	శుభం
హస్త	శుభం	శుభం	అశుభం	శుభం
చిత్త	తల్లికి గండం	తండ్రికి గండం	శుభం	శుభం
స్వాతి	శుభం	శుభం	శుభం	శుభం
విశాఖ	శుభం	శుభం	శుభం	తల్లికి గండం
అనూరాధ	శుభం	శుభం	శుభం	శుభం
జ్యేష్ఠ	తల్లికి గండం	సోదరులకు మేనమామలకు గండం	శిశువుకి గండం	తండ్రికి గండం
మూల	తండ్రికి గండం	తల్లికి గండం	ధనహాని	శుభం

బాలారిష్ట దోషములు

జనన కాల లగ్నమునకు చంద్రుడు ఎనిమిదింటను, కుజుడు ఏడింటను, రాహువు తొమ్మిదింటను, శని ఒకటింటను, గురుడు మూడింటను, సూర్యుడు ఐదింటను, బుధుడు నాల్గింటను, కేతువు పన్నెండింటను ఉన్న బాలారిష్టము దోషములు ఉండును. శిశువు జన్మలగ్నమునకు 1-5-6-7-8-12 భావములలో పాప గ్రహములు ఉన్నను, లేక పాప గ్రహములతే చూడబడినను మరియు క్షీణ చంద్రుడు 12వ రాశియందుండగా 1-8 భావములలో పాప గ్రహములుండినను బాలారిష్టములు అగును.

బాలారిష్ట దోష భంగము

శిశువు జన్మలగ్నమునకు పై చెప్పిన భావములలో ఆయా గ్రహములుండినను, ఆయా రాశులను బలవంతులగు శుభ గ్రహములు చూచినను, అలాగే కేంద్రములందు అనగా 1-4-7-10 రాశులందు కనీసం ఒక శుభ గ్రహమైనను ఉన్నచో బాలారిష్ట దోషము తొలగి దీర్ఘాయుష్యము కలుగును.

Dr Eduvagganti Padmaja Rani

నక్షత్రము	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
పూర్వాషాఢ	శుభం	శుభం	తండ్రికి గండం	శుభం
ఉత్తరాషాఢ	శుభం	శుభం	శుభం	శుభం
శ్రవణం	శుభం	శుభం	శుభం	శుభం
ధనిష్ఠ	శుభం	శుభం	శుభం	శుభం
శతభిషం	శుభం	శుభం	శుభం	శుభం
పూ.భా	శుభం	శుభం	శుభం	శిశువుకి స్వల్ప దోషం
ఉ.భా.	శుభం	శుభం	శుభం	శుభం
రేవతి	శుభం	శుభం	శుభం	తండ్రికి స్వల్ప దోషం

ప్రక్కన పేర్కొనబడిన చూ,చే,చో,ల మొదలగు అక్షరములు క్రమముగా అశ్విని నక్షత్రమునకు 1,2,3,4 పాదములకు సంబంధించిన నామ ప్రథమ అక్షరములని తెలిసికొనవలెను. ఉదా॥ చెన్నయ్య అనే పేరుకు అశ్విని 2వ పాదము అగును. ఇట్లే అన్ని పేర్లకు తెలిసికొనవలెను. బ్రహ్మయామిళములో కొన్ని నక్షత్రములకు నామములు చెప్పబడినవి. ఆర్ద్ర 3-జ్ఞానేశ్వర, పునర్వసు 1 - క్షేమ, ఉత్తర 3 -ఫణి, హస్త 2 - క్షేత్రపాల, చిత్త 4 - శ్రీధర, స్వాతి 1 - కృష్ణ, స్వాతి 3 - ద్రౌపది, మూల 3 - భీమ, పూర్వాషాఢ 3 - భైరవ. నామరాశి గృహారంభ ప్రవేశములకును, వ్యాపారమునకును, మంత్రదీక్షకును, పునర్వివాహమునకును ఉపయోగించవచ్చును.

నిర్గమం - ప్రస్థానం

మంచి ముహూర్తములో వెళ్ళే అవకాశం లేనపుడు ముందుగా తనకు ఇష్టమైన వస్తువు, స్వర్ణం (ధనం), ధాన్యం, వస్త్రం మిత్రుని ఇంట మంచి ముహూర్తంలో ఉంచాలి. ప్రయాణ సమయం వరకు ఆ ఇల్లు దాటి ముందుకు వెళ్ళరాదు. నిర్గమం (3 రోజులు ప్రభావం కలిగి వుంటుందని కొందరు) 5 రోజులు ప్రపభావం కలిగి ఉంటుంది. నిర్గమం వలన ఆ ముహూర్త ప్రభావము సగమే ఉంటుంది. మరో గృహంలో పెట్టమని గర్గుడు, గ్రామ పొలిమేర దాటి ఉంటుంది. నిర్గమం పెట్టాలని భృగువు, బాణం వెళ్ళేంత దూరం దాటి నిర్గమం పెట్టాలని భరద్వాజుడు, నగరం బైట పెట్టాలి అని వసిష్ఠుడు చెప్పినారు. నిర్గమ ప్రభావం సగమే కాబట్టి మహాదోషాలు (నైధనతో మొ॥) ఉన్న రోజున (గతములో మంచి సమయములో నిర్గమం పెట్టుకున్న) ప్రయాణం చేయరాదు. (ధర్మసింధువు 389 పే. ప్రయాణ ప్రకరణం)

నామ నక్షత్ర పట్టిక

అశ్వని	చూ	చే	చో	ల
భరణి	లీ	లూ	ల	లో
కృత్తిక	అ	ఈ	ఊ	ఏ
రోహిణి	ఓ	వా	వీ	వూ
మృగశిర	వే	వో	క	కి
ఆరుద్ర	కూ	కం	ఙ్ఞ	ఛా
పునర్వసు	కే	కో	హా	హీ
పుష్యమి	హు	హే	హో	డా
ఆశ్లేష	డీ	డూ	డే	డో
మఖ	మా	మి	మూ	మే
పుబ్బ	మో	టా	టీ	టు
ఉత్తర	టే	టో	పా	పీ
హస్త	పూ	షం	ణ	ఠ
చిత్త	పే	పో	రా	రి
స్వాతి	రూ	రె	రో	తా
విశాఖ	తీ	తూ	తే	తో
అనూరాధ	నా	నీ	నూ	నె
జ్యేష్ఠ	నో	యా	యీ	యూ
మూల	యే	యో	భా	భీ
పూ.షాఢ	భూ	ధా	ఫా	డా
ఉ.షాఢ	బే	బో	జా	జి
శ్రవణం	జీ	జే	జో	ఖా
ధనిష్ఠ	గా	గీ	గూ	గే
శతభిషం	గో	సా	సీ	సు
పూ.భాద్ర	సే	సో	దా	ది
ఉ.భాద్ర	దు	శ్యం	ఝా	ధా
రేవతి	దే	దో	చా	చి

తారాబల విశ్లేషణ చక్రము

	జన్మ 1	సంపత్ 2	విపత్ 3	క్షేమ 4	ప్రత్యక్ 5	సాధన 6	నైధన 7	మిత్ర 8	పరము 9
కేతు	అశ్విని మఘ మూల	భరణి పూ.ఫ. పూ.షా.	కృత్తిక ఉ.ఫ. ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగ చిత్త ధనిష్ట	ఆర్ద్ర స్వాతి శతభి	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి
శుక్ర	భరణి పూ.ఫ. పూషా	కృత్తిక ఉత్త ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగ చిత్త ధనిష్ట	ఆర్ద్ర స్వాతి శతభి	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని
రవి	కృత్తిక ఉ.ఫ. ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగ చిత్త ధనిష్ట	ఆర్ద్ర స్వాతి శతభి	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని	పుబ్బా పూ.షా భరణి
చంద్ర	రోహిణి హస్త శ్రవణం	మృగ చిత్త ధనిష్ట	ఆర్ద్ర స్వాతి శతభి	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని	పుబ్బా పూ.షా భరణి	ఉత్తర ఉ.షా కృత్తిక
కుజ	మృగ చిత్త ధనిష్ట	ఆర్ద్ర స్వాతి శతభి	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని	పుబ్బా పూ.షా భరణి	ఉత్తర ఉ.షా కృత్తిక	హస్త శ్రవ రోహిణి
శని	ఆర్ద్ర స్వాతి శత	పున విశాఖ పూ.భా.	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని	పుబ్బా పూ.షా భరణి	ఉత్తర ఉ.షా కృత్తిక	హస్త శ్రవ రోహిణి	చిత్త ధని మృగ
బుధ	పున విశా పూభా	పుష్యమి అనూ ఉ.భా.	ఆశ్లేష జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్విని	పుబ్బా పూ.షా భరణి	ఉత్తర ఉ.షా కృత్తిక	హస్త శ్రవ రోహిణి	చిత్త ధని మృగ	స్వాతి శత ఆర్ద్ర
కేతు	పుష్య అనూ ఉ.భా.	ఆశ్రే జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్వని	పుబ్బా పూ.షా. భరణి	ఉత్త ఉ.షా. కృత్తిక	హస్త శ్రవ రోహిణి	చిత్త ధని మృగ	స్వాతి శత ఆర్ద్ర	విశా పూ.భా. పున
భుక్త	ఆశ్లే జ్యేష్ట రేవతి	మఖ మూల అశ్వని	పుబ్బా పూ.షా. భరణి	ఉత్త ఉ.షా. కృత్తిక	హస్త శ్రవణ రోహిణి	చిత్త ధనిష్ట మృగ	స్వాతి శతభిషం ఆర్ద్ర	విశాఖ పూ.భాద్ర పున	అనూ ఉ.భాద్ర పుష్యమి

తారాబలము

జన్మ నక్షత్రము నుండి నిత్య నక్షత్రము వరకు గణన చేసి 9 చే భాగించగా శేషము 1. జన్మతార, 2. సంపత్తార, 3. విపత్తార, 4. క్షేమతార, 5. ప్రత్యక్తార, 6. సాధనతార, 7. నైధనతార, 8. మిత్రతార, 9. పరమ మిత్రతార అగును. 2,4,6,8,9 తారలు శుభప్రదములు. 1,3,5,7 తారలు అశుభ ప్రదములు. జన్మతార యందు 3వ పాదము, విపత్తారయందు 1వ పాదము, ప్రత్యక్తారయందు 4వ పాదము నైధన తారయందు 2వ పాదము అశుభకరములు. కావున ఈ పాదములను కాక మిగిలిన వాటిని దానపూర్వకముగ గ్రహించవచ్చును.

జన్మతారకు తోటకూర, విపత్తారకు బెల్లము, ప్రత్యక్తారకు లవణము, నైధన తారకు నువ్వులతో గూడిన సువర్ణమును దానము చేసిన నిషిద్ధ వ్యతిరిక్త పాదములు శుభకరములగును. జన్మతార ప్రథమ నవకమందును, విపత్తార ద్వితీయ నవకమందును, ప్రత్యక్తార తృతీయ నవకమందును, నైధన తార 3 నవకములందుని నిషిద్ధమని మఱియొక మతము.

Dr. Pulipaka Hanumad Ra Ranjani

తారా ఫలితములు

1. జన్మతార : శరీరపీడ, కార్యభంగం, చికాకులు, అధికశ్రమ, ఆటంకాలు.

2. సంపత్తార : ఆర్థిక లాభం, బాకీల వసూలు, ఋణ సౌకర్యం, బ్యాంకు వ్యవహారాలు, కొనుగోళ్ళు, వ్యాపార వ్యవహార లాభం, వస్తుప్రాప్తి సౌఖ్యం, మానసిక వికాసం, ప్రయోజనములు.

3. విపత్తార : అపాయం, గాయాలు, శ్రమ, నిర్భంధం, అనారోగ్యం, ఆందోళన, భయం, నష్టం, అవమానం, చిక్కులు, కష్టాలు, ప్రమాదాలు.

4. క్షేమతార : ఆరోగ్యం, సౌకర్యం, రక్షణ, భద్రత, ప్రయాణం, కష్టవిముక్తి, కార్యలాభం, ఆప్తుల సహకారం, శుభకార్యం, నూతన కార్యారంభం.

5. ప్రత్యక్ తార : ఆశాభంగం, బాధ, దుఃఖం, నిరాశ, కార్యభంగం, ఆటంకాలు, ఓటమి, అవమానం, నష్టం, కష్టం, మనస్తాపం.

6. సాధన తార : కార్యసాధన, ఆశయసిద్ధి, ఇష్ట వస్తు ప్రాప్తి, ద్రవ్యలాభం, గుర్తింపు, రాణింపు, శ్రమకు ప్రతిఫలం.

7. నైధన తార : విరోధం, కయ్యం, వివాదాలు, పోటీలు, శత్రుభయం, ఒత్తిడి, వ్యతిరేకత, అవమానం, పరాజయం, పెద్దల విముఖత, వంచన, శోకం, ప్రమాదాలు.

8, 9 మిత్ర పరమ మిత్ర తారలు : మిత్రలాభం, మిత్ర సహకారం, పెద్దల సహకారం, శుభకార్యం, విందు వినోదాలు, వ్యక్తిత్వ వికాసం, సమర్థతకు రాణింపు, అనుకూల వ్యవహారాలు, పలుకుబడి, సంతోషం, సదుపాయాలు కార్యసిద్ధి, లాభం.

జన్మతారయందు 7 ఘడియలు విపత్తారయందు 3 ఘడియలు, ప్రత్యక్, నైధన తారలయందు 8 ఘడియలు విడువవలెనని కొందరి మతము. చంద్రుడు జన్మ, పరమ మిత్ర తారలందు గాక విపత్తార, ప్రత్యక్తార, ఉచ్ఛ, స్వక్షేత్రములందున్న సర్వ కర్మలయందు శుభప్రదుడని కొందరి అభిప్రాయము.

చంద్రబలము : జన్మరాశి నుండి చంద్రుడున్న రాశి వరకు గణన చేయగా 1,3,6,7,10,11 రాశులయందు చంద్రుడున్న ధనలాభము, కార్యసిద్ధి, శుభమును ఇచ్చును. మిగిలిన రాశులయందు కార్యవిఘ్నము కలిగించును. శుక్లపక్షమున 2,5,9 రాశులయందును, కృష్ణపక్షమున 4,8,12 రాశులయందును నున్న చంద్రుడు తల్లి కుమారుని రక్షించునట్లు రక్షించునని కొందరు గ్రంథకర్తల అభిప్రాయము. శుక్లపక్షమున చంద్రబలమును, కృష్ణపక్షమున తారా బలమును ముఖ్యముగా చూడవలెనని కొందరి అభిప్రాయము.

Dr. Faculty Part 1 Rajaraj Kumar

వివాహ పొంతన

ప్రపంచదేశాలన్నింటా వివాహవ్యవస్థ నానాటికీ ఆనందానికి దూరంగా నడుస్తున్నది. భారతదేశములో పొంతనాలు చూసుకోవడము వలన వివాహానికి శుభముహూర్తాన్ని నిర్ణయించుకోవడము వలన ఎక్కువ శాతము దంపతులు కలసి వుంటున్నారని అందరూ గుర్తిస్తున్నారు. విశేషించి భారతీయ జ్యోతిష్కులెవరైనా విదేశాలలో పర్యటించిన సందర్భాలలో అక్కడివారు భారతదేశములో మంచి ముహూర్తాలు పెడతారుట, జాతకాలు సరిపోతున్నాయా? లేదా? చూస్తారుట అలా మాకు కూడా చూసి దంపతులు జీవితాంతము కలసి వుండేలా చేయమని కోరుతూ వుండేవారు ఎక్కువమంది కనిపిస్తారు. అందువలన ఈవిధముగా సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉన్నది.

సామాన్యంగా ప్రాచీన గ్రంథాలలో పొంతనాలు (మేలాపనము) చేసేటపుడు స్త్రీ, పురుషుల జన్మనక్షత్రాలకి పొంతనాలు చూడటము జరుగుతుంది. ప్రాచీన సమయములో భావములలో కొంత తేడా వచ్చినా సర్దుకుపోయే లక్షణము మెండుగా వుండేది. పాశ్చాత్య ప్రభావానికి లోనయి వర్తమానములో చిన్న చిన్న అనైక్యతలను కూడా భూతద్దంలో చూసి దంపతులు చిక్కులు తెచ్చుకోవటం జరుగుతుంది. ముఖ్యంగా అశాంతిని పెంచుకుంటున్నారు. ఆ అసంతృప్తి దంపతులను దూరము చేస్తున్నది. శారీరక ఐక్యత, లగ్న నక్షత్రములాధారముగా, మానసిక ఐక్యత, చంద్రుని నక్షత్రలాధారముగాను, మనము కోరకుండానే ఎదుటివ్యక్తిలో అనుకూల భావనలు సూర్యుని నక్షత్రము ఆధారముగాను పొంతనాలు చూసుకోవటము వర్తమానకాలములో నిత్యావసరము. అలాంటి వివాహము చేయుటకు చేయటమువలన ఆ దంపతులు సమాజానికి ఉత్తమ పౌరుల్ని అందించగలుగుతారు. ఆ ఉద్దేశ్యముతోనే వివాహ పొంతనను ప్రత్యేకించి విశదముగా అందించటము జరిగినది.

వివాహ పొంతన - వివరణ

నక్షత్ర పొంతనలు - ప్రత్యేక నియమాలు

జన్మ నక్షత్రము తెలియనివారికి నామ నక్షత్రము ప్రధానమయినది. మరికొన్ని విషయములకు నామ నక్షత్రములను బట్టియే ఆలోచించి చెప్పవలయును. ఈ వివాహ పొంతనములు వధూవరుల జన్మ నక్షత్రములతో చూడవలయును. లేనియెడల నామ నక్షత్రములతో చూడవచ్చును. ఒకరికి జన్మ నక్షత్రము - మరియొకరికి నామ నక్షత్రము ప్రకారము చూడరాదు. ఇరువురికి నామ నక్షత్రములే చూడవలయును.

కూటాలు	గుణాలు	కూటాలు	గుణాలు
వర్ణకూటమి	1	గుణకూటం	6
వశ్యకూటమి	2	రాశికూటం	7
తారాకూటం	3	నాడీకూటం	8
యోనికూటం	4	మొత్తం	36 గుణాలు వీనిలో
గ్రహమైత్రి	5		

18 దాటితే శుభప్రదం అనేది సామాన్య వచనం గుణాలు తక్కువ వచ్చినా సప్తమ, అష్టమ, చతుర్థభావాలు సంపూర్ణ శుభత్వం ఉంటే వివాహం చేయవచ్చు అని అనుభవజ్ఞుల భావన. వధూవరులకు మేలాపకం జన్మనక్షత్రాల గురించి పరిశీలించాలి. జన్మనక్షత్రాలు తెలియనపుడు నామనక్షత్రాలకు మేలాపకం పరిశీలించాలి. జన్మనక్షత్రం జన్మనక్షత్రంతోనే పరిశీలించాలి. నామనక్షత్రం నామనక్షత్రంతోనే పరిశీలించాలి.

ఒకరి జన్మనక్షత్రం తెలిసినా ఇరువురికీ నామనక్షత్రంతోనే పొంతనలు

Digitized by Padma Ji Rao

పరిశీలించాలి. లగ్నబలం, చంద్రబలం మాత్రం తెలిసిన, జన్మనక్షత్రానికి పరిశీలించాలి.

జన్మనక్షత్రం తెలియనపుడు నామనక్షత్రంతోనే పొంతనలు గోచార గురుబలాదులు పరిశీలించాలి. ఒకరి జన్మనక్షత్రం తెలిసినపుడు తెలిసిన జన్మనక్షత్రానికి గోచార గురుబలాదులు చూడాలి. నామనక్షత్రాలకు మేళనాదులు చూడాలి.

ఒక వ్యక్తి పలుపేర్లుంటే చివర ఉన్న పేరు స్వీకరించాలి. పేరులో మొదట అక్షరం సంయుక్తాక్షరం అయితే దానిలో రెండవ అక్షరం స్వీకరించాలి. ఉదా: శ్రీరామ్‌లో రీకారం.

ద్వంద్వాక్షరంతు యత్రోక్తం ప్రథమాక్షర వర్జితమ్ ।
ద్వందనామ ఇతిప్రోక్తం ద్వితీయం నామ సంగ్రహః ॥

తా॥ నామాదియందు ద్వంద్వాక్షరము (రెండు అక్షరములు గూడినది) వచ్చిన యెడల ప్రథమాక్షరమును విడిచి (ద్వంద్వాక్షరమును విడిచి), ద్వితీయ వర్ణమునే గ్రహించవలయును. (లఘు బ్రహ్మయామిళము పే.నెం. 18)

రాశికూటం అనుకూలంగా ఉండి 16 గుణాలు వస్తే గణననింధ్యం 20 గుణాలు వస్తే మధ్యమం, 30 గుణాలు వస్తే ఉత్తమం, 30 నుండి 36 వరకు గుణాలు వస్తే ఉత్తమోత్తమం. రాశికూటం అనుకూలం కానపుడు 20 గుణాలు వస్తే నింద్యం. 25 గుణాలు వస్తే మధ్యమం. 30 గుణాలు వస్తే శ్రేష్ఠం అని ఒక శ్లోకం కనిపిస్తుంది.

మీన, వృశ్చిక, కర్కాటక	బ్రాహ్మణులు
మేష, సింహ, ధనుస్సులు	క్షత్రియులు
వృషభ, కన్య, మకరాలు	వైశ్యులు
మిథున, తుల, కుంభాలు	శూద్రులు

స్త్రీరాశి జాతిపురుష రాశి జాతితో సమానంగాని పురుషజాతికంటే స్త్రీజాతి తక్కువగా గాని అయితే 1 గుణం వస్తుంది. స్త్రీ జాతి కంటే పురుషజాతి తక్కువయితే గుణం రాదు.

ఏకోగుణః సదృగ్వర్ణేతథా వర్ణోత్తమేవరే ।
హీనవర్ణే వరే శూన్యం కేప్యాహుః సదృశేదళం ॥

ఈ వచనం ప్రకారం వరుడు ఉత్తమ వర్ణుడైనా, సమాన వర్ణుడైనా ఒక గుణం, స్త్రీకంటే తక్కువ వర్ణం కలవాడయితే శూన్యం. కొందరి మతంలో ఇరువురు ఒకే వర్ణం వారయతే 1/2 గుణం వస్తుంది.

మీన, కర్కాటక, వృశ్చికాలు	బ్రాహ్మణులని
సింహ, తు, ధనుస్సులు	క్షత్రియులని
కుంభ, మిథున, మేషాలు	వైశ్యులని
మకర, వృషభ, కన్యలు	శూద్రులనే మతాంతరం కనిపిస్తుంది.

హిత్వామృగేంద్రం నరరాశి వశ్యాః సర్వే తథైషాం జలజాస్తు భక్ష్యాః ।
సర్వేపి సింహ స్వవశేవినాలింజ్జేయం నరాణాం వ్యవహారతశ్చత్ ॥

మిథున, కన్యా, తులలు నరరాశులు. వీటికి సింహం తప్ప తక్కినవన్నీ వశ్యములే. జలరాశులు (మీనం, కర్కాటకం) భక్ష్యాలు. సింహమునకు వృశ్చికము తప్ప తక్కినవన్నీ వశ్యాలే తక్కిన అంశాలు లోకవ్యవహారాన్నిబట్టి గ్రహించాలి.

వైరే భక్ష్యే గుణాభావో ద్వయోః సఖ్యే గుణద్వయం ।
వశ్య వైరే గుణస్వైకో వశ్య భక్ష్యే గుణాధికః ॥

సఖ్యం, వైరం, భక్ష్యం అని వశ్యకూటం. 3 విధాలు. వైరం ఉన్నా భక్ష్యం అయినా శూన్యం. రెండింటికి స్నేహం ఉంటే 2 గుణాలు. ఒకరికొకరు వశ్యమై ఒకరికి వైరం ఉంటే 1 గుణం. వశ్యం ఒకరు భక్ష్యం ఒకరు అయితే 11/2 గుణాలు.

"కన్యర్ క్షాద్వర భంయావత్ కన్యాభం వరభాదపి ।
గుణయేన్న వహృచ్ఛేత్రీష్ట్రద్రిభయసత్స్మృతం ॥

కన్య నక్షత్రమునుండి వరుని నక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 3,5,7 తారలు శుభప్రదమైనవికావు.

ఏకతోలభ్యతే తారా శుభా చైవా శుభోన్యతః ।
తదా సార్థో గుణశ్చైవ తారా శుద్ధ్యా మిదస్త్రయః ।
ఉభయోర్న శుభతారా తదా శూన్యం సమాదిశేత్ ॥

ఒకరినుండి శుభతారా మరొకరికి అశుభతార అయితే 1 1/2 గుణాలు. రెండు శుభతారలైతే 3 గుణాలు వస్తాయి. రెండు అశుభతారలైతే శూన్యం వస్తుంది. జన్మతార కూడా దోషప్రదమే అనే నారద వచనాన్ని అనుసరించి చూస్తేనే శూన్యం వస్తుంది.

నక్షత్రాలు	యోని	నక్షత్రాలు	యోని
అశ్విని, శతభిషం	గుఱ్ఱం	రోహిణి, మృగశిర	సర్పం
స్వాతి, హస్త	మహిషం	జ్యేష్ఠా, అనూరాధ	లేడి
ధనిష్ఠ, పూ.భాద్ర	సింహం	మూల, ఆర్ద్ర	కుక్క
భరణి, రేవతి	ఏనుగు	పునర్వసు, ఆశ్లేష	పిల్లి
పుష్యమి, కృత్తిక	మేక	మఘ, పుబ్బ	ఎలుక
శ్రవణం, పూ.షాఢ	వానరం	విశాఖ, చిత్త	పులి
ఉ.షాఢ, అభిజిత్	ముంగిస	ఉత్తర, ఉ.భాద్ర	గోవు

ఏకయోనిషు సంపత్యై దంపత్యోఃసంగమస్సదా ।
భిన్నయోనిషు మధ్యా స్యాత్ అరిభావోన చేత్తయోః ॥
యోనేరభావోనోద్వాహః నతుకార్యో వియోగదః ।
రాశిర్వశ్యం చ యద్యస్తి కార యేన్నతు దోషభాక్ ॥

ఒకే యోని అయితే సంపద భిన్న యోనులైతే శత్రుత్వం లేకుంటే మధ్యమం రాశికూటం వశ్యకూటం అనుకూలమైతే యోనికూటం కుదరకున్న దోషంకాదు.

అష్టా వింశతి తారాణాంయోన యస్తు చతుర్దశ ।
అత్ర జ్ఞేయం మహావైరం వైరం చైవ స్వభావతం ॥
మిత్రం చైవాతి మైత్రం చ వివామేనర యోషితోః ।
మహావైరే చ వైరే చ స్వభావే చ యథాక్రమం ।
మైత్రే చైవాతి మైత్రే చఖేందుద్విత్రి చతుర్గుణాః ॥

అభిజిత్తుతో కలిపి 28 నక్షత్రాలు. 14 యోనులు వాటిలో మహావైరం. వైరం ఉదాసీనత మైత్రి అతిమైత్రి అనే భేదాలున్నాయి. మహావైరానికి శూన్యం వైరానికి 1 గుణం ఉదాసీనతకు 2 గుణాలు. మైత్రికి 3 గుణాలు, అతిమైత్రికి 4 గుణాలు, కుక్కలు-లేళ్ళు, పాము-ముంగిస, సింహం-ఏనుగు, గుఱ్ఱం-దున్నపోతు, ఆవు-పులి, పిల్లి-ఎలుక మహావైరం కలిగినవి.

Padmaja Vani Eduuprapancha

గ్రహం	మిత్రులు	శత్రువులు	సములు
రవి	చంద్ర,కుజ,గురు	శని,శుక్ర	బుధ
చంద్ర	రవి,బుధ	లేరు	కుజ,గురు,శుక్ర,శని
కుజ	రవి,చంద్ర,గురు	బుధ	శుక్ర,శని
బుధ	రవి,శుక్ర	చంద్ర	కుజ,గురు,శని
గురు	రవి,కుజ,చంద్ర	బుధ,శుక్ర	శని
శుక్ర	బుధ,శని	రవి,చంద్ర	కుజ,గురు
శని	బుధ,శుక్ర	రవి,చంద్ర,కుజ	గురు

వధూవరుల రాశులకు అన్యోన్యమైత్రి ఉత్తమం, సమమైత్రి మధ్యమం. పరస్పర సమత్వం కనిష్ఠం. పరస్పర శత్రుత్వం మృతిప్రదం. శత్రుత్వం కలహప్రదం. సమశత్రుత్వం విరహప్రదం.

దేవగణం ఒకరు, మనుష్యగణం ఒకరు అయితే మధ్యమ ప్రీతి, రాక్షస, మనుష్య గణాలైనపుడు మృత్యువు.

వధూవరుల గుణాలు రెండు ఒకటయితే 6 గుణాలు దేవగణం, మనుష్యగణం అయినపుడు 5 గుణాలు దేవ, రాక్షసులైనపుడు నరరాక్షసులు అయినపుడు (స్త్రీ నక్షత్రం, రాక్షస గణం కావాలి) శూన్యం స్త్రీ దేవ గణమై పురుషుడు రాక్షస గణమైతే 2 గుణాలు. పురుషుడు రాక్షసగణమై స్త్రీ, మనుష్య గణమైతే 1 గుణం.

కన్యావరులు జన్మరాశులు ఒకదానికొకటి 6-8 అయితే మృత్యువు 5-9 అయితే సంతానహాని 2-12 అయితే నిర్దనత్వం.

మేష, వృశ్చికాలు, వృషభ, తులలు, కర్కాటక, ధనుస్సులు, మీన, సింహాలు, మకర, మిథునాలు, కన్యాకుంభాలు మిత్రషష్టాష్టకాలు.

మీనాదిగా ద్విర్ద్వాదశాలు శుభప్రదాలు.

మేషాదిగా ద్విర్ద్వాదశాలు నిర్ధనత్వప్రదాలు.

రాశ్యధిపతులు వైరులైనా సంశాధిపతులు బలం కలిగి వారిరువురికి మైత్రి ఉంటే వివాహం చేయవచ్చును.

గ్రహమైత్రి 7 విధాలు, గుణాలు 5.

వధూవరుల రాశులకు రెండింటికి ఒకే గ్రహం అధిపతి అయితే ఏకాధిపత్యం సంభవిస్తుంది. ఏకాధిపత్యం ఉన్నా రాశినాథులు పరస్పర మిత్రులైనా 5 గుణాలు. సమమైత్రి ఉంటే (ఒకరికొకరు మిత్రులు. వారికి వీరు సములు) 4 గుణాలు పరస్పరం సములైతే 3 గుణాలు. మిత్రవైరంలో 1 గుణం సమవైరంలో 1/2 గుణం పరస్పర శత్రుత్వం ఉన్నప్పుడు శూన్యం క్రూరగ్రహానికి చెందిన రాశి అయినా సమమిత్రాదులలో పైన చెప్పిన గుణాలనే స్వీకరించాలి.

మఘ, ఆశ్లేష, ధనిష్ఠ, జ్యేష్ఠ, మూల, శతభిషం, కృత్తిక, చిత్త, విశాఖ, రాక్షసగణం. పుబ్బ, పూ.షాఢ, పూ.భాద్ర, ఉత్తర, ఉ.షాఢ, ఉ.భాద్ర, రోహిణి, భరణి, ఆర్ద్ర మనుష్యగణం. అనూరాధ, పునర్వసు, మృగశిర, శ్రవణం, రేవతి, స్వాతి, అశ్విని, హస్త, పుష్యమి దేవగణం, వధూవరుల నక్షత్రాలు రెండూ ఒకే గణానికి చెందినప్పుడు మైత్రి.

శుభద్విర్ద్వాదశాలు :

మీన,మేషాలు	–	ఆయుఃప్రదాలు
వృషభ, మిథునాలు	–	సుతభోగప్రదాలు
కర్కాటక, సింహాలు	–	పుత్రార్థ సంపత్ప్రదాలు
కన్యా,తులలు	–	పతిసౌఖ్యం
వృశ్చిక, ధనుస్సులు	–	సౌభాగ్యం
మకర, కుంభాలు	–	ధనధాన్య సంపద

© Bhuvanavijaya Peetham

అశుభద్విర్ద్వాదశాలు :

మేష, వృషభాలు	–	వైధవ్యం
మిథున, కర్కాటకాలు	–	మృత్యువు
సింహ, కన్యలు	–	వధ
తుల, వృశ్చికాలు	–	బంధనం
కుంభ, మీనాలు	–	అతిదుఃఖం

ప్రీతిపదష్టకం

మేషం వృశ్చికం	మిథునం మకరం	సింహం మీనం	ధనుస్సు కర్కాటకం	కుంభం కన్య

మృత్యువు పదష్టకం

మేషం కన్య	మిథునం వృశ్చికం	సింహం మకరం	తుల మీనం	ధనుస్సు వృషభం	కుంభం కర్కాటక

శుభద్విర్ద్వాదశం

మీనం మేషం	వృషభం మిథునం	కర్కాటక సింహం	కన్య తుల	వృశ్చిక ధనుస్సు	మకరం కుంభం

అశుభద్విర్ద్వాదశం

మేషం సింహం	మిథునం కర్కాటక	సింహం కన్య	తుల వృశ్చికం	ధనుస్సు మేషం	కుంభం మీనం

శుభనవపంచమం

మేషం సింహం	వృషభ కన్య	మిథున తుల	సింహ ధనుస్సు	తుల కుంభం	వృశ్చిక మీన	ధనుస్సు మేషం	మకర వృషభం

అశుభనవపంచమం

కర్కాటక వృశ్చికం	కన్య మకరం	కుంభం మిథునం	మీనం కర్కాటకం

పురుషరాశి నుండి పంచమరాశి స్త్రీ రాశి అయినపుడు సంతాననష్టం. పురుష రాశినుండి నవమరాశి స్త్రీరాశి అయినపుడు సంతానసౌఖ్యం. భర్తకు వల్లభద్విర్ద్వాదశంలో పురుషరాశినుండి స్త్రీరాశి ద్వితీయం అయితే ధననష్టం, పురుషరాశినుండి వ్యయరాశి స్త్రీ రాశి అయితే ధనవతి పతి వల్లభ అవుతుంది. మకర, కర్కాటకాలు, కుంభ సింహాలు అయిన సమసప్తకాలు, వైరప్రదాలు.

యోగకేసప్తకీ మేషతులే యుగ్మహయోతధా ।
సింహఘటౌ సదావర్జ్యౌ మృతింతత్రా బ్రవీచ్ఛివః ॥

మేషతులలు, మిథునధనుస్సులు, సింహకుంభాలు కూడ ఈ శ్లోకంలో నిషేధించారు. తులా మకరాలు, వృషభ సింహాలు, మేష వృశ్చికాలు, మిథున మీనలు, కన్యా ధనుస్సులు, కుంభ వృశ్చికాలు అయిన దశమచతుర్దాలు, దౌర్భాగ్యాన్ని ఇస్తాయి.

"మేషోమృగేణాధవృషేణ సింహోఘటేనకీటో మిథునేనమీన" అనే పాఠం ఉండాలని కొందరు భావిస్తున్నారు. దీనినిబట్టి మేష మకరాలు, వృషభ సింహాలు, కుంభ వృశ్చికాలు, మిథున, మీనలు దోషప్రదాలౌతాయి.

"ఏకరాశౌ మహాప్రీతిశ్చతుర్థదశమేసుఖం తృతీయైకాదశేవిత్తం సుప్రజాః సమసప్తకే"

ఏకరాశి	**–**	**ప్రీతి**
చతుర్థదశమాలు	–	సుఖం
తృతీయైకాదశాలు	–	ధనం
సమసప్తకం	–	సత్సంతానం

Dr. Eduguri Sri Lakshmi Rani

సౌభాగ్య, పుత్ర, ధనలాభ, కృదేకరాశౌ
ప్రీత్యర్థ భోగ సుఖదః సమసప్తకేషు
త్ర్యాయే చతుర్దశ మేపిచరాశి కూటే
ప్రీత్యర్థ సౌఖ్యకుల వృద్ధికరో వివాహః
త్ర్యాయ చతుర్థాంబర మేకరాశి
సద్రాశి కూటం సమసప్తకంయత్
తత్ప్రీతిపుత్రార్థకరం విలోక్యం న కించి దత్రేతి వదంతి కేచిత్ ।

ఏకరాశి – సౌభాగ్యం, పుత్ర, ధనలాభాలు
సమసప్తకం – ప్రీతి, ధన, భోగ, సుఖాలు
తృతీయ లాభాలు – ప్రీతి, ధనం, సౌఖ్యం, కులవృద్ధి
చతుర్థదశమాలు – ప్రీతి, ధనం, సౌఖ్యం, కులవృద్ధి

నాడీకూటం :

జ్యేష్ఠ, మూల, ఉత్తర, హస్త, ఆర్ద్ర, పునర్వసు, శతభిషం, పూ.భాద్ర, అశ్విని, ఆదినాడీ, పుష్యమి, మృగశిర, చిత్త, అనూరాధ, భరణి, ధనిష్ఠ, పూ.షాఢ, పుబ్బ, ఉ.భాద్ర, మధ్యమనాడి, స్వాతి, విశాఖ, కృత్తిక, రోహిణి, ఆశ్లేష, మఘ, ఉ.షాఢ, శ్రవణం, రేవతి, అంత్యనాడి, వధూవరులకు ఒకేనాడిలోని నక్షత్రాలు ఉన్నపుడు వివాహానికి అనుకూలం కాదు.

నాడీకూటం తక్కిన కూటాలకు శిరోమణి వంటిది. బ్రహ్మ దీనిని కన్యక మెడలోని మంగళసూత్రంలా ఏర్పరచినాడు. ఆది నాడి వధూవరులకు ఏకనాడి అయితే వియోగం, మధ్యమనాడి ఏకనాడి అయితే ఇరువురికి నాశం. అంత్యనాడి ఏకనాడి అయితే వైధవ్యం.

సదానాశ యత్యేకనాడీ సమాజోభకూటాదికాన్‌సప్తభేదాన్ ప్రశస్తాన్ నాడీకూటం సరిగా లేకుంటే మిగిలిన ఏడుకూటాల గుణాల్ని కూడా నాశనం చేస్తుంది.

గ్రహమైత్రిగాని ఏకాధిపత్యంగాని ఉండి వశ్యకూటం బాగుండి తారాశుద్ధి ఉండి ఏకనాడి కాకుంటే షష్టాష్టకమైనా దోషం ఉండదు.

3వ పాదంతో 2వ పాదం వేధ ఏర్పడుతుంది.

దోషాపనుత్త యేనాద్యా మృత్యుంజయజపాదికం
విధాయ బ్రహ్మణాంశ్చైవ తర్పమేత్కాంచ నాదినా ॥
హిరణ్మయీం దక్షిణాం చ దద్యాద్వర్ణాది కూటకే ।
గావోన్నం వసనం హేమ సర్వదోషాపహరకం ॥

తప్పనిసరి అయితే నాడీదోష పరిహారానికి మృత్యుంజయ జపం, సువర్ణదానం చేయాలి. జపానికి స్వర్ణదక్షిణ ఇవ్వాలి. వర్ణాదికూటాల దోషపరిహారానికి గోదానం, అన్నదానం, వస్త్రదానం, సువర్ణదానం చేస్తే ఆయా దోషాలు నివారించబడతాయి.

ద్వ్యర్కే తామ్ర సువర్ణమష్టరిపుకే గోయుగ్మమర్థాంకకే ।
రౌప్యం కాంశ్యమథైకనాడీయుజి గో స్వర్ణాది దత్వోద్వహేత్ ॥
తామ్రం హేమ ధనవ్యయేద్విజభుజిః స్వర్ణం చ నాడీయుజే ।
రజతయుక్ కాంస్యం శరాంకే వృషం గాంద ద్యాచ్చ షడష్టకే ॥

దోషపరిహారదానాలు :

ద్విర్ద్వాదశం – రాగి, సువర్ణం
షష్టాష్టకం – గోయుగ్మం (ఆవులజంట)
నవపంచమం – వెండి, కంచు
ఏకనాడి – గోవు, స్వర్ణం

5-2-9 ఏక నక్షత్రాలు : రోహిణి,ఆర్ద్ర, మఘ, హస్త, విశాఖ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు పాదభేదం ఉన్నపుడు వధూవరులకు ఒకే నక్షత్రమైనా వివాహం చేయవచ్చు.

అశ్విని, కృత్తిక, మృగశిర, పునర్వసు, పుష్యమి, పుబ్బ, ఉత్తర, చిత్త, అనూరాధ, పూ.షాఢ, ఉ.షాఢ నక్షత్రాలు పాదభేదం ఉన్నపుడు వధూవరులకు ఒకే నక్షత్రమైనా వివాహం చేయడం మధ్యమం.

భరణి, ఆశ్లేష, స్వాతి, జ్యేష్ఠ, మూల, ధనిష్ట, శతభిషం, పూ.భాద్ర నక్షత్రాలు వధూవరులకు ఒకే నక్షత్రమైనపుడు వివాహం నింద్యం.

Pandit Indukuri Sastri

వివాహ పొంతన – రాశికూటాది చక్రము

నక్షత్రము	రాశి	వర్ణం	వశ్యం	యోని	గణం	నాడి	రాశ్యాధిపతి
అశ్విని	మేషం	క్షత్రియ	చతుష్పద	అశ్వ	దేవ	ఆది	కుజుడు
భరణి	మేషం	క్షత్రియ	చతుష్పద	గజ	మనుష్య	మధ్య	కుజుడు
కృత్తిక 1 పా॥	మేషం	క్షత్రియ	చతుష్పద	మేక	రాక్ష	అంత్య	కుజుడు
కృత్తిక 2-3-4 పా॥	వృషభం	వైశ్య	చతుష్పద	మేక	రాక్ష	అంత్య	శుక్రుడు
రోహిణి	వృషభం	వైశ్య	చతుష్పద	సర్ప	మనుష్య	అంత్య	శుక్రుడు
మృగశిర 1-2 పా॥	వృషభం	వైశ్య	చతుష్పద	సర్ప	దేవ	మధ్య	శుక్రుడు
మృగశిర 3-4 పా॥	మిథునం	శూద్ర	మనుష్య	సర్ప	దేవ	మధ్య	బుధుడు
ఆర్ద్ర	మిథునం	శూద్ర	మనుష్య	శునక	మనుష్య	ఆది	బుధుడు
పునర్వసు 1-2-3 పా॥	మిథునం	శూద్ర	మనుష్య	మార్జాల	దేవ	ఆది	బుధుడు
పునర్వసు 4 పా॥	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మార్జాల	దేవ	ఆది	చంద్రుడు
పుష్యమి	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మేక	దేవ	మధ్య	చంద్రుడు
ఆశ్రేష	కర్కాటకం	బ్రాహ్మణ	జలచర	మార్జాల	రాక్ష	అంత్య	చంద్రుడు
మఘ	సింహం	క్షత్రియ	చతుష్పద	మూషిక	రాక్ష	అంత్య	రవి
పూర్వఫల్గుని	సింహం	క్షత్రియ	చతుష్పద	మూషిక	మనుష్య	మధ్య	రవి
ఉత్తర 1 పా॥	సింహం	క్షత్రియ	చతుష్పద	గోవు	మనుష్య	ఆది	రవి
ఉత్తర 2-3-4 పా॥	కన్య	వైశ్య	మనుష్య	గోవు	మనుష్య	ఆది	బుధుడు
హస్త	కన్య	వైశ్య	మనుష్య	దున్న	దేవ	ఆది	బుధుడు

Dr. Eduuprajnanti Pramaja Rani

నక్షత్రము	రాశి	వర్ణం	వశ్యం	యోని	గణం	నాడి	రాశ్యాధిపతి
చిత్ర 1-2 పా॥	కన్య	వైశ్య	మనుష్య	వ్యాఘ్రు	రాక్షస	మధ్య	బుధుడు
చిత్ర 3-4 పా॥	తుల	శూద్ర	మనుష్య	వ్యాఘ్రు	రాక్షస	మధ్య	శుక్రుడు
స్వాతి	తుల	శూద్ర	మనుష్య	దున్న	దేవ	అంత్య	శుక్రుడు
విశాఖ 1-2-3 పా॥	తుల	శూద్ర	మనుష్య	వ్యాఘ్రు	రాక్షస	అంత్య	శుక్రుడు
విశాఖ 4 పా॥	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	వ్యాఘ్రు	రాక్షస	అంత్య	కుజుడు
అనూరాధ	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	లేడి	దేవ	మధ్య	కుజుడు
జ్యేష్ఠ	వృశ్చికం	బ్రాహ్మణ	కీట	లేడి	రాక్షస	ఆది	కుజుడు
మూల	ధనుస్సు	క్షత్రియ	మనుష్య	శునక	రాక్షస	ఆది	గురుడు
పూర్వాషాఢ	ధనుస్సు	క్షత్రియ	చతుష్పద	వానర	మను	మధ్య	గురుడు
ఉత్తరాషాఢ 1 పా॥	ధనుస్సు	క్షత్రియ	చతుష్పద	ముంగిస	మను	అంత్య	గురుడు
ఉత్తరాషాఢ 2-3-4 పా॥	మకరం	వైశ్య	చతుష్పద	ముంగిస	మను	అంత్య	శని
శ్రవణం	మకరం	వైశ్య	చతుష్పద	వానర	దేవ	అంత్య	శని
ధనిష్ఠ 1-2 పా॥		మకరం	వైశ్య	జలచర	సింహ	రాక్షస	మధ్యశని
ధనిష్ఠ 3-4 పా॥		కుంభం	శూద్ర	మనుష్య	సింహ	రాక్షస	మధ్యశని
శతభిషం	కుంభం	శూద్ర	మనుష్య	అశ్వ	రాక్షస	ఆది	శని
పూర్వాభాద్ర 1-2-3 పా॥	కుంభం	శూద్ర	మనుష్య	సింహ	మను	ఆది	శని
పూర్వాభాద్ర 4 పా॥	మీనం	బ్రాహ్మణ	మనుష్య	సింహ	మను	ఆది	గురుడు
ఉత్తరాభాద్ర	మీనం	బ్రాహ్మణ	జలచర	గోవు	మను	మధ్య	గురుడు
రేవతి	మీనం	బ్రాహ్మణ	జలచర	గజ	దేవ	అంత్య	గురుడు

Dr. Eduvulapati Pachaja Rao

వధూవర గుణమేళన చక్రము

వర నక్షత్రం																										
వధూ నక్షత్రం	అశ్వ	భర	కృత్తి	రోహి	మృగ	ఆరు	పున	పుష్య	ఆశ్లే	మఘ	పుబ్బ	ఉత్త.1	ఉత్త.2-4	హస్త	చిత్త1-2	చిత్త3-4	స్వాతి	విశా1-3	విశా4	అనూ	జ్యే	మూల	పూ.షా.	ఉ.షా.1	ఉ.షా.2-4	శ్రవ	ధని	ఉ.భా	రే
కార్తిని	28	31	28	18	21	22	26	17	16	22	31	27	21	26	17	11	09	13	22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	06	14	29	22	19	17	19	26	20	27	28	26	10	10	20	24	22	16	28
కృత్తిక1	27	27	28	17	09	15	19	20	21	25	26	23	L7	21	22	15	15	18	27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	25	19	17	19	11
కృత్తి2-4	16	18	19	28	19	25	18	17	18	22	23	20	19	23	24	21	21	23	22	10	14	21	25	31	20	13	09	14	10	23	29	31	23	20	22	14
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20	19	15	09	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృగ1-2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృగ3-4	27	18	21	18	25	20	26	33	31	19	10	15	24	20	28	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27	20	27	20	13	17	04	16	27	27	22	22	17	18	11	16	19	27	27
పున1-3	19	26	22	19	23	24	32	24	28	16	23	18	22	27	21	23	24	25	18	27	21	13	20	05	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పున 4	21	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	26	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	25
పుష్య	30	21	26	23	24	17	10	18	21	35	26	30	18	14	23	26	27	12	11	26	21	20	19	22	17	11	22	26	25	13	04	14	18	24	18	27
ఆశ్లేష	25	23	22	19	12	21	13	12	15	26	28	26	15	15	17	20	20	26	25	11	16	15	20	26	22	16	08	12	13	27	18	18	12	18	20	12
మఘ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	18	18	22	25	11	17	24	26	34	24	21	11	05	04	18	24	25	16	17	18	24
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	18	16	30	26	34	24	22	08	11	25	19	26	24	24	19	19	27	21	18	04	11	19	24	23	16	24
ఉ.ఫ.1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14	17	26	17	24	32	19	10	27	28	21	20	11	18	12	16	15	26	24
ఉ.ఫ.2-4	13	21	15	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24	16	25	16	16	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	26	27	19	26	17	19	26	12	14	26	27	23	24	19	19	07	14	19	27	27
చిత్త1-2	13	06	19	25	20	12	19	26	24	20	12	26	23	09	15	24	27	28	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చిత్త3-4	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21	28	27	34	24	07	21	28	13	21	25	27	26	20	26	20	15	04	13
స్వాతి	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21	26	26	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
విశా1-3	22	22	20	15	10	18	19	21	21	22	21	19	17	19	18	17	18	27	34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	05
విశాఖ4	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28	23	08	17	28	27	31	23	17	09	12	12	27	27	26	22	21	18	09
అనూ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12	07	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	03	06	10	20	26	31	23	16	13	12	25	20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	09	21	21
మూల	12	20	24	19	13	14	21	15	12	06	17	24	25	19	09	13	13	27	27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూ.షా.	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11	11	26	19	18	18	19	27	28	34	24	23	08	15	22	29	32	23	32
ఉ.షా.1	25	27	14	08	11	18	24	26	28	23	24	09	11	27	26	28	27	20	20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
ఉ.షా.2-4	28	29	16	14	17	22	20	22	22	27	28	13	06	22	23	26	25	17	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
శ్రవణం	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18	25	23	19	14	28	23	17	25	15	24	26	30	20	18	23	32	31	24
ధనిష్ఠ1-2	20	10	26	23	20	12	08	17	17	22	13	28	18	05	12	16	18	16	24	25	30	26	14	26	21	09	16	25	21	26	18	23	21	26	15	22
ధనిష్ఠ3-4	20	11	26	30	27	19	10	19	19	14	05	20	25	11	19	17	21	18	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	07	14
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	07	15	20	26	20	13	11	08	26	26	19	26	28	21	19	22	23	23	18	18	25	33	28	19	09	17	16
పూ.భా	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19	12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	07	16	28	33	30
ఉ.భా	24	15	16	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	09	03	19	12	19	20	22	24	22	31	29	29	14	06	16	21	33	28	34
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20	13	11	05	12	27	22	27	30	21	29	22	22	14	16	18	29	33	28

బ్రాహ్మణులకు గుహామైత్రయును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశి కూటము లేక స్త్రీ దీర్ఘకూటము, శూద్రులకు యోని పొంతనము శుభముగా ఉండి 18 గుణములకు పైన వచ్చినచో వివాహమునకు అధిక శుభం, దేవ మనుష్య గణములు మధ్యమము, దేవ రాక్షస గణములు వైరము, రాక్షస మనుష్య గణములు మరణము, మనుష్య రాక్షసయోగ వివాహం న కార్య

సర్వ శుభకార్యాలకు ముహూర్తములు

నిశ్చయతాంబూలములు : ఆది, సోమ,బుధ, గురు, శుక్రవారములు, విదియ, తదియ, పంచమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, రో, మృ, మ, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, మూ, శ్ర, ధ రేవతి నక్షత్రములు. లగ్నాత్తు 1,4,5,7,9,10 స్థానములందు పాపులు లేకుండా, అపరాహ్న సాయహ్నములు కాకుండా వుండవలెను.

శుభలేఖ వ్రాయుటకు : బు, గు, శుక్ర వారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు, అ, హ, పు, పున, స్వా, శ్ర, ధ, శత తారలలో మంచిది. ఇందు శుభలేఖలు వ్రాయుటకు, ఇచ్చుటకు శుభం.

పెండ్లికుమారుని, పెండ్లి కూతురుని చేయుటకు : అ, పున, పు, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత తారలయందు, ఆది, సోమ, బు, గురు, శని వారములో, శుభలగ్నాలలో లగ్నాత్తు 5,9 స్థానములు శుద్ధమై, మంగళవాయిద్యముల నడుమ, ముత్తయిదువులు పెండ్లికూతురిని, పెండ్లికుమారుని చేయుట శుభప్రదం.

పెండ్లిపీట : 37 అంగుళాలు పొడువు, 5 అంగుళాలు వెడల్పు, 6 అంగుళాలు ఎత్తు వుండవలెను.

వివాహము : సోమ, బుధ, గురు, శుక్రవారములు, వృ, మి, కర్క, క, తు, ధ మీనలగ్నం, రో, మృ, మఖ, ఉ, హ, స్వా, అను, మూల, పూ.షా, ఉ.భా, రేవతి నక్షత్రములు, విదియ, తదియ, పంచమి, సప్తమీ, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథులయందు – ముహూర్త లగ్నానికి సప్తమ, అష్టమ శుద్ధి అవసరం. మీన చైత్రం పనికిరాదు. వివాహములు జరిగిన ప్రథమ చైత్రమాసమందు పుట్టింట, ఆషాఢమాసమందు అత్తవారింట వుండరాదు. పుట్టింట వున్న తండ్రికి, అత్తింట వున్న అత్తకు కీడు.

పునస్సంధానము : రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతులు, అనూ, శ్రవ, ధని, శత, ఆర్ద్ర, పూర్వాత్రయం, విశా, అను నక్షత్రములు శుభము. 2, 3, 5, 7, 10, 13 తిథులు మంచివి. ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. శుభయుత లగ్నములు. శుభ దృష్టి లగ్నములు ప్రశస్తమయినవి. సంధ్యాకాలము, పర్వదినము, శ్రాద్ధదినములు, వ్రత దినములు పనికిరావు. చంద్రబలము, తారాబలము ప్రశస్తముగా ఉండవలెను.

నిషేకము : 2,3,5,10 తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు ప్రశస్తము. శనివారము మధ్యమము. అశ్వి, రోహి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, ధని, శత, రేవ అను నక్షత్రములు శుభయుత లగ్నములు. శుభ దృష్టి లగ్నములు. సంధ్యాకాలములు, పర్వదినములు, ప్రదోష దినములు, వ్రత దినములు, శ్రాద్ధ దినములు తగవు.

నవవధూ ప్రవేశము : చాలామంది వివాహము లగాయితు 16 రోజులలోపున ముహూర్తము చూడనవసరం లేదు అంటారు కానీ సరియైన ముహూర్తము చూసుకుని అత్తహరింట ప్రవేశిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆ దాంపత్య జీవితం సుఖంగా ఉంటుంది. ముఖ్యంగా బు, గు, శుక్రవారాలు, అ, రో, మృ, పు, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, మఖ, మూల, పున, జ్యేష్ట, ధ, రేవతి నక్షత్రాలు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు మంచివి.

క్రొత్త కోడలు రెండవసారి అత్తవారింటికి వచ్చుటకు : మాఘ, ఫాల్గుణ, వైశాఖములు, శుక్ల పక్షములు శుభము. అశ్వి, రోహి, పున, పుష్య, ఉత్తరా త్రయం, అనూ, జ్యేష్ఠ, హస్త, స్వాతి, చిత్త, శ్రవణ, శత తార నక్షత్రములు శుభము. సోమ, బుధ, గురు, శుక్ర వారములు శుభము. గురు, శుక్రులు మౌఢ్యములేని కాలమున ఎదురుచుక్కకాని రోజులలోను స్థిర లగ్నములో, శుభ సమయములో రెండవసారి వధూ ప్రవేశము శుభం.

గాజులు పెట్టించుటకు : గర్భిణీ స్త్రీకి 5వ మాసములో గాని, 7వ మాసములో గాని గాజులు పెట్టించవలయును. బేసి నెలలో గాజులు పెట్టించవలయును.

పుంసవనము : మృగ, పున, పుష్య, హస్త, అనూ, శ్రవణ, ధని, శత, రేవతి నక్షత్రములు

Dr. Ravuri Bhagavathi Prasad

శుభము. అశ్వి, రోహి, చిత్త, స్వాతి, ఉత్తరాత్రయం మధ్యమములు. 2, 3, 5, 7, 10, 11, 13, 15 తిథులను, ఆది, బుధ, గురు, శుక్ర వారములు, మేష, వృష, మిథు, తుల, ధను, కుంభ, మీన లగ్నములు శుభప్రదము.

ప్రసవమునకై పుట్టింటికి వచ్చుటకు : 7 లేదా 9 నెలలో మంచిరోజు చూసుకొని రావలెను. మూడోసారి ప్రసవమునకు పుట్టింట జరుగు ఆచారము లేదు. మేనమామకు దోషం.

పురిటి స్నానము : ప్రసవమైన 11వ రోజున చేయాలి. లేకున్నచో బేసి సంఖ్య రోజున చేయించవలెను. ఆది, మంగళ, గురు వారములు – అశ్విని, రోహిణి, మృగశిర, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, రేవతి, అనూరాధ నక్షత్రములు మంచివి.

బాలింతలు నీళ్ళు తోడుటకు : పునర్వసు, పుష్యమి, హస్త, మృగశిర, మూల, అనూ, శ్రవణ నక్షత్రములు, సోమ, బుధ, గురువారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులందు 21,23,27,29 రోజులలో బాలింతరాలిచే జలపూజ చేయించి నూతిలో చాద వేయించి నీళ్ళు తోడించవలెను.

శిశువునకు ఇల్లు కదుపుటకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు, అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, మృగశిర, ఉత్తరత్రయం, హస్త, చిత్త, అనూరాధ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి నక్షత్రములు. మేష, వృషభ, కర్కాటక, తుల, ధను, మీనలగ్నములు. సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. శిశువు పుట్టిన 3 మాసములలో ఇంటినుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకుని వెళ్ళి అటుపిమ్మట మేనమామ ఇంటికి తీసుకొని వెళ్ళవలెను.

ఉయ్యాలలో బిడ్డను పరుండబెట్టుటకు : పూర్వఫల్గుని, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, మఘ, ఆశ్లేష, ఆర్ద్ర, కృత్తిక, మూల, జ్యేష్ఠ అను నక్షత్రములను విడువ వలయును. విష్టి లేక భద్ర అను కరణములు, మంగళ, శనివారములను విడువ వలయును. శుభచంద్రయుక్త తిథి లగ్న యోగంబులలో శిశువును ఊయలలో పరుండబెట్టవలయును.

బాలింతకు పథ్యము : లగ్నాత్తు పదవ ఇంట పాపగ్రహముగాని, గ్రహవీక్షణముగాని లేకుండా చూడవలెను. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు రో, మృగ, పున, పుష్య, అనూ, శ్రవ, ధని, శత, రేవ, ఉత్తరాత్రయం మంచివి.

మాతా శిశువులను నిద్ర చేయించుటకు : శిశువు జన్మించిన పిదప కూతురు బిడ్డతో కూడ 3, 5, 7 మున్నగు బేసి మాసములలో అత్తవారింటికి వెడల వలయును. ఆ బేసి మాసములలో అందులకు తగిన మంచి ముహూర్తము కుదరని పక్షమున సామాన్యమగు ముహూర్తమున పొలిమేర దాటించి ఒకరాత్రి నిద్ర చేయించి సరిమాసములలో అత్తవారింటికి వెడల వచ్చును.

శిశువునకు మొలత్రాడు కట్టుటకు: శిశువునకు పురిటి శుద్ధినాడే మొలత్రాడు కట్టవలయును. అందులకు కుదరని యెడల బేసి రోజులలో, బేసి మాసములలో శుభ తిథి వార నక్షత్ర లగ్నములలో కట్టవలయును. వారి వారి శక్త్యానుసారము బంగారం, వెండి తాడులుగాని, పలురంగులతో పేనిన త్రాడు గాని, పచ్చతాడుగాని ఉపయోగించవచ్చు. దృష్టి దోషము తగలకుండా పురుడు వచ్చిననాడు కోసిన బొడ్డును గాని, రాగి గాని కట్టవలయును.

నామకరణమునకు : పురుటి నీళ్ళనాడుగాని నెలలో అయిన 21 రోజుగాని బేసి రోజులలో గాని 3–5 మున్నగు బేసి మాసములలో గాని బారసాల చేయవలయును. 2,3,5,7,10,11,13 తిథులను, ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్వి, రోహి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, అనూ, ఉత్తరాత్రయం, శ్రవ, ధని, శత, రేవతి అను నక్షత్రములు అష్టమశుద్ధిగల శుభ లగ్నములు – చంద్ర, తారాబలముగా యుండవలయును.

బిడ్డను భూమిపై కూర్చుండబెట్టుటకు : శిశువును 5వ నెలలో భూమిపై కూర్చుండబెట్టవలయును. అప్పుడు గ్రహములు బలవంతులుగ ఉండవలయును. ముఖ్యముగా అంగారకుడు బలిష్ఠుడై యుండగా, 2, 3, 5, 6, 8, 9, 10, 12, 13, 15 తిథులలోను, రోహి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మృగశిర, జ్యేష్ఠ, అనూరాధ, అశ్విని, పుష్యమి, హస్త అను నక్షత్రములలో శుభ ముహూర్తమున నడుముకు పట్టు

Document Preview

దారము కట్టి, వస్త్రము చుట్టి, వరాహస్వామిని, భూదేవతను, నవగ్రహములను పూజించి, కుంచెడు ధాన్యం రాశిగా పోసి దానిపై నూతన వస్త్రము వేసి కూర్చుండ బెట్టవలయును.

అన్నప్రాశనమునకు : మగబిడ్డలకు సరి మాసములలోను, స్త్రీ శిశువునకు బేసి మాసములలో అన్నప్రాశన చేయవలయును. 2, 3, 5, 7, 10, 13, 15 అను శుభ తిథులలోను – ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములలో – అశ్వి, రోహి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శత, రేవతి అను నక్షత్రములలో లగ్నదశను శుద్ధిగల వృష, మిథు, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నములలో అన్నప్రాశన శుభం.

కేశఖండమునకు : మగబిడ్డకు 3వ సంవత్సరములో, ఉత్తరాయణములో ఉదయకాలం అష్టమశుద్ధిగల శుభలగ్నములలో కేశఖండనము చేయవలయును. ఉభయ పక్షములలోనూ, 2,3,5,7,10,13 తిథులలోను, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధని, శత, రేవతి అను నక్షత్రములు శుభం.

ఉపనయనము : గురు, శుక్ర మౌఢ్యములు – దక్షిణాయనము పనికిరాదు. వైధృతి, వ్యతీపాత అనుపాతల కాలమున పాపాక్రాంత వేద నక్షత్రములు – వర్జ్య దుర్ముహూర్తములు అనధ్యయన దినములు పనికిరావు. 2, 3, 5, 6, 10, 11, 12 తిథులను – సోమ, బుధ, గురు, శుక్రవారములు – అశ్వి రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శత, రేవతి అను నక్షత్రములు అష్టమ శుద్ధిగల శుభలగ్నములు శుభప్రదములు.

స్త్రీలు, ఆభరణములు ధరించుటకు : అశ్విని, ధనిష్ఠ, రేవతి, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ ఈ నక్షత్రములయందు స్త్రీలు వెండి, బంగారు, రత్నాభరణములు నూతన వస్త్రములు ధరించుటకు మంచిది.

స్త్రీలు కొత్త కాటుక వాడుటకు : అశ్విని, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, ధనిష్ఠ, రేవతి ఈ నక్షత్రములయందు శుక్ర, శని, ఆదివారములయందు స్త్రీలు కొత్త కాటుక వాడుటకు శ్రేష్ఠము.

కన్యలకు ముక్కుకుట్టుటకు : అశ్విని, మృగశిర, పునర్వసు, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, శ్రవణ, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రముల యందు శుక్ల పక్షమునందు ముక్కు కుట్టవలెను.

చెవులు కుట్టుట : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారాలు. అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, అనూ, ఉ.షాఢ, శ్రవణ, ధనిష్ఠ, ఉ.భాద్ర, అష్టమ శుద్ధి, గురుబలం ఉండాలి. 6,7,8 నెలలో జరిపించాలి.

విద్యా ఉద్యోగ శుభ ముహూర్తములు

విద్యాభ్యాసము : 2, 3, 5, 7, 10 తిథులు – అశ్విని, మృగ, పుష్య, పున, ఆరుద్ర, ఆశ్రేష, హస్త, చిత్త, స్వాతి, మూల, శ్రవ, రేవతి నక్షత్రములు మేష, కర్కా, తుల, మకర, మీన లగ్నములు – ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి అనాధ్యాన రహితమై అష్టమశుద్ధి పగటికాలమున చేయవలెను.

వ్యాకరణ విద్యకు : 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు – అశ్విని, రోహి, మృగ, ఆర్ద్ర, పుష్య, పున, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు వ్యాకరణ విద్యను అభ్యసించుటకు మంచివి,

న్యాయశాస్త్రము : అశ్వి, రోహి, పున, స్వాతి, శ్రవ, హస్త, శత తార, ఉత్తరాత్రయం – సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

వేదాధ్యయనము : అశ్వి, ఆర్ద్ర, పున, పుష్య, చిత్త, స్వాతి, శ్రవ, రోహి, శత, రేవతి, నక్షత్రములు మంచివి. రిక్త తిథులు 4, 8, 9, 14 పూర్ణిమ తిథులు పనికిరావు. సప్తమి, త్రయోదశిలు, మధ్యమము. మిగిలిన తిథులు ఉత్తమము. ద్విస్వభావ రాశులు మంచివి.

గణిత, కంప్యూటర్ విద్యాభ్యాసము : రోహి, ఆర్ద్ర, పుష్య, హస్త, అనూ, శతతార, పూ.భా., రేవతి నక్షత్రములు – బుధ, గురు, శుక్ర వారములు మంచివి.

Dr. Bhamidipati Radhakrishna Rao

ధర్మశాస్త్రము, పురాణములు : అశ్వి, మృగ, శ్రవ, ధని, శత, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ, పుష్య, రేవతి మంచివి.

లలిత కళలు : సోమ, బుధ, గురు, శుక్ర వారములు – ఉత్తరాత్రయం, అనూ, హస్త, జ్యేష్ఠ, శత, ఆరు, ధని, రేవత్యాది నక్షత్రములు శుభము.

మంత్రోపదేశము : 2, 3, 5, 7, 10, 11 తిథులు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు – అశ్వి, రోహి, పున, పుష్య, ఉత్త, మృగ, స్వాతి, అనూ, శ్రవ, రేవాత్యాది నక్షత్రములు – వృష, మిథు, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నములు మంచివి.

వైద్యవిద్యకు : 2, 3, 5, 7, 10, 13, 15 తిథులు – ఆది, సోమ, మంగళ, వారములు – భర, కృత్తిక, రోహి, మఖ, పూ.షా., పూ.భా., విశాఖ తప్ప తక్కినవి శ్రేయోదాయకము.

శస్త్ర చికిత్సకు : పౌర్ణమి కాకుండ శుక్ల పక్షమున మంచిది. చవితి, నవమి, చతుర్దశి తిథులు – ఆరుద్ర, జ్యేష్ఠ, ఆశ్రే, మూల నక్షత్రములు – మంగళ, శనివారములు మంచివి. చంద్రుడు జన్మరాశియందుండగా పాపగ్రహక్రాంతి యున్నప్పుడు, చంద్ర స్థిత నక్షత్రమునకు పాపగ్రహాక్రాంతి యున్నప్పుడు మంచిది కాదు. అష్టమ శుద్ధిగల లగ్నమందు కుజుడు బలవంతుడై యుండగా మంచిది.

ఉద్యోగములో చేరుటకు : అశ్విని, హస్త, మృగ, చిత్త, అనూ, రేవతి నక్షత్రములు, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. రవి, కుజులు 10, 11 స్థానములలో ఉన్న మంచిది.

వ్యవసాయము - శుభముహూర్తములు

ఏరువాక సాగుకు, భూమి దున్నుటకు : అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు – ఆది, మంగళ, గురు వారములు శుభప్రదము. వృషభ, మిథున, కన్య, ధను, వృశ్చిక, మీన లగ్నములు మంచివి. మేషలగ్నము పశునాశనము. సింహమున విషజంతు భయము, మకరము సస్య నాశనము, కర్కాటకము వర్ష హాని, తుల ప్రాణహాని, కుంభము చోర భీతి.

క్రొత్త భూమిలో కృషి ప్రారంభమునకు : ఆది, మంగళ, బుధ, శుక్ర వారములు ఉత్తమము. సోమవారము మధ్యమము. అశ్విని, ఉత్తరాత్రయం, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, రోహిణి, ధనిష్ఠ, మఖ, రేవతి, మూలా నక్షత్రములు మంచివి. రిక్త దగ్ధ తిథులు పాడ్యమి, అమావాస్య, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాత యోగములు, భద్ర కరణము విసర్జించ తగినవి.

విత్తనములు నాటుటకు : బుధ, గురు, శుక్ర వారములు – అశ్విని, రోహిణి, అనూరాధ, మృగశిర, ఉత్తరాత్రయం, హస్త, పుష్యమి, చిత్త, రేవతి, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం నక్షత్రములు శుభకరము. ఏరువాక లగ్నములు అనుసరించవలెను.

పొలిపెట్టుటకు : అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతి నక్షత్రములు – 2,3, 5, 7, 10, 11, 13 తిథులు– గురు, శుక్రవారములు శుభకరం.

అపరములు విత్తనములు చల్లుటకు : మూల, ఉత్తరాత్రయం, శ్రవణం, మృగశిర, పునర్వసు, ధనిష్ఠ, రేవతి, రోహిణి, అనూరాధ, స్వాతి నక్షత్రములు – బుధ, గురు, శుక్ర వారములు – వృషభ, కర్కాటక, సింహ, తుల, వృశ్చిక, ధను, కుంభ లగ్నములు యోగించును.

విత్తనములు నిలువ కట్టుటకు : మూల, ఉత్తరాత్రయం, అనూరాధ, విశాఖ, మఖ, శ్రవణం, రేవతి, పుష్యమి నక్షత్రములు మంచివి.

క్రొత్త ధాన్యమును భుజించుటకు : అశ్వి, రోహి, మృగ, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ, మూల, శ్రవ, ధని, శత, రేవతి నక్షత్రములు – విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశిల యందు మేష, వృశ్చిక, మీన లగ్నములందు భుజించవచ్చును. అష్టమచంద్రుడు లేకుండా భుజించవలెను.

పరి ఆకు ఊడ్చుటకు : అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతి నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు చవితి, నవమి, చతుర్దశి తిథులు మంచివి.

కుప్పవేయుటకు – నూర్చుటకు : అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, స్వాతి అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, ఉత్తరాత్రయం, పూర్వాత్రయం, రేవతి నక్షత్రములు శుభము.

అరటి మొదలగు మొక్కలు వేయుటకు : పుష్యమి, ఉ.భాద్ర, మఖ, అశ్విని, రేవతి, అనూరాధ, ఉత్తర నక్షత్రములు – మేష, వృషభ, వృశ్చిక, కర్కా, మకరం, మీనం, కన్యలగ్నములు – 3, 5, 10, 13 తిథులు – బుధ, గురు, శుక్ర వారములు మంచివి.

ధాన్యము దంచుటకు : మఖ, పుబ్బ, అనూ, జ్యేష్ఠ, మూల, రేవతి నక్షత్రములు – సింహ లగ్నముతో కూడియున్న మంచివి.

అపరముల రాసి కొలతలు : గురు, శుక్ర వారములు మంచివి.

ఖర్జూర, కొబ్బరి, పోక, మొదలగు మొక్కలు వేయుటకు : అశ్విని, పుష్యమి, అనూరాధ, హస్త, మృగశిర, మూల నక్షత్రములు – బుధ, గురు, శుక్ర వారములు శుభము. స్థిర లగ్నము, స్థిర తిథి యోగదాయకము.

గోధుమ, కంది, పెసర, శనగ, మినప విత్తనములు నాటుటకు : రోహి, మృగ, పున, స్వాతి, అనూ, మూల, శ్రవ, ధని, రేవతి, ఉత్తరాత్రయం ఈ ద్వాదశ నక్షత్రములయందు 1, 3, 5, 7, 11, 13, 15 తిథులు – వృష, కర్క, సింహ, తుల, వృశ్చి, కుంభ, ధను లగ్నములందు – బుధ, గురు, శుక్ర వారములయందు నాటిన ప్రశస్తము. (ఉత్తర, పుష్య, మూల, ఉ.షా, అనూ, విశాఖ, మఖ, శ్రవ, ఉభా. రేవతి ఈ సమస్త జాతి విత్తనములు కట్టిన నిల్వ చేసిన శుభం.

పూలమొక్కలు : సోమ, బుధ, గురు శుక్ర వారములు అశ్విని, రోహిణి, మృగశిర, స్వాతి, హస్త, శ్రవ, పుష్యమి నక్షత్రములు, మిథునం, కన్య, ధను, మీనలగ్నములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశిలు మంచివి.

బీర, దోస, పొట్ల, చిక్కుడు, కాకర, గుమ్మడి పాదులకు : అశ్విని, భరణి, శతభిషం, ధనిష్ట, రేవతి నక్షత్రములు, బుధ, గురు, శుక్ర, శని, ఆదివారములు మంచివి.

పొగాకు నారు : అశ్విని, భరణి, మృగశిర, ఆర్ద్ర, పుష్యమి, స్వాతి నక్షత్రములు– ఆది, మంగళ, గురువారములు మంచివి.

ప్రత్తిచేను వేయుటకు : ఆది, గురు వారములు – అశ్వి, భరణి, మృగశిర, ఆర్ద్ర, హస్త, పునర్వసు, పుష్యమి, స్వాతి, మూల, రేవతి నక్షత్రములు – కన్య, కర్కాటక, మీన లగ్నములు మంచివి.

పండ్ల తోటలు వేయుటకు : ఆది, బుధ, గురు, శుక్ర, శని వారములు మంచి తిథులు. అశ్వి, భర, రోహి, ఆరుద్ర, పున, ఆశ్లే, పుబ్బ, ఉత్త, హస్త, చిత్త, స్వాతి, అనూ, పూ.షా, శ్రవణ, ధని, పూ.భా., ఉ.భా., రేవతులయందు పాతిన అత్యంత లాభదాయకమైన పంటలు నిల్వగలవు.

వ్యాపారము - శుభముహూర్తములు

పుస్తకముల షాపు : 2, 3, 5, 7, 10 తిథులు – సోమ, బుధ, గురు, శుక్రవారములు – రోహిణి, మృగశిర, హస్త, స్వాతి అనూరాధ, ఉ.షాఢ, శ్రవణం, శతభిషం, పూ.భాద్ర, రేవతి నక్షత్రములు మంచివి.

మెడికల్ షాపు : 2, 3, 5, 7, 10, తిథులు – రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, శ్రవణం, ధనిష్ఠాది తారలు, సోమ, బుధ, శుక్రవారములు యోగించును. వారములు మంచివి.

ఫ్యాన్సీ షాపు : 2, 3, 5, 7, 10 తిథులు – రోహిణి, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, శ్రవణం, ధనిష్ఠాది తారలు – సోమ, బుధ, శుక్ర వారములు యోగించును.

కిరాణా వ్యాపారము : 2, 3, 5, 7, 10, 11 తిథులు – అశ్వి,రోహిణి, మృగశిర, పుష్య, అనూరాధ, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు – ఆది, సోమ, బుధ, గురువారములు మంచివి.

పండ్ల వ్యాపారము : 2,3,5,7,10 తిథులు. సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, ధనిష్ట, పూ.భాద్ర, రేవతి నక్షత్రములు ఉత్తమము.

Dr. Padma Jyothi

బట్టల దుకాణము : 2, 3, 5, 7, 10 తిథులు – అశ్విని, రోహిణి, పునర్వసు, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ఉ.భాద్ర నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు ఉత్తమము.

ఇనుము – స్టీల్సు : 2, 3, 5, 7,10 తిథులు. అశ్విని, రోహిణి, మృగశిర, పుష్య, అనూ, స్వాతి, ఉ.భాద్ర నక్షత్రములు, బుధ, శనివారములు మంచివి.

జోళ్ళ షాపులు : 2, 3, 5, 7, 10 తిథులు – కృత్తిక, మృగశిర, ఆర్ద్ర, మఖ, పూ.భాద్ర, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు – ఆది, బుధ, శనివారములు మంచివి.

వస్త్రములపై రంగులు : 2, 3, 5, 7, 10 తిథులు – అశ్విని, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, విశా, శ్రవ, ధనిష్ఠాది నక్షత్రములు – ఆది, మంగళ, గురు, శుక్రవారములు మంచివి.

వెండి, బంగారు దుకాణములు : 2, 3, 5, 7, 10 తిథులు – అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాత్రయం, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్రవారములు లాభించును.

చలనచిత్ర పరిశ్రమ : 2, 3, 5, 7, 10, 11, 13, 15 తిథులు – అశ్విని, రోహి, మృగ, పున, పుష్య, ఉత్త, స్వాతి, అనూ, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు యోగించును. లగ్నమందు శుక్ర బలము కలిగి, సప్తమశుద్ధి కలిగి ఉండవలెను.

ఎలక్ట్రికల్ షాపులు : 2, 3, 5, 7, 10, 15 తిథులు – రోహి, మృగ, పుష్య, అనూ, శ్రవ, ధని, ఉ.భాద్ర నక్షత్రములు – మంగళ, బుధ, శుక్రవారములు మంచివి.

వాయిద్యముల వ్యాపారము : 3, 5, 8, 10, 13, 15 తిథులు – అశ్విని, మృగ, పునర్వసు, పుష్య, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శతభిషం, రేవతి నక్షత్రములు – బుధ, గురు, శుక్ర వారములు మంచివి.

లిక్కర్ షాపులు : 2, 3, 5, 7, 10, 11, 15 తిథులు – భరణి, ఆరుద్ర, ఆశ్లే, మఖ, పూర్వాత్రయం, జ్యేష్ఠ, మూల, శతభిషం మొదలగు నక్షత్రములు – మేష, వృషభ, తుల, ధను, మకర, కుంభ, మీన లగ్నములు మంచివి.

హోటలు : 2, 3, 5, 7, 10 తిథులు – అశ్విని, రోహి, మృగ, పున, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, స్వాతి, అనూ, శ్రవరేవత్యాది నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. తృతీయ శుద్ధి కలిగి శుభలగ్నమై ఉండవలెను.

రైసు మిల్లులు : 2, 3, 5, 7, 10, 11 తిథులు – అశ్విని, రోహి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, రేవత్యాది నక్షత్రములు – సోమ, బుధ, గురు, శుక్రవారములు యోగించును. స్థిరలగ్నమై చతుర్థాష్టమ శుద్ధి కలిగి ఉండవలెను.

చిట్‌ఫండ్స్ : 2, 3, 5, 7, 10, 11 తిథులు – అశ్విని, రోహి, మృగ, ఉత్తరా త్రయం, స్వాతి, అనూ, శ్రవ, రేవత్యాది నక్షత్రములు – వృష, మిథు, కర్కా, తుల, ధను, మీన లగ్నములు మంచివి. సప్తమ స్థానము బలీయమై శుభ గ్రహముండ వలెను.

రేడియో, టి.వి., మొబైల్ షాపులు : 2, 3, 5, 7, 10 తిథులు – మృగ, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ.షాఢ., శ్రవ, ఉ.భాద్ర, నక్షత్రములు – సోమ, బుధ, శని వారములు మంచివి.

మోటారు వాహనములు : 2, 3, 5, 7, 10 తిథులు – సోమ, బుధ, గురు, శుక్రవారములు – అశ్విని, రోహి, మృగ, పున, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, ధని, శత, రేవత్యాది తారలు మంచివి.

మరికొన్ని ఉపయుక్తముహూర్తములు

సేవకులను నియమించుటకు : అశ్విని, మృగశిర, పుష్యమి, హస్త, చిత్త, అనూరాధ, రేవతి నధక్షత్రములు, రవి, బుధ, గురు శుక్రవారములు శుభము. శుభగ్రహములు లగ్నమందును, రవి, కుజులు దశమ, ఏకాదశములయందు శ్రేష్ఠము. స్వామి సేవకులకు యోని మైత్రి యుండవలెను. గ్రహమైత్రి ఉండవలెను.

Dr. Ramajyosyant i Pradeep Kumar Bali

అధికారుల దర్శనమునకు : అశ్విని, రోహి, మృగ, పుష్య, ఉ.ఫల్గుణి, హస్త, చిత్త, అనూ, ఉ.షాఢ, శ్రవ, ధని, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములు శుభప్రదం.

విదేశీ ప్రయాణములు : అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూ, మూల, శ్రవణ, ధనిష్ట, రేవతి నక్షత్రములు 2,3,5,7,10,11,13 తిథులు. మేష, వృషభ, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నములు శుభ,చంద్ర, స్థితి, సప్తమ, అష్టమ స్థానములు శుద్ధి లగ్నమునకు పాపగ్రహదృష్టి లేకుండుట. చంద్ర, రాహువులు కలయిక లేని సమయములోను, లగ్నములో గురువుకాని, శుక్రుడు కాని ఉన్న చాలా మంచిది.

ఔషధ ప్రారంభము : అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి ఈ నక్షత్రములు మంచివి. ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు. 4,9,14,30 గాక మిగిలినవి తిథులు మంచివి. చంద్రుడు, బుధుడు, గురువు, శుక్రులు, మిథున, కన్య, ధను, మీనరాశులయందు బలవంతులై ఉన్నప్పుడు ఆయుర్దాయకారయోగము లందును, ఔషధక్రియ ప్రారంభించటం మంచిది. జన్మనక్షత్రంలో ప్రారంభించటం మంచిదికాదు.

అద్దె ఇంటిలో ప్రవేశించుటకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర ఫల్గుణి, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ఉ.షాఢ, ధనిష్ట, శతభిషం, ఉ.భాద్ర, రేవతి, వృషభం, మిథునం, సింహం, కన్య, వృశ్చిక, ధను, కుంభ, మీనములు ప్రశస్తములు.

కొత్త మంచం, కుర్చీలు, చెప్పులు ఉపయోగించుటకు : అశ్విని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉ.ఫల్గుణి, హస్త, చిత్త, అనూ, ఉ.షాఢ, రేవతి నక్షత్రములు మంచివి.

గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ గ్రైండర్ మొదలైన గృహోపకరణ వినియోగములకు: విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, తిథుల యందునూ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములందునూ, కుజహోరలో వర్జ్యం, దుర్ముహూర్తము లేకుండా ఉపయోగించిన యెడల ఆ వస్తువు త్వరగా పాడవదు.

కార్లు, సైకిళ్ళు, మొదలగు మోటార్ వాహనాలు ఉపయోగించుటకు : విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శు.ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథుల యందునూ, సోమ, బుధ, గురు, శుక్రవారములందునూ, అశ్విని, రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, జ్యేష్ట, శ్రవణం నక్షత్రములందునూ, వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, మీన లగ్నములు, అష్టమశుద్ధి పగటి భాగమునందు, మంచిది. రాత్రియందు కూడదు.

బంగారం, వెండి, పాత్రలయందు భుజించుటకు : బుధ, గురు, శుక్రవారము లందునూ, అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తర, ఉ.షాఢ, ఉ.భాద్ర, రేవతి నక్షత్రములందునూ, అమృతయోగము నందునూ, బంగారం, వెండి పాత్రలయందు భోజనం చేయుటకు మంచిది.

శుభకార్యములకు మీ తారాబలమునకు సరిపడు నక్షత్రములు

అశ్వని	రోహి, పుష్య, స్వాతి, శ్రవ, శత, పూ.భాద్ర, రేవ (మృగ, హస్త, చిత్త, అనూ, మూల)
భరణి	మృగ, పున, మఖ, ఉత్తర, చిత్త, మూల, ఉ.షాఢ, ధని, రేవ, అశ్వి (పూ.ఫ, స్వాతి)
కృత్తిక	రోహి, పుష్య, మఖ, హస్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, శత, ఉ.భాద్ర, అశ్వి (పున, ఉ.షాఢ)
రోహిణి	మృగ, పున, ఉత్త, చిత్త, ఉ.షాఢ, శ్రవ. ధని, పూ.భాద్ర, రేవతి (పుష్య, అనూ, శత)

Dr. Pulipaka Vijay Kumar

మృగశిర	పుష్య, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, పూ.షాఢ, శ్రవ, శత, పూ.భాద్ర, అశ్వి, రోహి (మఖ, ధని)
ఆరుద్ర	పున, హస్త, చిత్త, ధని, రేవ, రోహి, మృగ, (పుష్య, మఖ, స్వాతి, మూల, శత)
పునర్వసు	పుష్య, మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ధని, శత, పూ.భాద్ర, అశ్వి, మృగ (రేవ)
పుష్యమి	రోహి, పున, హస్త, స్వాతి, శ్రవ, రేవ, పూ.భాద్ర, (చిత్త, అనూ, ఉ.షాఢ, శత)
ఆశ్లేష	అశ్వి, మృగ, పున, పుష్య, ఉత్త, చిత్త, అను, పూ.షాఢ, ధని, ఉ.భాద్ర (హస్త, మూల, శ్రవ, రేవ)
మఖ	రోహి, పుష్య, హస్త, స్వాతి, అనూ, శత, ఉ.భాద్ర (అశ్వి, చిత్త, శ్రవ, ధని)
పూ.ఫ.	అశ్వి, మృగ, పున, మఖ, ఉత్త, చిత్త, మూల, ఉ.షాఢ, ధని, రేవ (స్వాతి, శత)
ఉ.ఫ.	అశ్వి, రోహి, పుష్య, మఖ, హస్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, శత, ఉ.భాద్ర (ఉ.షాఢ, రేవ)
హస్త	మృగ, పున, ఉత్త, చిత్త, ఉ.షాఢ, ధని, రేవ (అను, శ్రవ, ఉ.భాద్ర, రోహి)
చిత్త	అశ్వి, రోహి, పుష్య, మఖ, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, శ్రవ, శత, పూ.భాద్ర (మృగ)
స్వాతి	శ్రవ, ధని, రేవ, రోహి, మృగ, పున, హస్త, చిత్త (మూల, శత, అశ్వి, పుష్య)
విశాఖ	అశ్వి, మృగ, పుష్య, మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, ధని, శత, ఉ.భాద్ర, అనూ
అనూరాధ	శ్రవ, శత, రేవ, రోహి, పున, పుష్య, హస్త, స్వాతి (ఉ.షాఢ, ఉ.భాద్ర)
జ్యేష్ఠ	మృగ, పున, పుష్య, మఖ, ఉత్త, చిత్త, అనూ, ఉ.షాఢ, ధని, ఉ.భాద్ర, రేవ (శ్రవ, రోహి)
మూల	పుష్య, మఖ, హస్త, స్వాతి, అనూ, శ్రవ, శత, ఉ.భాద్ర, రేవ (అశ్వి, రోహి, మృగ, ధని)
పూ.షాఢ	అశ్వి, మృగ, పున, మఖ, చిత్త, ఉత్త, మూల, ఉ.షాఢ, ధని, రేవ (శత)
ఉ.షాఢ	అశ్వి, రోహి, పుష్య, ఉత్త, హస్త, చిత్త, ఉ.షాఢ, ధని, రేవ (రోహి, పుష్య, పూ.షాఢ, పూ.భాద్ర)
శ్రవణం	మృగ, పున, పుబ్బ, ఉత్త, చిత్త, ఉ.షాఢ, ధని, రేవతి
ధనిష్ఠ	అశ్వి, రోహి, పుష్య, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, శ్రవ, శత, ఉ.భాద్ర (మృగ, మఖ, చిత్త)
శతభిషం	రోహి, మృగ, పున, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, ధని, శత, ఉ.భాద్ర (పున)
పూ.భాద్ర	అశ్వి, మృగ, పుష్య, మఘ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షాఢ, ధని, శత, ఉ.భాద్ర
ఉ.భాద్ర	రోహి, పున, హస్త, శ్రవ, శత, రేవ (స్వాతి, అనూ, పుష్య)
రేవతి	మృగ, పున, పుష్య, ఉత్త, చిత్త, అనూ, మూల, ఉ.షాఢ, ధని, ఉ.భాద్ర (అశ్వి, రోహి, హస్త)

Dr Kuupuganti Padmajakani

ప్రయాణమునకు ఆనందాది యోగములు

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఫలితములు
1	అశ్వని	మృగశిర	అత్రే	హస్త	అనూ	ఉ.షా.	శత	ఆనందయోగము 15 దినములలో కార్యసిద్ధి
2	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభిజిత్	పూ.భా.	కాలదండనము 27 దినములలో అపశకునం
3	కృత్తిక	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవణం	ఉ.భా.	ధూమ్రయోగము 15ది వరకు పనికాదు. సొమ్ము నష్టం
4	రోహిణి	పుష్యమి	ఉత్తర	విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రాత్రియోగము. 15 ది.లలో కార్యమగును. నీళ్ళకుండలు కనబడును
5	మృగశిర	ఆశ్లేష	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్విని	సౌమ్యయోగము. 16 ది.లలో కార్యమగును. సర్వసౌఖ్యము
6	ఆరుద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభిజిత్	పూ.భా.	భరణి	ధ్యాంక్ష యోగము. కార్యహాని, దుఃఖ ప్రాప్తి
7	పునర్వసు		పుబ్బ	స్వాతి	మూల	శ్రవణం	ఉ.భా.	కృత్తిక ధ్వజయోగము. 27 ది.లలో కార్యసిద్ధి. వేశ్యాగమనము
8	పుష్యమి	ఉ.ఫ.	విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రోహిణి	శ్రీవత్స యోగము. లాభము
9	ఆశ్లేష	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్విని	మృగశిర	ధ్వజయోగము. కార్యనాశనం. చచ్చిన జంతువులు కన్పించును.
10	మఖ	చిత్త	జ్యేష్ఠ	అభిజిత్	పూ.భా.	భరణి	ఆర్ద్ర	ముద్గర యోగము. కలహము, దుష్ట శకునము
11	పుబ్బ	స్వాతి	మూల	శ్రవణం	ఉ.భా.	కృత్తిక	పున	ఛత్రయోగము. 27 ది.లలో స్త్రీ లాభము. కమల దర్శనము
12	ఉత్తర	విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్యమి	మిత్రయోగము. 27 ది.లలో తీర్థ దర్శనము. సన్మిత్ర లాభము
13	హస్త	అనూ	ఉ.షా.	శత	అశ్విని	మృగశిర	ఆశ్లేష	మానవ యోగము. కార్యలాభము
14	చిత్త	జ్యేష్ఠ	అభిజిత్	పూ.భా.	భరణి	ఆర్ద్ర	మఘ	పద్మయోగము. 15 ది.లలో ఐశ్వర్యప్రదము
15	స్వాతి	మూల	శ్రవణం	ఉ.భా.	కృత్తిక	పున	పూ.ఫ.	లంబయోగము. కార్యవిలంబనము. అప శకునము
16	విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్యమి	ఉ.ఫ.	ఉత్పాతయోగము. ద్రవ్య నాశనం, అవమానం
17	అనూరాధ		ఉ.షా.	శత	అశ్విని	మృగశిర	ఆశ్లేష	హస్త మృత్యుయోగము, హాని, సర్పదర్శనము
18	జ్యేష్ఠ	అభిజిత్	పూ.భా.	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	కాలయోగము. అవమానము, వృద్ధ బ్రాహ్మణ దర్శనము
19	మూల	శ్రవణం	ఉ.భా.	కృత్తిక	పున	పుబ్బ	స్వాతి	సిద్ధయోగము. 14 ది.లలో పనియగును. సువాసినీ దర్శనము
20	పూ.షాఢ	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్యమి	ఉత్తర	విశాఖ	శుభయోగము. 14 ది.లలో పనియగును
21	ఉ.షాఢ	శథ	అశ్విని	మృగశిర	ఆశ్లేష	హస్త	అనూ	అమృతయోగము. కార్యసిద్ధి. వస్త్రలాభము

Dr. Eluvakanti Ramaja Rani

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఫలితములు
22	అభిజిత్	పూ.భా.	భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	ముసలయోగము. దుఃఖము
23	శ్రవణం	ఉ.భా.	కృత్తిక	పున	పుబ్బ	స్వాతి	మూల	గదాయోగము. చెఱుపు కలుగును
24	ధనిష్ఠ	రేవతి	రోహిణి	పుష్యమి	ఉత్తర	విశాఖా	పూ.షా.	మాతంగయోగము. అశ్వలాభము. బ్రాహ్మణ దర్శనము
25	శతభిషం		అశ్విని	మృగశిర	ఆశ్రేష	హస్త	ఆనూ	ఉ.షా. రాక్షసయోగము. చెడ్డది. మిత్ర కలహము
26	పూ.భాద్ర		భరణి	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభిజిత్ చరయోగము. దుర్వాక్య శ్రవణము
27	ఉ.భాద్ర	కృత్తిక	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవణం	సిద్ధయోగము. శుభాశుభ మిశ్రమము. కత్తి కనిపించును
28	రేవతి	రోహిణి	పుష్యమి	ఉత్తర	విశాఖ	పూ.షా.	ధనిష్ఠ	వర్ధమానయోగము. శివదర్శనము. ఉత్తమము

ప్రయాణానికి తిథి ఫలితాలు

శు.పాడ్యమి	– దుఃఖం
బ. పాడ్యమి	– శుభం
విదియ, తదియ	– కార్యసిద్ధి
చవితి	– మరణం, రోగం
పంచమి	– శుభం
షష్ఠి	– కలహం
సప్తమి	– భోజన సౌఖ్యం, ధనలాభం
అష్టమి, నవములు	– కష్టములు
దశమి, ఏకాదశులు	– ధనం, సుఖం
ద్వాదశి	– నష్టం
త్రయోదశి	– శుభం
చతుర్దశి	– మధ్యమ ఫలం
పూర్ణిమ, అమా	– ప్రాణహాని

తిథులు	అధిపతులు
పాడ్యమి	అగ్ని
విదియ	బ్రహ్మ
తదియ	పార్వతి
చవితి	విఘ్నేశ్వరుడు
పంచమి	ఆదిశేషుడు
షష్ఠి	కుమారస్వామి
సప్తమి	సూర్యుడు
అష్టమి	శివుడు (దుర్గ)
నవమి	అష్ట వసువులు
దశమి	దిగ్గజములు (యముడు)
ఏకాదశి	యముడు (శివుడు)
ద్వాదశి	విష్ణువు
త్రయోదశి	మన్మథుడు
చతుర్దశి	కలిపురుషుడు (శివుడు)
పౌర్ణమి	చంద్రుడు
అమావాస్య	పితృదేవతలు

నవమి తిథి విశేషం ప్రయాణము చేసినది మొదలు తొమ్మిదవ దినమునగాని, తొమ్మిదవ నక్షత్రమునగాని, నవమి తిథియందువగని మరల ప్రయాణము చేయరాదు. ప్రయాణ నమి ప్రవేశనవమి, ప్రత్యక్ష నవమి యను త్రివిధనవముల యందు ప్రయాణము చేసిన కష్టనష్టములను పొందుదురు.

> ➢ *ఆత్మకు అసాధ్యమైనది ఏదైనా కలదని ఎన్నడూ తలచకండి. అలా భావించడం గొప్ప అపచారమే. పాపం అనేది ఏదైనా ఉంటే అది మీరు దుర్బలురని లేదా ఇతరులను బలహీనులని పలకడమే!*
>
> ➢ *మిమ్మల్ని మీరు బలహీనులుగా భావించుకోవడమే గొప్ప పాపం.*
>
> **– స్వామి వివేకానంద**

Dr. Duvvuri Sri Padmaja Sastri

హోరలు – ఫలితాలు

పగలు 12 హోరలు, రాత్రి 12 హోరలు

వార		1	2	3	4	5	6	7	8	9	10	11	12
ఆది	ప	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ
	రా	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు
సోమ	ప	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర
	రా	శు	బు	చం	శ	గు	కు	రా	శు	బు	చం	శ	గు
మంగ	ప	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం
	రా	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు
బుధ	ప	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు
	రా	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ
గురు	ప	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు
	రా	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర
శుక్ర	ప	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు
	రా	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం
శని	ప	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు	ర	శు
	రా	బు	చం	శ	గు	కు	ర	శు	బు	చం	శ	గు	కు

హోరాకాలంలో చేయదగిన పనులు

ప్రతిదినం సూర్యోదయ, సూర్యాస్తమయ కాలాన్నిబట్టి ఒక గంట కాలం కలుపుకొని ఫలం చూడాలి. సూర్యోదయ, సూర్యాస్తమయ మధ్య కాలాన్ని 12చే భాగించగా ఎంతకాలం (టైమ్) వచ్చునో చూసుకుంటూ 12 కాలాలు చూసి ఫలాన్ని తెలుసుకోవాలి. అట్లే రాత్రి కాలం – ఫలాన్ని చూసుకోవాలి. ఈ హోరా కాలము ఆపద అనే సముద్రాన్ని దాటించే పడవ వంటిది. ప్రయాణకాలంలో మంత్రిలాగా ఆలోచనలను తెలుపుతుంది. దీనికి మించిన శాస్త్రమే లేదంటారు పెద్దలు. ప్రతిరోజూ దీన్ని చూసి ప్రయాణించడం సమస్త కార్యాలు చేయం శుభం. శుభగ్రహ హోరలు శుభాన్ని, పాపగ్రహ హోరలు పాప ఫలాన్ని ఇస్తాయి.

రవి : దావాలు, అప్పీళ్ళు చేయడానికి, ఉత్తరాలు, దస్తావేజులకు, నోట్లు వ్రాయడానికి, సన్మానాలు కోరడానికి, కొనుటకు, తిరుగుటకు, ఉద్యోగం కొరకు అప్లికేషన్ పెట్టటానికి మంచిది. న్యాయమైన పనులకు, రాజకీయ వ్యవహారములు, అధికారులను కలుసుకోవడానికి, ఉద్యోగ ప్రయత్నాలు, వ్యవహారాలకు మంచిది.

చంద్ర : గృహారంభం, గృహప్రవేశం, నగలు ధరించడం, ఒకరివద్ద క్రొత్తగా ప్రవేశించడానికి, వ్యవసాయారంభం, తోటలు పాతడానికి, స్త్రీ సౌఖ్యం పొందటానికి, గొప్పవారిని దర్శించటానికి, నీటి ప్రయాణం చేయడానికి, క్రొత్త పాత్రల్లో భుజించడానికి మంచిది. నౌకాయానం, వ్యాపారులు – ఉప్పు, ప్రత్తి, వెండి, కంచు, పశువులు, బెల్లం, పంచదార మొదలగు తెల్లరంగు వస్తువులు కొనుటకు మంచిది.

కుజ : పాప గ్రహం. కష్టనష్టాలు, చిక్కులు కలుగుతుంటాయి. ఏ మంచి పని ఆరంభించ కూడదు. విఘాతం, రక్త దర్శనం అవుతుంది. యుద్ధాలకు, సాహస కృత్యాలకు, భూ సంబంధమైన విషయాలు మాట్లాడుకోవడానికి, సువర్ణ, తామ్ర, కంబళ, రస మొదలయిన వస్తువులు కొనడానికి మంచిది. ఇందుకు సంబంధించిన వ్యాపారాలకు కూడా మంచిది.

Dr. Pasupuleti Rajani Pasumarthi

బుధ : నూతన వర్తకం, దానికి సంబంధించిన వ్యాపారాలకు, విద్యకు సంబంధించిన పనులకు, సమస్త శుభ కార్యాలకు, దస్తావేజులు మొదలైన వ్రాత పనులకు మంచిది, నూతన వ్యాపారం, ఆటలు, అప్పుతీర్చడం, ముద్రణ, సువర్ణం, వస్త్రాలు, ప్రత్తి, నూలు, చర్మం మొదలగు వ్యాపారాలకు మంచిది.

గురు : పిల్లలకు సంబంధించిన ఉయ్యాలలో పెట్టడం, ముక్కు చెవులు కుట్టడానికి, శుభాలకు, గొప్పవారిని దర్శించి బహుమతులు పొందడానికి. ఉద్యోగ సంబంధమైన విషయాలు, బాకీలు వసూలు చేయడానికి, ఏ వస్తువైనా కొనడానికి, లాటరీ, పజిల్స్ వేయడానికి, నూతన వస్త్రాలు ధరించడానికి, విద్యాసంబంధమైన సర్వ కార్యాలకు మంచిది. వివాహం, ఉపనయనం, అప్పు తేవడం, తీర్చడం, గ్రంథరచన, ఉద్యోగంలో చేరడానికి, స్త్రీ సౌఖ్యానికి మంచిది.

శుక్ర : సంబంధాలు నిశ్చయించడానికి, సంతకాలు పెట్టడానికి, ఔషధసేవకు, స్త్రీలతో మెలగడానికి, రైలు ప్రయాణానికి, నూతన వస్త్రాలు ధరించడానికి, సమస్త శుభకార్యాలకు, నిశ్చయ తాంబూలాలకు మంచిది. నువ్వులు, నూనె, మినుములు, ఇనుము, నేతి వస్తులు మొదలగు వ్యాపారాలకి మంచిది. ఈ హోరలో కొనుటకన్న అమ్ముట మంచిది.

శని : భూమి అమ్మడానికి చాలా మంచిది. తైల సంబంధ వ్యాపారాలకు శుభం. మిగతా ఏ వ్యాపారాలకు పనికి రాదు. మద్యశాల ఆరంభానికి, చౌర్యం, పొగాకు, దున్నలకు కాడిగట్టడం, తైల వ్యాపారాలు, గానుగ వేయడం, నీచ వృత్తికి మంచిది.

లగ్న ప్రమాణములు

రాశి	అన్ని ఊళ్ళకు పుష్కర కాలాలు	హైదరాబాద్ గం.ని	విజయవాడ గం.ని	రాజమండ్రి గం.ని	వైజాగ్ గం.ని	విజయవాడ గం.ని	తిరుపతి గం.ని	చెన్నై గం.ని	మైసూర్ గం.ని
మేష	1.14	1.45	1.45	1.44	1.45	1.44	1.47	1.48	1.47
వృషభ	0.56	2.00	2.01	2.00	2.00	2.00	2.01	2.02	2.03
మిథున	1.46	2.12	2.12	2.12	2.12	2.13	2.11	2.10	2.11
కర్కా	0.31	2.12	2.12	2.12	2.12	2.13	2.10	2.10	2.09
సింహం	1.28	2.08	2.06	2.06	2.08	2.07	2.04	2.03	2.03
కన్య	0.58	2.06	2.05	2.05	2.06	2.06	2.02	2.01	2.02
తుల	1.44	2.09	2.10	2.09	2.08	2.11	2.07	2.07	2.06
వృశ్చిక	0.31	2.14	2.14	2.14	2.14	2.15	2.12	2.12	2.12
ధనుస్సు	1.29	2.07	2.07	2.07	2.07	2.07	2.07	2.08	2.03
మకరం	0.52	1.52	1.52	1.51	1.52	1.51	1.53	1.55	1.58
కుంభం	1.19	1.39	1.39	1.39	1.40	1.38	1.42	1.42	1.43
మీనం	0.22	1.36	1.37	1.36	1.36	1.35	1.39	1.40	1.41

Dr. Muppigadi Padmaja Rani

లగ్నాంత కాలములయందు దేశాంతర సంస్కార పట్టిక

	మేష	వృషభ	మిథున	కర్కా	సింహం	కన్య	తుల	వృశ్చిక	ధనుస్సు	మకరం	కుంభం	మీనం
మైసూరు	+11	+15	+16	+15	+13	+08	+03	+00	-02	-01	+01	+06
విజయవాడ	-09	-08	-07	-08	-09	-09	-10	-11	-11	-10	-09	-09
బెంగుళూరు	+07	+10	+11	+11	+09	+04	+01	-01	-03	-03	-01	+04
అనంతపురం	+05	+07	+08	+08	+06	+03	+02	-00	-02	-02	-00	+03
కరీంనగర్	-04	-04	-05	-05	-04	-04	-02	-01	-01	-02	-02	-02
కర్నూలు	+03	+04	+05	+04	+03	+02	+01	-00	-01	-00	+01	+02
వరంగల్	-05	-05	-05	-05	-05	-05	-03	-03	-03	-03	-03	-03
ముంబాయి	+22	+21	+20	+20	+21	+22	+24	+26	+26	+25	+25	+24
నెల్లూరు	-04	-01	-00	-01	-02	-06	-08	-10	-11	-11	-09	-06
చెన్నై	-04	-00	-01	-00	-02	-07	-10	-13	-15	-14	-12	-07
కాకినాడ	-15	-14	-14	-15	-15	-15	-15	-15	-16	-16	-15	-15
చిత్తూరు	-00	+04	+05	+04	+02	-03	-06	-09	-11	-10	-08	-03
భద్రాచలం	-11	-10	-10	-11	-11	-11	-09	-09	-10	-10	-09	-09
బందరు	-10	-09	-08	-09	-10	-11	-12	-13	-14	-13	-12	-11
రాజమండ్రి	-13	-12	-12	-13	-13	-13	-13	-13	-14	-14	-13	-13
విజయనగరం	-21	-21	-21	-21	-21	-21	-19	-19	-19	-19	-19	-19
ఢిల్లీ	-05	-14	-18	-17	-09	+01	+13	+23	+28	+25	+17	+06

ఈ పంచాంగ నిర్మాణమునందు లగ్నాంతకాలములు ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ నగరమునకు నిర్ణయించబడినవి. ఈ సంస్కార పట్టికద్వారా ఏ తేదీకయినా లగ్నాంత్యాలకు (+) చిహ్నం ఉన్న కూడి, (-) చిహ్నం ఉన్న తీసివేయగా ఈ పైన ప్రదేశములకు లగ్నాంత్యాలు భారతకాలమానం (ఐఎస్‌టి)లో వచ్చును.

Dr. Ayyagari Padmaja Rani

షష్టి పర్వాత్మక కాలమానం

1.	ప్రభవ	1867	1927	1987	2047	21.	సర్వజిత్	1887	1947	2007	2067	41.	ప్లవంగ	1907	1967	2027	2087
2.	విభవ	1868	1928	1988	2048	22.	సర్వధారి	1888	1948	2008	2068	42.	కీలక	1908	1968	2028	2088
3.	శుక్ల	1869	1929	1989	2049	23.	విరోధి	1889	1949	2009	2069	43.	సౌమ్య	1909	1969	2029	2089
4.	ప్రమోద	1870	1930	1990	2050	24.	వికృతి	1890	1950	2010	2070	44.	సాధారణ	1910	1970	2030	2090
5.	ప్రజోత్పత్తి	1871	1931	1991	2051	25.	ఖర	1891	1951	2011	2071	45.	విరోధికృత్	1911	1971	2031	2091
6.	అంగీరస	1872	1932	1992	2052	26.	నందన	1892	1952	2012	2072	46.	పరీభావి	1912	1972	2032	2092
7.	శ్రీముఖ	1873	1933	1993	2053	27.	విజయ	1893	1953	2013	2073	46.	పరీభావి	1912	1972	2032	2092
8.	భావ	1874	1934	1994	2054	28.	జయ	1894	1954	2014	2074	48.	ఆనంద	1914	1974	2034	2094
9.	యువ	1875	1935	1995	2055	29.	మన్మథ	1895	1955	2015	2075	49.	రాక్షస	1915	1975	2035	2095
10.	ధాతు	1876	1936	1996	2056	30.	దుర్ముఖి	1896	1956	2016	2076	50.	నల	1916	1976	2036	2096
11.	ఈశ్వర	1877	1937	1997	2057	31.	హేవళంబి	1897	1957	2017	2077	51.	పింగళ	1917	1977	2037	2097
12.	బహుధాన్య	1878	1938	1998	2058	32.	విళంబి	1898	1958	2018	2078	52.	కాళయుక్త	1918	1978	2038	2098
13.	ప్రమాది	1879	1939	1999	2059	33.	వికారి	1899	1959	2019	2079	53.	సిద్ధార్థ	1919	1979	2039	2099
14.	విక్రమ	1880	1940	2000	2060	34.	శార్వరి	1900	1960	2020	2080	54.	రౌద్రి	1920	1980	2040	2100
15.	విషు	1881	1941	2001	2061	35.	ప్లవ	1901	1961	2021	2081	55.	దుర్మతి	1921	1981	2041	2101
16.	చిత్రభాను	1882	1942	2002	2062	36.	శుభకృత్	1902	1962	2022	2082	56.	దుందుభి	1922	1982	2042	2102
17.	స్వభాను	1883	1943	2003	2063	37.	శోభకృత్	1903	1963	2023	2083	57.	రుధిరోద్గారి	1923	1983	2043	2103
18.	తారణ	1884	1944	2004	2064	38.	క్రోధ	1904	1964	2024	2084	58.	రక్తాక్షి	1924	1984	2044	2104
19.	పార్థివ	1885	1945	2005	2065	39.	విశ్వావసు	1905	1965	2025	2085	59.	క్రోధన	1925	1985	2045	2105
20.	వ్యయ	1886	1946	2006	2066	40.	పరాభవ	1906	1966	2026	2086	60.	అక్షయ	1926	1986	2046	2106

Dr. Adupuganti Pradeep Rao

శుభ శాంతి ప్రక్రియలు

గండ నక్షత్రములలో శిశు జననమైనప్పుడు చెడు నక్షత్రము చెడుసమయముల యందు స్త్రీలకు ప్రథమ రజస్వల అయినప్పుడు, శాంతులు చేయవలెను.

1. ఆజ్యవేక్షణము : నూనెలో ముఖము చూచుట అని అర్థము. ఇత్తడి, కంచు, మట్టి పాత్రలలో తగినంత నువ్వుల నూనెను పోసి అందులో రాగి పైస ఉంచాలి. ఇట్టి రాగి పాత్రను ఒకచోట నుంచి దంపతులు సంకల్ప పూర్వకముగా ముందు గణపతిని పూజించి పిమ్మట నూనె పోసిన పాత్రను పూజించాలి. ఆ నూనెలో ఒకరి ముఖమును మరియొకరు చూడవలయును. శిశు ముఖమును కూడ చూడవలయును.

2. రుద్రాభిషేకము : గోచారమున శని దుష్టస్థానములలో ఉన్నప్పుడు, చెడు నక్షత్రములలో శిశువు జన్మించినప్పుడు, కష్టకాలము ఉన్నప్పుడు రుద్రాభిషేకము చేయించుకొనవలయును. స్తోమతకు సమయమునకు తగునట్లుగా బ్రాహ్మణులను నియమించుకొని మహన్యాస పూర్వముగా 11 పర్యాయములుగాని, 121 పర్యాయములుగాని శివాభిషేకము చేయించవలయును. యధాశక్తిగా అభిషేకము చేయించాలి. 108 నామములతోగాని, 1008 నామములతోగాని పూజించాలి. పిమ్మట బ్రాహ్మణులను భోజన, తాంబూల, దక్షిణలతో సంతోషపరచి వారి ఆశీస్సులు పొందవలయును.

3. సూర్య నమస్కారములు : రాగిచెంబు, రాగిపాత్ర, రాగి పళ్ళెము, రాగి ఉద్ధరణి, ఎర్రని పువ్వులు, ఎర్రనిపట్టువస్త్రము కావలయును. అరుణ మంత్రమును ఒంటికాలిపై నిలబడి అరుణము పారాయణ చేయవలయును. ఇందులకు యధాశక్తిగా బ్రాహ్మణులను నియమించి సంతర్పణలతో యధాశక్తి దక్షిణ తాంబూలములతో సంతృప్తి పరచవలయును. ఆ సమయమున రామాయణము నందలి ఆదిత్య హృదయమును ముమ్మారు పారాయణ చేయించిన రుగ్మత-శ్వేతము మున్నగునవి తొలగి ఆరోగ్యవంతులై తేజోవంతులగుదురు.

4. మృత్యుంజయ జపము : జాతకమున దుష్టదశలు సమయమున అనారోగ్యంగా యుండగను, గోచారముకూడా మిక్కిలి చెడ్డదిగా ఉన్నప్పుడు, ఏక్సిడెంటు ప్రమాదములు వచ్చినప్పుడు మృత్యుంజయ జపము మంచిది. శక్త్యనుసారముగా వేదపండితులను నియమించి లక్షపర్యాయములు మృత్యుంజయ జపమును సాంప్రదాయముగా చేయించవలయును. ఇట్లు చేసిన అపమృత్యుదోషము తప్పును.

5. నక్షత్ర జపము : జన్మ నక్షత్రముగాని - రజస్వల నక్షత్రముగాని దుష్టమయినపుడు 8 వాక్యములు గల మంత్రమును 8 వేలు జపము చేయించవలయును. ఆ నక్షత్రమునకు వెనుకటి ముందు నక్షత్రములకు 8 వందల చొప్పున జపము చేయించి తర్పణము, హోమము, దానములను ఇచ్చి యధాశక్తిగా సమారాధన చేసి తాంబూల దక్షిణలతో బ్రాహ్మణులను తృప్తి పరచి వారి ఆశీస్సులు పొందవలయును.

6. నవగ్రహ జపము : శక్త్యనుసారము బ్రాహ్మణులను నియమించి తొమ్మిది గ్రహములలో దుష్టమైన గ్రహములకు, ఆ గ్రహ దశా సంవత్సరముల అనుసరించి అన్ని వేల పర్యాయములు ఆయా గ్రహములకు జపము చేయించి తర్పణ హోమదానముల నాచరించి యధాశక్తిగా సమారాధన తాంబూల దక్షిణలతో తృప్తి పరచవలయును.

7. హోమము : నవగ్రహ మంత్రములతోను, జపము చేయించిన నక్షత్ర మంత్రముతోను గ్రహమునకు చెప్పిన సమిధలతోను (లేక) ద్రవ్యములతో భక్తితో హోమగుండమున హోమము చేయవలయును.

Downloaded from Padmavathi Panchangam

8. సువాసినీ పూజ : ప్రత విధానములో చెప్పబడినంతమంది ముత్తైదువులను నియమించి, వారందరకు అభ్యంగనము చేయించి పాదములకు పసుపు రాసి యధాశక్తిగా పిండి వంటలతో భోజనము పెట్టి, తాంబూలము, చీర, రవికెలగుడ్డ, పువ్వులు, పండ్లు, గాజులు, కాటుక మున్నగునవి సమర్పించి ఆ ముత్తైదువుల పాదములకు నమస్కరించి వారి ఆశీస్సులను పొందవలయును.

9. సమారాధనము : పైన తెలిపిన జపము, తర్పణము, హోమము, పూజలు చేయించినపుడు షడ్రసోపేతమైన వంటకములతో బ్రాహ్మణ సమారాధనము చేయాలి.

మాసాధిపతులు – దైవనామములు

మాసం	పురుషనామము	స్త్రీనామము
చైత్ర	కృష్ణుఁ	భూదేవీ
వైశాఖ	అనంతుఁ	కల్యాణీ
జ్యేష్ఠ	అచ్యుతుఁ	సత్యభామా
ఆషాఢ	చక్రీ	పుణ్యవతీ
శ్రావణ	వైకుంఠుఁ	రూపిణీ
భాద్రపద	జనార్దనుఁ	ఇందుమతీ
ఆశ్వయుజ	ఉపేంద్రుఁ	చంద్రావతీ
కార్తిక	యజ్ఞపురుషుఁ	లక్ష్మీ
మార్గశిర	వాసుదేవుఁ	వాగ్దేవి
పుష్య	హరిుఁ	పద్మావతీ
మాఘ	గోవిందుఁ	శ్రీదేవి
పాల్గున	పుండరీకాక్ష	సావిత్రీ

శ్రీ రుద్రసమక త్రిశతీ నామావళి

ఈ నామావళితో శివునికి అభిషేకం చేసి అరకేజీ నల్ల నువ్వులతో పూజ చేసి పావుకేజి బెల్లం నివేదించి ఆ నువ్వులు బెల్లం కలిపి చిమ్మిలిగా ఆవుకి పెట్టడం మంచిది. దాని వలన సకల పాపపరిహారం, సర్వరోగ నివారణ, అపమృత్యు దోషనివారణ, సకలశుభాలు చేకూరుతాయి. ఏలినాటి శని, అష్టమశని, అర్థాష్టమశని, శనిదశాదోష నివారణ పొందవచ్చు.

ఓం రుద్రమన్యవే నమః	ఓం పశూనాం పతయే నమః	ఓం అహంత్యాయ నమః
ఓం రుద్రేషవే నమః	ఓం సస్పింజరాయ నమః	ఓం వనానాం పతయే నమః
ఓం రుద్ర ధన్వనే నమః	ఓం త్విషీమతే నమః	ఓం రోహితాయ నమః
ఓం రుద్రబాహుభ్యాం నమః	ఓం పథీనాంపతయే నమః	ఓం స్థపతయే నమః
ఓం నీలగ్రీవాయ నమః	ఓం బభ్లుశాయ నమః	ఓం వృక్షాణాం పతయే నమః
ఓం సహస్రాక్షాయ నమః	ఓం వివ్యాధినే నమః	ఓం మంత్రిణే నమః
ఓం మీఢుషే నమః	ఓం అన్నానాంపతయే నమః	ఓం వాణిజాయ నమః
ఓం తేభ్యో నమః	ఓం హరికేశాయ నమః	ఓం కక్షాణాం పతయేనమః
ఓం ఆయుధాయ నమః	ఓం ఉపవీతినే నమః	ఓం భువంతయే నమః
ఓం అనాతతాయ నమః	ఓం పుష్టానాంపతయే నమః	ఓం వారివస్కృతాయ నమః
ఓం దృష్ణవే నమః	ఓం భవస్య హేత్యై నమః	ఓం ఓషధీనాంపతయేనమః
ఓం హిరణ్యబాహవే నమః	ఓం జగతాం పతయే నమః	ఓం ఉచ్చైర్ఘోషాయ నమః
ఓం సేనాన్యే నమః	ఓం రుద్రాయ నమః	ఓం ఆక్రందయతే నమః
ఓం దిశాం చ పతయే నమః	ఓం ఆతతావినే నమః	ఓం పత్తీనాంపతయే నమః
ఓం దృక్షేభ్యో నమః	ఓం క్షేత్రాణాం పతయే నమః	ఓం కృత్స్నవీతాయ నమః
ఓం హరికేశేభ్యో నమః	ఓం సూతాయ నమః	ఓం ధావతే నమః

Dr Pappuganti Padma Rani

ఓం సత్త్వనాంపతయే నమః	ఓం ఉగణాభ్యో నమః	ఓం కర్మారేభ్యో నమః	ఓం హ్రస్వాయ నమః	ఓం బుధ్నియాయ నమః
ఓం సహమానాయ నమః	ఓం తృగ్ంహతీభ్యో నమః	ఓం పుంజిష్టేభ్యో నమః	ఓం వామనాయ నమః	ఓం సోభ్యాయ నమః
ఓం నివ్యాధినే నమః	ఓం గృత్సేభ్యో నమః	ఓం నిషాదేభ్యో నమః	ఓం బృహతే నమః	ఓం ప్రతిసర్యాయ నమః
ఓం ఆవ్యాధినీనాంపతయే నమః	ఓం గృత్సపతిభ్యో నమః	ఓం ఇషుకృద్భ్యో నమః	ఓం వర్షీయసే నమః	ఓం యామ్యాయ నమః
ఓం కకుభాయ నమః	ఓం వ్రాతేభ్యో నమః	ఓం ధన్వకృద్భ్యో నమః	ఓం వృద్ధాయ నమః	ఓం క్షేమ్యాయ నమః
ఓం నిషంగిణే నమః	ఓం వ్రాతపతిభ్యో నమః	ఓం మృగయుభ్యో నమః	ఓం సంవృధ్వనే నమః	ఓం ఊర్వ్యాయ నమః
ఓం స్తేనానాంపతయే నమః	ఓం గణేభ్యో నమః	ఓం శ్వనిభ్యో నమః	ఓం అగ్రిగాయ నమః	ఓం ఖల్యాయ నమః
ఓం నిషంగిణే నమః	ఓం గణపతిభ్యో నమః	ఓం శ్వభ్యో నమః	ఓం ప్రథమాయ నమః	ఓం శ్లోక్యాయ నమః
ఓం ఇషుధిమతే నమః	ఓం విరూపేభ్యో నమః	ఓం శ్వపతిభ్యో నమః	ఓం ఆశవే నమః	ఓం అవసాన్యాయ నమః
ఓం తస్కరాణాంపతయే నమః	ఓం విశ్వరూపేభ్యో నమః	ఓం భవాయ నమః	ఓం అజిరాయ నమః	ఓం వన్యాయ నమః
ఓం వంచతే నమః	ఓం మహద్భ్యో నమః	ఓం రుద్రాయ నమః	ఓం శ్రీఘ్రియాయ నమః	ఓం కక్ష్యాయ నమః
ఓం పరివంచతే నమః	ఓం క్షుల్లకేభ్యో నమః	ఓం శర్వాయ నమః	ఓం శీభ్యాయ నమః	ఓం శ్రవాయ నమః
ఓం స్తాయూనాంపతయే నమః	ఓం రథిభ్యో నమః	ఓం పశుపతయే నమః	ఓం ఊర్మ్యాయ నమః	ఓం ప్రతిశ్రవాయ నమః
ఓం నిచేరవే నమః	ఓం అరథేభ్యో నమః	ఓం నీలగ్రీవాయ నమః	ఓం అవస్వన్యాయ నమః	ఓం ఆశుషేణాయ నమః
ఓం పరిచరాయ నమః	ఓం రథేభ్యో నమః	ఓం శతికంఠాయ నమః	ఓం స్రోతస్యాయ నమః	ఓం ఆశురథాయ నమః
ఓం అరణ్యానాంపతయే నమః	ఓం రథపతిభ్యో నమః	ఓం కపర్దినే నమః	ఓం ద్వీప్యాయ నమః	ఓం శూరాయ నమః
ఓం సృకావిభోయ నమః	ఓం సేనాభ్యో నమః	ఓం వ్యుప్తకేశాయ నమః	ఓం జ్యేష్ఠాయ నమః	ఓం అవభిందతే నమః
ఓం జిఘాగ్ంసద్భ్యో నమః	ఓం సేనానిభ్యో నమః	ఓం సహస్రాక్షాయ నమః	ఓం కనిష్ఠాయ నమః	ఓం వర్మిణే నమః
ఓం ముష్ణతాంపతయేనమః	ఓం క్షత్తృభ్యో నమః	ఓం శతధన్వనే నమః	ఓం పూర్వజాయ నమః	ఓం పరూథినే నమః
ఓం అసిమద్భ్యో నమః	ఓం సంగృహీతృభ్యో నమః	ఓం గిరిశాయ నమః	ఓం అపరజాయ నమః	ఓం బిల్మినే నమః
ఓం నక్తంచరద్భ్యో నమః	ఓం తక్షభ్యో నమః	ఓం శిపివిష్టాయ నమః	ఓం మధ్యమాయ నమః	ఓం కవచినే నమః
ఓం ఆవ్యాధినీభ్యో నమః	ఓం రథకారేభ్యో నమః	ఓం మీఢుష్టమాయ నమః	ఓం అపగల్భాయ నమః	ఓం శ్రుతాయ నమః
ఓం వివిధ్యంతీభ్యో నమః	ఓం కులాలేభ్యో నమః	ఓం ఇషుమతే నమః	ఓం జఘన్యాయ నమః	ఓం శ్రుతసేనాయ నమః

Dr Eduubuda Padmaja Rani

ఓం దుందుభ్యాయ నమః	ఓం మేఘ్యాయ నమః	ఓం మయోభవే నమః	ఓం గృహ్యాయ నమః	ఓం విక్షీణకేభ్యోయ నమః
ఓం అహనన్యాయ నమః	ఓం విద్యుత్యాయ నమః	ఓం శంకరాయ నమః	ఓం తల్ప్యాయ నమః	ఓం విచిన్వత్కేభ్యో నమః
ఓం ధృష్ణవే నమః	ఓం ఈధ్రియాయ నమః	ఓం మయస్కరాయ నమః	ఓం గేహ్యాయ నమః	ఓం అనిర్హతేభ్యో నమః
ఓం ప్రమృశ్యాయ నమః	ఓం ఆతప్యాయ నమః	ఓం శివాయ నమః	ఓం కాట్యాయ నమః	ఓం ఆమీవత్కేభ్యో నమః
ఓం దూతాయ నమః	ఓం వాత్యాయ నమః	ఓం శివతరాయ నమః	ఓం గహ్వరేష్ఠాయ నమః	ఓం రుద్రాయ నమః
ఓం ప్రహితాయ నమః	ఓం రేష్మియాయ నమః	ఓం తీర్థ్యాయ నమః	ఓం ప్రదయ్యాయ నమః	ఓం తపసే నమః
ఓం నిషంగిణే నమః	ఓం వాస్తవ్యాయ నమః	ఓం కూల్యాయ నమః	ఓం నివేష్ప్యాయ నమః	ఓం కపర్దినే నమః
ఓం ఇషుధిమతే నమః	ఓం వాస్తుపాయ నమః	ఓం పార్యాయ నమః	ఓం పాంసవ్యాయ నమః	ఓం ద్విపదే నమః
ఓం తీక్ష్ణేషవే నమః	ఓం సోమాయ నమః	ఓం అవార్యాయ నమః	ఓం రజస్యాయ నమః	ఓం చతుష్పదే నమః
ఓం ఆయుధినే నమః	ఓం రుద్రాయ నమః	ఓం ప్రతరణాయ నమః	ఓం శుష్మ్యాయ నమః	ఓం గోష్ఠ్నె నమః
ఓం స్వాయుధాయ నమః	ఓం తామ్రాయ నమః	ఓం ఉత్తరణాయ నమః	ఓం హరిత్యాయ నమః	ఓం పూరుషఘ్నె నమః
ఓం సుధన్వనే నమః	ఓం అరుణాయ నమః	ఓం ఆతార్యాయ నమః	ఓం లోప్యాయ నమః	ఓం క్షయద్వీరాయ నమః
ఓం స్రుత్యాయ నమః	ఓం శంగాయ నమః	ఓం ఆలాద్యాయ నమః	ఓం ఉలప్యాయ నమః	ఓం భగవతే నమః
ఓం పథ్యాయ నమః	ఓం పశుపతయే నమః	ఓం శష్ప్యాయ నమః	ఓం ఊర్వ్యాయ నమః	ఓం పృథివ్యాం రుద్రేభ్యో నమః
ఓం కాట్యాయ నమః	ఓం ఉగ్రాయ నమః	ఓం ఫేన్యాయ నమః	ఓం సూర్యాయ నమః	ఓం అంతరిక్షే రుద్రేభ్యో నమః
ఓం నీప్యాయ నమః	ఓం భీమాయ నమః	ఓం సికత్యాయ నమః	ఓం పర్ణ్యాయ నమః	ఓం దివి రుద్రేభ్యో నమః
ఓం సూద్యాయ నమః	ఓం అగ్రేవధాయ నమః	ఓం ప్రవాహ్యాయ నమః	ఓం పర్ణశద్యాయ నమః	ఓం అన్నేషుభ్యో నమః
ఓం సరస్యాయ నమః	ఓం దూరేవధాయ నమః	ఓం ఇరిణ్యాయ నమః	ఓం అసగురమాణాయ నమః	ఓం వాతేషుభ్యో నమః
ఓం నాద్యాయ నమః	ఓం హంత్రే నమః	ఓం ప్రపథ్యాయ నమః	ఓం అభిఘ్నతే నమః	ఓం వర్షేషుభ్యో నమః
ఓం వైశంతాయ నమః	ఓం హనీయసే నమః	ఓం కింశిలాయ నమః	ఓం అక్ష్ణిదతే నమః	ఓం దశప్రాచీభ్యో నమః
ఓం కూప్యాయ నమః	ఓం వృక్షేభ్యో నమః	ఓం క్షయణాయ నమః	ఓం ప్రక్ష్ణిదతే నమః	ఓం దశదక్షిణాభ్యో నమః
ఓం అవట్యాయ నమః	ఓం హరికేశేభ్యో నమః	ఓం కపర్దినే నమః	ఓం కిరికేభ్యో నమః	ఓం దశప్రతీచీభ్యో నమః
ఓం వర్ష్యాయ నమః	ఓం తారాయ నమః	ఓం పులస్తయే నమః	ఓం దేవానాగ్ం నమః	ఓం దశోదీచీభ్యో నమః
ఓం అవర్ష్యాయ నమః	ఓం శంభవే నమః	ఓం గోష్ఠ్యా నమః	ఓం హృదయేభ్యే నమః	ఓం దశోర్ధ్వాభ్యో నమః

Dr. Eduupuganti Padmaja Rani

ద్వాదశ లగ్నాలు – లక్షణాలు

మేష లగ్నము లక్షణాలు

వీరు మధ్య దేహము గలవారై బక్కపలచగా నుందురు. విశాలమగు ముఖము, పొడవైన మెడ, బిరుసు వెంట్రుకలు కల్గియుందురు. సన్నని చుబుకము కల్గియుందురు. ఒత్తగు కనుబొమలు, కొద్ది పసుపు రంగు కండ్లు కలిగి నిశితమగు దృష్టి కలిగి యుందురు. వీరికి ప్రాణశక్తి ఓజస్సు తగినంతగా నుండును. వీరు సాధారణముగా శిరోసంబంధమైన అనారోగ్యములుగాని, ఉదరసంబంధమైన అనారోగ్యములు గాని గల్గియుందురు. వీరి శరీరమునందు కళ్ళు, కత్తి, అగ్ని మొదలగువానిచే తగిలిన దెబ్బలకు సంబంధించిన గుర్తులుండును, వీరికి ఓరిమి తక్కువగా నుండును. తరచు ఆలోచనల వలన నిద్ర సరిగా పట్టదు. శిరస్సు, ముఖము మొదలగు ప్రదేశములందు కురుపులు మొదలగువానికి సంబంధించిన గుర్తులుండును. చర్మ సంబంధమైన అనారోగ్యములకు అవకాశమున్నది. శరీరము ఉష్ణతత్వము కలిగి తరచుగా వేడిగా ఉండును. శారీరకమగు శక్తి అధికముగా నుండును. ప్రతి పనియందు చొరవ కలిగి యుందురు. ప్రతి విషయమునందు ఆసక్తి కనబరచెదరు. ఉత్సాహముతో మెలగెదరు. స్వాతంత్ర్యాభిలాష అధికముగా నుండుట వలన ఇతరులకు మూర్ఖత్వముగా భాసించును. శరీరము సన్నగా నున్నప్పటికిని పుష్టి కలిగి శక్తిమంతమై యుందును. ధైర్యము అధికముగా నున్నందు వలన ప్రతిపనిని ముందు వెనుకలాలోచింపక ఆకస్మికముగా ప్రారంభించెదరు. అత్యాశ వలన శ్రమకు మించిన ఫలితము నాశించి, ఆశించిన ప్రయోజనము సిద్ధింపక వ్యాకులపడెదరు. మనస్సు నిలకడగా నుండక చంచలమై ఏకాగ్రత కోల్పోయినందు వలన ప్రారంభించిన పనులను కొన్నింటిని మధ్యలోనే విడిచి నష్టపోవుదురు. అందుచే వీరు ఆరంభించిన పని పూర్తి చేయుటయందు పట్టుదల కలిగి యుండవలెను.

వీరికి తెలివితేటలు అధికముగా యుండును. ఎదుటివారిలోని దోషములను సులభముగా గుర్తించగలిగి యుందురు. ఆ లక్షణము వలన విరోధములు ఏర్పడుచుండును. తగాదాలకు వీరు వెనుదీయరు. కోపము వీరికి అతిశీఘ్రముగా వచ్చును. సహనము తక్కువ యగుట వలన ఎదుటివారి ఆధిపత్యమును అంగీకరింపలేరు. కొన్ని సమయములలో యుక్తాయుక్తములను ఆలోచింపకయే ఒడిదుడుకు తనముతో సాహసించి ప్రవర్తించెదరు. వీరి ఆలోచన ఒక క్రమంలో పెట్టుకొనినచో అధికముగా విజయములను సాధింపగలరు. దుష్టులతో సహవాసము వలన వీరు కొన్ని నష్టములను ఎదుర్కొనవలసి వచ్చును. వీరు తమ శక్తిని ఒకే లక్ష్యముపై కేంద్రికరించుట వలన సత్ఫలితములను సాధించగలరు. వీరు మనస్సును, వాక్కును నియంత్రించుకొనవలసి యుండును. నిర్భయముగా ఉన్నదున్నట్టు ఎదుటివారితో మాటలాడగలరు. లాభనష్టాలతో సంబధం లేకుండ ధైర్యంగా కార్యరంగంలోకి దూకి ఉద్రేకముతో పనిని చేయుచుందురు. వీరిలో దాతృత్వమున్నను, ఎదుటివారి వలన తమకు ఉపకారముంటేనే వారికి ఉపకరింతురు. వీరి ఖర్చు దుబారాగా ఉండును. వీరు ఏకాగ్రంగా ఆలోచించిన సందర్భాలలో క్రొత్తక్రొత్త విషయములు స్ఫురించు చుండును. ఇతరుల అభివృద్ధిని చూచినపుడు వారిని అతిక్రమించాలనే పట్టుదల కల్గియుందురు. గాని మరియొక కార్యమునందు ఆసక్తులైనపుడు ఇదివరలో ప్రారంభించిన కృషిని వదలి వేయుదురు. వీరికి రవి గురులు శుభులు. బుధ, శుక్ర, శనులు దోషులు. వీరు ఏ విషయమునైనను త్వరితముగా గ్రహింపగలరు. అట్లే త్వరితముగా తమ అభిప్రాయములను మార్చుకొనుచుందురు. హక్కులకై పోరాడే లక్షణము కలిగి యున్నందు వలన పలువురు వీరి నాయకత్వమును కోరుచుందురు. రాజకీయములందు వీరికి అభిలాష ఉండును. ఎవరితోడనైనను సంభాషించునపుడు తామే అధికముగా మాటలాడుచుందురు. ఏవిషయమునైనను వెంటనే తేర్చి నిర్ణయమును నిష్కర్షగా చెప్పెదరు. నిగూఢవిషయమును గూడ కనిపెట్టగల నేర్పు వీరికుండును. వీరు పనిచేయుటకంటె చేయించుటయందు దక్షత కలిగి వ్యవహరించెదరు. వీరికి చిన్నతనమున కష్టములున్నను, రానురాను సుఖానుభవములు పెరుగును. వీరికి ఆలోచన కంటె స్వేచ్ఛ అధికముగా ఇష్టమగును. తమ మనస్సునకు న్యాయమని తోచిన ఏ కార్యమునైనను సమర్థింతురు. ఏ పనిలోనైనను ఉన్నతస్థితిని సంపాదించుట యందు కాంక్ష గలిగి కృషి చేసెదరు. వీరి పట్టుదల యొక్క స్వభావము తన చుట్టూ ఉన్న వారిని అతిక్రమించాలనే కాంక్షతో ముడిపడి యుండును. గాన ఏ కార్యములోనైనను విజయము సంభవింపవలెనన్న వీరికి పోటీ అవసరమని తోచుచున్నది. విద్య మొదలగు విషయమలలో ఈ పోటీ తత్వము వీరి విజయమునకు కారణమగును.

వీరు పట్టుదలకు ప్రాముఖ్యమిచ్చి, ఆలోచనకు తక్కువ ప్రాముఖ్యమిచ్చి అనవసరపు ఖర్చులు చేయుటకు గూడ వెనుకాడక నష్టపోవుచుందురు. ఎదుటివారి కష్టములకు కరిగి వారికి ఉపకారము చేయుదురు. కాని ఆ ఉపకారమును వారు కృతజ్ఞత

చూపులలేదని భావింతురు. 45 సంవత్సరముల ప్రాంతమున కళత్రభావమునకు అనారోగ్యము సంభవించుటకు అవకాశము గలదు. వీరికి కోపము కలిగించినవారిని అణగద్రొక్కుటకు తీవ్రముగా యత్నింపగలరు. పందెములు, జుదములు వీరి మనస్సు నాకర్షించును గాని వాని యందు వీరు ధనము అతి సులభముగా నార్జించగలరు. ఆ ధైర్యము తోడనే అధికముగా వ్యయము చేయు స్వభావము కలిగి యుందురు. వీరికి అప్పులు సులువుగా లభించును. ఆస్తి, ధనము మొదలగువానికి సంబంధించిన లావాదేవీలు వీరికి ఉండును. వీరికి తరచుగా స్త్రీలతో కలహము సంభవించు చుండును. వీరికి సోదరులతో అభిప్రాయ భేదములుండును. విద్యలో విఘ్నములు సంభవించును. జన్మస్థలమునకు దూరముగా స్థిరపడుట వీరికి యోగదాయకము. వీరి సంతానమునకు 3 సంవత్సరముల లోపు అనారోగ్యము లుండును. వీరికి వేడి, కారము గల పదార్థములందు ప్రీతి అధికము. నీటి ప్రయాణములందు ఆసక్తి యుండదు. కొంత వరకు భయము లేదా అనిష్టము ఉండును. తీవ్రమైన తలనొప్పులు, కంటికి అనారోగ్యము కలుగ వచ్చును. మిత్రులు లేదా తమను అనుసరించేవారు అధికముగా నుందురు. ఒకరు తమకు అనుకూలముగా ప్రవర్తింపవలెనేగాని, ఒకరికి తాము అనుకూలముగా ప్రవర్తించుట వీరికి ఇష్టముండదు.

వృషభ లగ్నము లక్షణాలు

వీరి స్థిరమైన అభిప్రాయములు కల్గియుందురు. పట్టిన పట్టు విడువకుండుట, తన మనసులోని భావములు ఎదుటివారికి తెలియనీయకుండుట వీరిలో కాననగును. తరచుగా తన మనస్సులో నున్న అభిప్రాయములకు వ్యతిరేకముగా వాదింతురు. త్వరగా కోపము రాదు. సౌమ్యముగా ప్రవర్తింపగలరు. ఎదుటివారు చెప్పినది కాదనరుగాని తమ ఇష్ట ప్రకారమే ప్రవర్తింతురు. లక్ష్యసాధనలో ఎంతకాలమైననూ కష్టమైనను లెక్కచేయక లక్ష్యసిద్ధిని పొందెదరు. పొరపాటు లేకుండ యథావిధిగా పనులను నెరవేర్చి జయము సాధించెదరు. కాలమునకు ప్రాముఖ్యము నిత్తురు. ఇతరుల తప్పులను గ్రహించుటయందు నేర్పు కలిగియుందురు. సూక్ష్మ విషయములను సైతము జాగ్రత్తగా పరిశీలించుటయందు ఆసక్తి కలిగి యుందురు. ఎంతటి శ్రమను ఓర్చుకొనినను సుఖము, పరిశుభ్రత, ఇంద్రియతృప్తి, రుచి అనువానికి ప్రాముఖ్యమునిత్తురు. తమ వస్తువులు, ఆస్తిపాస్తులలో గడ్డిపరకనుగూడ లెక్కింతురు. ధన, వస్తు, లాభము, గౌరవము వీరికి ముఖ్యము. అతిశ్రమ, అతిభోజనము అనారోగ్య కారణములగును. కొంత స్థిరాస్తి ఉండును. కొంత కోర్టు మున్నగు వ్యవహారములలో నష్టపోవుదురు. ఆకస్మిక ధనలాభములుగాని, శ్రమ రహితాదాయములుగాని లభించును. సంప్రదాయము, సాంఘిక గౌరవము ముఖ్యముగా భావింతురు. సోదరవర్గ మూలకమైన కష్టనష్టములు కల్గును. ఒక సంతతికి నష్టమో, దీర్ఘ అనారోగ్యమో కల్గుటకు అవకాశమున్నది. ప్రభుత్వోద్యోగమున రాణింపు ఉండదు. మొదటి సగము జీవితము తరువాత స్థానచలనము, అభివృద్ధి కలుగును. జీవించు పద్ధతి తానున్న స్థితికంటె ధనవంతులుగా ఇతరులను భ్రమింపజేయును. 40 సంవత్సరములకు వీరు సంపదతో స్థిరపడగలరు. స్నేహితుల సంఖ్య అధికముగా నుండును. వీరికి ప్రత్యక్ష శత్రువులుందురు. వీరికి ఆరోగ్యమునందు శ్రద్ధ అధికముగా నుండును.

వీరు మధ్య దేహము గలవారై విశాలముఖము గలవారై యుందురు. లావైన మెడ నల్లని తలవెంట్రుకలు కలిగియుందురు. కాంతిమంతమైన కన్నులు, సుందరమైన స్వరూపము, ఉన్నతమైన భుజములు కల్గియుండుట, పుష్టిగల శరీరముతో నిండుగా కనిపింతురు. కంఠస్వరము, హృదయము బలహీనముగా నుండును. వీరు సామాన్యముగా కంఠసంబంధమైన స్వరపేటికకు సంబంధించిన అనారోగ్యములు కలిగి యుందురు. సంగీతమందు వీరికి ఆసక్తి అధికము. ఆభరణముల యందును ఆసక్తి కలిగి యుందురు. తమకు తోచినట్లు ప్రవర్తించుటయే గాని ఇతరుల సలహాలను ఆశింపరు. తమ మనోగతాభిప్రాయము ఇతరులకు తెలియకుండునట్లు ప్రవర్తింతురు. ఏ పనినైనను తొందరపాటు లేక నిదానముగా నిర్వహింతురు. ఓర్పు వీరి ముఖ్య లక్షణము.

వీరికి సుఖములయందు ఆసక్తి అధికము. వీరు సుఖము కొరకు ఎంతకాలమైనను వేచియుండగలరు. అనేకమంది స్నేహితులను కలిగియుందురు. వీరికి భూమిగాని, ధనముగాని ఆకస్మికముగా లభించగలదు. ఇతరులయందు జాలి అధికముగా కలిగియుందురు. వీరు చేయు పనుల విషయములో గూడ జాలి ప్రాముఖ్యము వహించును. పరోపకార చింతన అధికముగా నుండును. వీరు బాల్యమునందు అనేక కష్టములను పొందినప్పటికిని, యౌవన, వార్ధక్యములందు సుఖసంతోషములను సమకూర్చుకొని ప్రశాంతముగా జీవింతురు.

వీరిలో ఓర్పు అధికముగా నున్నప్పటికిని కోపము తీవ్రముగనే ఉండును. ఆ

తీవ్రతను పైకి కనిపించనీయక మిక్కిలి జాగ్రత్త పడగలరు. ధన విషయములో మిక్కిలి జాగ్రత్త గలిగియుందురు. అట్టి జాగ్రత్తతో కూడ బెట్టిన ధనము నమ్మిన మిత్రుల వలన నష్టపోవుటకు అవకాశముండుటచే మిత్రుల విషయములో జాగ్రత్త పడవలసి యున్నది. మధుర పదార్థములందు వీరికి అధికముగా ప్రీతియుండును. ఆశ అధికమైనను ఇతరులను పీడించెడది కాదు. వీరికి శ్లేష్మసంబంధమైన అనారోగ్యములకు అవకాశము గలదు.

మిథున లగ్నము లక్షణాలు

వీరిది మృదువైన స్వభావము. ఇతరుల అభిప్రాయములకు అనుగుణముగ ప్రవర్తింపగలరు. ఎదుటివారి కష్టసుఖములను గూర్చి బాగుగా ఆలోచించగలరు. పరిస్థితులకు అనుగుణముగా ప్రవర్తింపగలరు. చురుకుదనము కల్గి పనులను సామర్థ్యముతో, నైపుణ్యముతో ఆచరింపగలరు. కాని చొరవ తక్కువగా నుండును. ఏపనిచేస్తే ఏ రకమైన ఇబ్బందులు కలుగునో అనే సంశయము అధికముగా నుండును. కోపమును త్వరగా పొంది కోపము తగ్గిన తరువాత మిక్కిలి బాధ పడెదరు. వీరిలో సృనాత్మక శక్తి అధికముగా నుండును. నూతనాంశములను కనుగొనుట, ప్రతి అంశమునందలి లోతులను కనుగొనుట, చట్టం, న్యాయం, ధర్మశాస్త్రం మొదలగు విషయములలో సూక్ష్మవిషయములను గ్రహింపగల్గుట తగువులలో న్యాయము చెప్పుట, సంధిచేయుట, లౌక్యముగా మాటలాడి జనమును ఆకర్షించుట, ధనసంపాదనలో నైపుణ్యము కలిగియుండుట, జాగ్రత్త, పరిశీలనా నైపుణ్యము, ఎదుటివారిలోని లోపమును కనుగొనుట మొదలగు గుణములు కలిగియుందురు. పని సానుకూలముగా సాగుచున్నంతసేపు వీరు అసాధారణ ప్రజ్ఞావంతులై మెలగెదరు. భయము కలిగినను, క్రొత్తవ్యక్తులతో మాటలాడవలసి వచ్చినను, కోపము వచ్చినను, పరిస్థితులు అనుకూలముగా లేకున్నను, తడబాటు, అయోమయ స్థితి మొదలగునవి ఏర్పడి ఏమి చేయుచున్నాము? ఏమి చేయాలి అను విషయములు ఆలోచించలేని స్థితిని పొందెదరు. వ్రాతపనిని చాలా పటిష్ఠముగా నిర్వహించగలరు. వీరి వాగ్ధోరణిలో హాస్యప్రియత్వము, చమత్కారము అధికముగా నుండును. అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు అను ధోరణిలో కార్యసాధనకు ప్రాధాన్యము నీయగలరు. ఆర్థిక విషయములలో కొంతకాలము అనుకూలత, కొంతకాలము వ్యతిరిక్తత కలిగియుందురు.

వీరికి భోగభాగ్యములు అధికముగా నుండును. అయినను సంతృప్తి తక్కువగా నుండును. కుటుంబమునందుగాని, బంధువర్గమునందుగాని బాహ్య ప్రపంచమునకు తెలియని విషయముండుటకు అవకాశమున్నది. సోదరవర్గంలో ఒకరు అభివృద్ధిలో నుండుట, మరియొకరు అభివృద్ధి లేకుండుటగాని, వైరుద్ధ్యము కలిగియుండుట గాని సంభవించును. పితృసౌఖ్యం తక్కువ. విరోధము ఏర్పడినను ఏర్పడవచ్చును. కార్యసిద్ధికై అసత్యమాడుటకు జంకరు. పిల్లలయందు ప్రేమ అధికముగా నుండును. పిల్లలకు లలితకళలయందు ప్రవేశముండును. సంతానవర్గము వీరియెడల చూపదగిన గౌరవమును చూపరు. ఆలోచన అధిగముగా నుండును. మనోదౌర్బల్యం, అకారణ భీతి, నిద్రలేమి, శిరోవేదన, జీర్ణకోశమునందు అనారోగ్యం మొదలగు అనారోగ్యములకు అవకాశమున్నది. వీరు మాటలాడుట విషయంలో మెత్తనివారుగా నుందురు. కూడబెట్టిన డబ్బు మిక్కిలి జాగ్రత్తతో రక్షించుచు, ఆకస్మికముగా వ్యయములు చేసెదరు. లేదా సుందరమైన విలాస వస్తువులకు వెచ్చింతురు లేదా వ్యాపారాదులలో అతివిశ్వాసంతో పెట్టుబడిపెట్టెదరు. అట్టి సందర్భములలో కొంత ధనము నష్టపోవుటకు అవకాశములున్నవి. మిత్రుల సహకారముండును. రెండు వృత్తులకు సంబంధించిన ఆదాయముండును. అనిశ్చితమైన స్థితి వలన కొన్ని అవకాశములను చేజేతుల పోగొట్టుకొందురు. గ్రంథరచన, గ్రంథములను ప్రచురించుట, జర్నలిజం మొదలగు విషయములందు ఆసక్తి కలిగి యుందురు.

కర్కాటక లగ్నము లక్షణాలు

వీరి మనస్సు తరచు మార్పులు కలిగి యుండును. సుకము, కష్టము అనునవి గూడ తరచుగా మార్పు చెందుచుండును. కీర్తి అప్రతిష్ఠతో మిళితమగు చుండును. తాము ఇతరులపై అధికారము చెలాయించుటతోబాటు ఇతరులచేత లొంగివుండుట, వారిచే అవమానింపబడుట తటస్థించును. మనస్సును ఇతరులు కనిపెట్టుట కష్టము. ఓర్పు తక్కువ, కంగారు ఎక్కువ. ఒకపరి నిరంకుశలుగా వ్యవహరించి త్వరలోనే మార్పుచెంది వారిని బతిమాలు మనస్తత్వము కల్గి యుందురు. అతిసూక్ష్మ విషయములను అప్రయత్నముగా గుర్తించగలరు. చక్కని కవితాశక్తి లేదా ఊహాశక్తి కలిగి యుందురు. కష్ట సుఖములను రెండిటిని తట్టుకొనలేని స్వభావము కల్గియుందురు. వీరి వైవాహిక జీవితమందు ఏదేని అస్థిరత, లేదా లోపము, అసంతృప్తి గోచరించును.

ప్రయాణములందభిలాష కల్గియుందురు. నీరు, నీటి ప్రయాణములు వీరికి ప్రీతిని కల్గించును. జలసంబంధమైన ప్రమాదములకు అవకాశముండుటచే జాగ్రత్త వహించవలసి యున్నది. వీరి ప్రవరతనననుగాని, మనస్సునుగాని ఇతరులు అర్థము చేసికొనుట కష్టము. వీరి ప్రేమ, కోపము, ఆశ, నిరాశ, దిగులు, ఉత్సాహము తీవ్రములై యుండును. ఉత్సాహము తీవ్రమైన సందర్భములలో అసాధ్యకార్యములను గూడ సులువుగా సాధించగలరు. నటనచేతగాని, సంగీతాది కళల వలనగాని ఇతరులను ఆనందింపజేయగలరు.

వీరి ఏ విషయమందైనను పోటీతో విజయము సాధింపగలరు. ఇతరులతో పోటీ ఉన్నప్పుడు మాత్రమే ఘనకార్యములను సాధించగలరు. మహాత్ములనుగాని, మేదావులనుగాని ఆశ్రయించినచో వీరిని ఎవరూ జయించలేనంతగా కార్యములను సాధఇంచగలరు. పాత విషయములను గూడా నూతన మార్గములో వెలువరించగల నైపుణ్యము కల్గియుందురు. పరిస్థితులన్నియు అనుకూలముగా ఉన్నపుడే కృషిని ప్రారంభింతురు. అనుకూలత ఏమాత్రము లోపించినను నిరుత్సాహము చెందగలదు. తోటలు, భూములు, దూరదేశ వాణిజ్యం, జలజన్య పదార్థములతో వ్యాపారం వృక్షజాతులు ధాన్యజాతులతో వ్యాపారం రాణించే అంశాలు, తమ శ్రమను, ప్రజ్ఞను ఇతరులు గుర్తించవలెననే కాంక్ష కలిగి యుందురు. వీరి ఊహలు, అంచనాలు సక్రమముగా నుండును. జరగబోవు విషయములను చక్కగా చెప్పగలరు. వీరికి కొన్ని స్వప్నములలో జరగబోవు అంశములు గోచరించును. పిత్రార్జితము నష్టపోవు అవకాశములున్నవి. సంతానవర్గముతోగూడ వైరుద్ధ్యయములకు అవకాశము లున్నవి. ఆపదల నుండి అతి సులభముగా రక్షితులగుచుందురు. 35 సం॥ వయస్సు వరకు స్థిరత్వముండదు. నీటికి సంబంధించిన అనారోగ్య ప్రమాదావకాశములున్నవి. కాన జాగ్రత్త అవసరము. స్త్రీ సంబంధమైన లాభనష్టములు కల్గును.

సింహ లగ్నము లక్షణాలు

వీరు న్యాయబద్ధమైన ప్రవర్తన కలిగియుందురు. స్వశక్తి సామర్థ్యములచే క్రమక్రమముగా అభివృద్ధి సాధించగలరు. వీరి యందలి గౌరవముచే జనులు సహకరించు చుందురు. వీరి సమీపమునందుండు వారందరును వీరికి లొంగి, వీరియెడ భయభక్తులు కలిగి ప్రవర్తింపగలరు. అన్యాయము, అవినీతి వీరికి కిట్టవు. తనకు నష్టము వాటిల్లుచున్నను లెక్క చేయక అవినీతిని అరికట్టుటకు ప్రయత్నింతురు. ఆకస్మిక కోపము, పరుషవాక్కు కల్గియుందురు. తమకు కలిగిన కోపమునకు పశ్చాత్తాప పడుదురు. ఎదుటివారు తప్పు ఒప్పుకొనినచో క్షమించి విడచెదరు. ఆశ్రయించినవారిని రక్షించుటలో ఎన్ని కష్టనష్టములనైన ఓర్పుతో సహించగలరు. ఇతరులయందు జాలి అధికముగా కలిగియుందురు. ఇతరులకు చెందిన ఏ వస్తువును తాము స్వీకరించుటకు ఇష్టపడరు. పట్టుదలకు ప్రాధాన్యమునిచ్చి తమ ఆస్తి మొదలగునవి నష్టపోవుటకైనను సిద్ధపడెదరు. ఇష్టము లేనివారితో చనువుగా నటింపలేరు. శారీరిక, మానసిక శ్రమలను ఓర్చుకొనగలగి యుందురు. నిరంతర కృషిశీలత కలిగియుందురు. విశ్రాంతికి ప్రాముఖ్యము లేదు. పెక్కు మార్గములలో సామర్థ్యము కల్గియుందురు. స్వతంత్రులై ప్రవర్తించుట వలన తమపై ఇతరుల అధికారమును సహింపలేరు.

వీరు ఇతరుల పొగడ్తలకు లోబడి ఎంతటి కష్టనష్టములకైనను వెనుదీయక వారికి ఉపకరింతురు. అతి క్లిష్ట సమస్యలకు సైతము చాల త్వరితముగా పరిష్కారము సూచింపగలరు. తమ సమస్యలను ఇతరులకు తెలుపుటకు ఇష్టపడరు. ఎట్టి స్థితిలో ఉన్నను ఇతరుల సహకారమును అపేక్షించరు. వీరు వాక్కు లౌకికమైన పరిపూర్ణ ప్రజ్ఞ కలిగి యుండును. ఆకర్షణ గూడ నుండును. ద్వేషించిన చోట కూడ కోపమును పొందుదురేగాని, అక్రమముగా ఎదుటివారికి నష్టము కలిగింపరు. కీర్తి కాంక్ష, పదవీ ప్రీతి, అధికార వాంఛ యుండును. మత మాటను యుక్తి ప్రజ్ఞలతో ఇతరులచే ఒప్పించగలరు. తమ సమస్యలు ఇతరులతో చర్చింపరు. అప్రయత్నముగా ఆస్తి సంక్రమించుట, ఇతరులు వీరియందలి అభిమానముచే గౌరవముచే సహకరించుట మొదలగునవి సంభవించును. ఇతరులను ఆదుకొనుటకు అధికముగా వ్యయము చేయుదురు. అప్పులు చేయుటకు వీరికి ధైర్యమెక్కువ. అతి ధనవంతుల అభిమానము వీరికుండును. వీరు అప్పులిచ్చినచో తిరిగి వచ్చుట కష్టము. వీరు దూర ప్రయాణములు చేయుదురు. వాహన ప్రమాదములకు అవకాశము గలదు. జ్యేష్ఠ సంతతికి అనారోగ్యావకాశములున్నవి. కనిష్ఠ సంతతికి వీరిపై అభిమానమెక్కువ.

వీరు శరీరమునందలి శక్తికి మించిన శ్రమ పడుదురు. అట్టి శ్రమ వలన వీరికి నీరసము, హృదయ సంబంధమైన అనారోగ్యములు, వెన్ను, నడుము మొదలగు

అవయవములందు అనారోగ్యములు కలుగుచుండును. మిత్రుల మూలమునను, బంధువుల మూలమునను కొన్ని ఆర్థిక చికాకులు నెదుర్కొందురు. సాహిత్యమునందు, లలిత కళలయందు ప్రఖ్యాతి వహించిన మిత్రులు వీరికుందురు. వీరి శరీర నిర్మాణము చక్కని ఆకృతి కలిగియుండును. అనారోగ్య లక్షణములను ఎంత త్వరితముగా పొందుదురో, అంతే త్వరితముగా అనారోగ్యము తొలగును. వీరు అన్ని విధములైన భోగములను అనుభవింతురు. శత్రువులపై విజయము సాధించగలరు. మనసులోని మాటను ధారాళముగా పైకి చెప్పగలరు. మనోధైర్య మెక్కువగా నున్నందున కష్టములందు సైతము కష్టనివారణోపాయములను ఊహించగలిగి యుందురు. అందుచేత తమ కష్టములను తొలగించు కొనగలరు. వీరు స్నేహపాత్రులై యుందురు. శత్రువులతో గూడ వీరు ముందుగా కలహమునకు దిగరు. వీరికి కోపమధికమని చెప్పవలయును.

వీరు ఎదుటివారి యందలి దోషములను ఎదురుగానే విమర్శించుట వలన వీరికి ఎదురుపడుటకు భయపడెదరు. సంగీతము, కవిత్వము వీరి అభిమాన విషయములు. సువాసనా ద్రవ్యములు, శుభ్రమైన వస్త్రములు వీరు ఎల్లవేళలా కోరు చుందురు. తాము చేయు పనులయందు ఇతరుల సలహా అవసరములేకుండా తమ నిశ్చితాభిప్రాయముల ప్రకారము నడచి విజయము సాధించగలరు. గర్వమున్నను వీరి మనసు విశాలమై యుండును. కపటములేని మనస్సు. నీచకార్యములను అసహ్యించుకొను స్వభావము కలిగియుందురు. గంభీర హృదయము కలిగియుందురు. ఇతరులను శాసించు స్వభావము కలిగియుందురు. వీరి శాసకత్వము ఎదుటివారికి కోపమును తెప్పింపదు. వీరిలో ధైర్యము, స్థైర్యము, నిష్కళంక ప్రేమ, ఆవేశము మొదలగు లక్షణములుండును. వీరికి కీర్తి, హోదా, గౌరవము, ఆశయము, వ్యక్తిత్వము, భగవద్భక్తి ఉండును. ఉదార స్వభావము కలిగియుందురు. గుండ్రని ముఖము కలిగియుందురు. పైత్య తత్త్వము కలిగియుందురు. కంటికి సంబంధించిన అనారోగ్యములకు అవకాశమున్నది.

కన్య లగ్నము లక్షణాలు

వీరు మంచి స్వభావము కలిగి ఆ స్వభావముచే అధికారులను ఆకట్టుకొందురు. వీరికి మలకోశమునకు సంబంధించిన అనారోగ్యములు, మలబద్ధకము ఉండును. నరములు దుర్బలముగా నుండును. వీరికి శుక్రుడు అధికముగా మేలు చేయును. బుధుడు కూడ అనుకూల ఫలితములను ఇచ్చును.

వీరికి మేనమామ వలన మేలు చేకూరును. జ్యోతిష, గణిత, కావ్య, నర్తన, వైద్య, శిల్ప విషయములందు ఆసక్తి కలిగియుందురు. జ్ఞాపకశక్తి అధికముగా నుండును. రచనా నైపుణ్యం, పాండిత్యము కలిగియుందురు. గ్రంథ ప్రచురణ సామర్థ్యము కలిగియుండును. వీరికి బహుభాషా జ్ఞానమునకు అవకాశమున్నది. వ్రాతయందు, చర్చించుటయందు నేర్పు కలిగియుందురు. విషయమును సంయుక్తికముగా నిరూపింతురు. ఇతరులు తమను గౌరవించుట యందు ఆసక్తి యున్నను, గౌరవింపకున్నను పరిగణింపరు. మాటలాడుటయందు నేర్పు కలిగియుందురు. వీరు ఒకదానికొకటి సంబంధము లేని పలు కార్యములు సాగించుచుండును. అప్పులు చేయుటయందు నేర్పు కలిగి యుందురు. అప్పులు చేసి ఇల్లు కట్టి అందు సుఖపడుచు మెల్లగా అప్పులు తీర్చగలరు. జీవితంలో మార్పులు అధికముగా నుండును. అజీర్ణము, కడుపునొప్పి, చర్మవ్యాధులు మొదలగు వానికి అవకాశము కలదు.

వీరికి లలిత కళలయందు అభిమానము, శాస్త్ర విజ్ఞానమునందు నైపుణ్యము, సారస్వత విషయములందు సందేహ బుద్ధి అధికముగా నుండును. ఉదార స్వభావంతో ఇతరులకు ఉపకరింతురు. విశిష్టమైన ఘనకార్యములను సాధించకలిగి యుందురు. నడకలో వేగము కలిగి యుందురు. వీరికి ఉన్న వయస్సుకంటె తక్కువగా కనిపింతురు. వీరు నమ్మిన పనిచేయునపుడు ఇతరుల కష్టనష్టములను గుర్తించకయే ప్రవర్తింతురు. సుఖ జీవనమునందు ఆసక్తియున్నను, ఆదర్శము కొరకు పాటుపడుదురు. చాలమంది స్నేహితులను కలిగియుందురు. ఎట్టి దుస్సాధ్యమైన కార్యమునైనను నేర్పుతో సాధించగలరు.

మోసమన్న వీరికి కిట్టదు. మిత్రులయందు ప్రేమ ఎక్కువ. ఇతరులయందు జాలి, ఎక్కువ. వీరికి కోపముగాని, ప్రేమగాని ఎక్కువ స్థాయిలో నుండునుగాని, ఎక్కువ కాలముండదు. సహజ నియమములను అనుసరించి ప్రవర్తింపగలరు. వినయము అధికముగా నుండును. చొరవ అధికమేగాని, ప్రారంభంలో బిడియముండును. ఇష్టమున్న విషయములను కూడ ఇష్టములేనట్లు వాదించగలరు. నటనా నైపుణ్యము, అనుకరణము, హాస్య కౌశలము అధికముగా ఉండును.

వీరికి ఉన్న సామర్థ్యముకంటె అధికమైన గుర్తింపు పొందగలరు. చిన్నతనమున ఆరోగ్య లోపమునకు అవకాశమున్నది. వీరికి పిత్రార్జితము ఉండదు. లేదా అతి

స్వల్పముగా నుండును. శ్రమపడి ఆర్జించి 40 సంవత్సరముల ప్రాంతంలో స్థిర పడుదురు. వార్ధక్యమున సుఖ జీవనముండును. స్త్రీ మూలక ధనప్రాప్తి యుండును మరియు కలతలుండును.

జన్మప్రదేశమును విడిచి దూరప్రదేశమున స్థిరపడుదురు. వీరిని బంధువులు, ఇరుగుపొరుగువారికంటె ఇతరులు, స్నేహితులు అభిమానింతురు. కుక్కలు, పశువులు మొదలగువానికి సంబంధించిన ప్రమాదములుండును. వీరి ప్రథమ సంతతికి 5 సం॥ల లోపు తీవ్రఅనారోగ్యము కలుగును. లేదా గండము దాటును. తరచూ ప్రయాణములు చేయుచుందురు.

వీరి మనస్సు మిక్కిలి చురుకుగా పనిచేయును. ఏ అంశమునందు బుద్ధి ప్రవేశపెట్టినను ఒక విశిష్టత గోచరించును. కాని చాలభాగం శక్తి సుఖజీవనము కొరకు ఖర్చగుచుండును. వీరు మనస్సుకు నచ్చిన పనులు మాత్రమే చేయుచుందురు. ప్రారంభించిన పనులు వెంటనే పూర్తియైనచో ఇబ్బందిలేదుగాని, వాయిదా పడినచో అవి పూర్తియగుట కష్టము. కాల నియయము పాటించుట వీరికి కష్టమగును. ఇతరులు ఒకరోజులో చేయు పనిని వీరు ఒక గంటలో చేయగల నేర్పు కలిగియుందురు. పని ప్రారంభమైనచో ఆగకుండ కొనసాగవలసి యున్నది. ఏ పనినైనను చేయునపుడు చేయకుండుటకుగల కారణములను విశదీకరించగలరు.

ఆహారము, గృహము, వస్తువులు మొదలగువానిని క్రమముగా సమకూర్చుకొనుటకు వీరి సమయములో ఎక్కువ భాగము వినియుక్తమగును. చురుకుదనమున్నను వస్తువులను సర్దుబాటు చేసుకొనుట తెలియదు. అన్నియు యథావిధిగా లోపము లేకుండా చేయవలెననిపించును. అనావశ్యక విషయములందు గూడ అధిక శ్రమ పడుచుందురు.

గణితము, పలుభాషలు, పలు విషయములందు ఆసక్తి కలిగియుందురు. బుద్ధి సూక్ష్మముగా పనిచేయును. ధర్మము, చట్టములయందు గౌరవము, భయము ఎక్కువ. తమ కష్టములను ఆత్మీయులకు వ్యక్తీకరించుట వలన వీరికి సంతృప్తి కలుగును. దీనులయందు స్నేహభావము కలిగి ప్రవర్తింతురు. ఏ విషయమునందైనను ప్రవేశింపనంత వరకు అధైర్యముండును గాని ప్రవేశించిన తరువాత మిక్కిలి ధైర్యము ప్రదర్శించగలరు.

తుల లగ్నము లక్షణాలు

వీరికి వ్యావహారిక విషయములందును, ధర్మ న్యాయ విషయములందును జ్ఞాపక శక్తి అధికముగా నుండును. తనవారి యందైనను, ఇతరులయందైనను న్యాయ విషయమున నిష్పక్షపాతమైన ప్రవర్తన కలిగియుందురు. చక్కగా మాటలాడగలరు. ఆ మాటలలో ఏ విషయమందైనను తులనాత్మక ధోరణి కనిపించగలదు. సుఖాలలో ఆసక్తి ఉండును. తాము ఇచ్చిన వాగ్దానాలు వీరు మరువరు. చేయవలసిన పనులయందు సమయ నియమమును అధికముగా పాటింతురు.

ఏ పనినైనను ఒక క్రమపద్ధతిలో ఆచరించడం ద్వారా కాలాన్ని, ధనాన్ని సద్వినియోగం చేస్తారు. ఆవకాశాలను విడిచి పెట్టరు. మైత్రిని దుర్వినియోగం చేయరు. వీరు వస్తుసేకరణ, వాని వినియోగం, అలంకరణ మొదలగువాని విషయంలో ఒక క్రమపద్ధతిని పాటిస్తారు. ఏ స్థానంలో ఏ వస్తువును ఉంచాలో అదే స్థానంలో ఉంచుతారు. ఖర్చు కూడ ఒక క్రమ పద్ధతిలో సాగుతుంది. అనవసర వ్యయం ఉండదు. ప్రతి విషయంలో సరిగా లెక్కలు వేస్తారు. ఈ అతిజాగ్రత్త వలన కొన్ని ఇబ్బందులను కూడ ఎదుక్కొనడం సంభవిస్తుంది. వీరికి సామాన్యంగా కోపంరాదుగాని, లెక్కల్లో తేడా వస్తే గొప్ప లాభాలొచ్చే పనైనా విడిచిపెట్టి, ఆ తేడా చేసినవారితో సంబంధం విడిచి పెడతారు. ఇంపైన ఆహారమన్నా, శుచిశుభ్రతలన్నా, అందమైన వస్తువులన్నా అధికమైన ప్రీతి. సుందరాలు, విచిత్రాలు అయిన వస్తువులతో అధికమైన ఇంటిని అలంకరిస్తారు. ఇంటిలోని స్థలం కూడ సుందరవృక్షాలతో కనువిందు చేస్తుంది. సుందరమైన చిత్రాలన్నా, కళలన్నా ఆసక్తి అధికం. చలనచిత్రాలు కూడ వీరికి ఆదాయాన్ని సమకూరుస్తాయి. గ్రామాలలోని సుందర దృశ్యాలు ఆకర్షిస్తాయి. కాని అట లేని సౌకర్యాలు వీరికి అవసరం కాబట్టి గ్రామాలను సందర్శిస్తారేగాని అట వినిపించదు. వీరికి తమ చుట్టూ ఉన్నవారిని ఆకర్షించి అలరించే నేర్పు ఉంటుంది. జనసామాన్యంతో సంబంధాలు అధికంగా ఉండే టి.వి., రేడియో, సినిమాలు, హిప్నాటిజం మొదలైన విషయాలలో వీరి నేర్పు బాగా ఉపయోగిస్తుంది. కాని వీరు తమకు తాముగా ఇతరులతో పరిచయం చేసుకోలేరు. ఎదుటివారే పరిచయం చేసుకుంటే వీరిది పైచేయి అవుతుంది. ఏ విషయంలోనైనా ప్రారంభ

Dr. Durgaprasad Pandey

సమయంలో ఇబ్బంది పడతారేగాని, ప్రారంభించిన పనిని సర్వామోదయోగ్యంగా నిర్వహించగల నేర్పు వీరికి ఉంటుంది. ఎక్కువగా జనాలున్నచోట ఊపిరి సలపదు. ఆ ప్రశాంతత ఉన్నంతసేపూ వీరి మనస్సు ప్రజ్ఞావంతమై రాణిస్తుంది. వీరి ప్రభావం ఇతరులపై బాగా కనిపిస్తుంది. వీరిని అనుసరించేవారు, అనుకరించేవారు, అధికంగా ఉంటారు. తాము చేసిన పనులను సమర్థించుకొనడంలో అసమానమైన ప్రజ్ఞ వీరికుంటుంది. వీరిలో కొంత చాంచల్యం ఉంటుంది. ప్రారంభించిన పనిని చివరకు సక్రమంగా నిర్వర్తించి చివరలో వదిలివేసే లక్షణాన్ని వీరు తమ ప్రయత్నంలో మార్చుకోవచ్చును. వీరిలో చురుకుదనం, క్రొత్త ఆలోచనలు, భావావేశం ఉంటాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలంటే ప్రయత్నపూర్వకంగా స్థైర్యాన్ని అలవర్చుకోవాలి. వృత్తులు మారడం తరచూ జరుగు తుంది. కాని అలా మారకుండా ఉంటేనే అభివృద్ధి అధికంగా ఉంటుంది. వీరు మొదటి 30 సంవత్సరాలలో స్థిరపడితే అభివృద్ధి బాగుంటుంది.

వీరు దాంపత్య జీవితంలో కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొనవలసి ఉంటుంది. వీరి శరీరంలో కొంత బలహీనత వుంటుంది. దాని ప్రభావం వలన పాతనొప్పులు బైటపడుతూండటం కనిపిస్తుంది. వీరికి వాతావరణం మారితే అనారోగ్యం చేసే లక్షణం ఉంటుంది. 40-49 సంవత్సరాల వయస్సులో అనారోగ్యావకాశాలు ఉంటాయి. వీరి దేహం కొంచెం పొడవుగా ఉంటుంది. వీరి మాట, నడత ఇతరులను ఆకర్షిస్తుంది. వీరికి బట్టతల వచ్చే అవకాశాలు ఉన్నాయి. వీరి స్వభావం సున్నితంగా ఉంటుంది. ఏ పనియందైనను నిదానంగా ఆలోచించిగాని నిర్ణయానికి రాలేరు. ఆ నిదానం ఒక్కొక్కసారి ఆలస్యంగా పరిణమిస్తుంది. కొంత బద్ధకము కూడ వీరికి ఆటంకమే. ఇతరుల మాటలు విని ఆలోచించకుండా తొందరపడితే మోసపోవడం మొదలైన అనుభవాలు వీరిని తొందరపడకుండా చేస్తాయి. హాస్యమంటే చాలా ఇష్టం. ఇతరులకు ఉపకారం చేయడం వీరి స్వభావంలోనే మిళితమైపోతుంది. ప్రయాణాలన్నా, తీర్థయాత్రలన్నా ఇష్టం అధికం. గౌరవానికి ప్రాముఖ్యం ఇస్తారు. ఇతరుల ధనం ఆశించరు. దైవికమైన కార్యాలన్నా, సాంఘిక కార్యాలన్నా ఆసక్తి ఉంటుంది. కోపం త్వరగా వచ్చినా అది ఎంతోసేపు నిలవదు. వీరికి అనారోగ్యం చేసినా అలాగే తొందరగా తగ్గిపోతుంది.

వృశ్చిక లగ్నము లక్షణాలు

వీరికి మనస్సు చంచలంగా ఉంటుంది. ఊహాశక్తి మాత్రం అధికంగానే ఉంటుంది. ఇతరులు చేసే పనిని చూడగానే చక్కగా అనుకరించగల శక్తి వీరికుంటుంది. దానధర్మాలలో ఆసక్తి ఉంటుంది. ఇతరులు చేసిన తప్పులను కూడా క్షమిస్తారు. ఒకసారి ధైర్యం, మరోసారి చికాకు, అధైర్యం, ఒకసారి పనిని సక్రమంగా నెరవేర్చడం, మరోసారి మధ్యలో మానేయడం ఇలా ఉంటుంది వీరి వ్యవహారం. అంటువ్యాధులకు వీరు దూరంగా ఉండాలి. వీరికి తేలికగా కోపం వస్తుంది. ఆ కోపంలో ఎలా మాట్లాడుతున్నారో గుర్తించకుండా మాట్లాడి ఇబ్బందుల నెదుర్కొంటారు.

వీరి ఆకారం కొంచెం పొడవుగా ఉండి అమరిని శరీర సౌష్ఠవంతో అందంగా కనిపిస్తారు. వీరి స్వభావంలో ఇతరుల దోషాలను హేళన చేసే తత్త్వం ఉంటుంది. తాము నిర్వహించే కార్యాలను పట్టుదలతో ఇతరులచే వేలెత్తి చూపించుకొనని రీతిలో నిర్వహించి అందరికంటె నేనే ఘనుడను అనే భావాన్ని పొందుతారు. మనోభావాలు బైటపడకుండా చక్కగా నటించ గలరు. వీరికి కోపం ఎక్కువే. దైవ సంబంధమైన విషయాల్లో ఆసక్తి ఉంటుంది. వీరిలో స్వార్థచింతన ఇతరులు గుర్తించలేని రీతిలో ఉంటుంది. కాని మొండిగా ప్రవర్తించే తీరు ఇతరులకు బాధ కలిగిస్తుంది. రహస్యాలు గుర్తిస్తారు. తమను తామ కాపాడుకొనుటలో నేర్పు కలిగి ఉంటారు. ఇతరులను తమకు అనుకూలంగా మలచుకొంటారు. సంభాషణా నైపుణ్యము, లేఖన నైపుణ్యము కలిగి ఉంటారి. ఎటువంటి వాతావరణంలోనైనా చక్కగా ఇమిడిపోగలరు. దుష్టులతో స్నేహం వలన వీరు జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇతరులకు ఉపకారం చేసినా అది మరొకరికి తెలియడం వీరికి ఇష్టం ఉండదు. వీరి మనస్సులోని భావాలు గ్రహించడం కష్టం. వీరి జీవిత భాగస్వామికి అనారోగ్యావకాశాలు ఉంటాయి. వీరు ప్రతి పనిని స్వయంగా పరిశీలించుకొనినగాని తృప్తి పడరు. ఇతరులు చేసే పనులు వీరికి నచ్చవు. ఇతరులకు నీతిబోధ చేస్తారు.

వీరికి పనులయందు శ్రద్ధ ఎక్కువ.ఆ శ్రద్ధ తీవ్రస్థాయి చేరుకొని ఆ శ్రమవల్ల అనారోగ్యం కలిగేవరకూ శ్రమ పడతారు.సుఖములనుభవించడం విషయంలో కూడ అట్టి తీవ్ర స్వభావమే కలిగి ఉంటారు. వీరి తీవ్ర స్వభావానికి తట్టుకొనలేక కొందరు మిత్రులు కూడ శత్రువులుగా మారతారు. వీరి మనస్సు లోతైన విషయాలు కలిగి ఉ

ఖగ్రగ్రహ్మగ్రహ్మ్రగ్రహ్మ్రగ్రహ్మ్ర

ఆహార నియమం వీరికి చాలా అవసరం. ఆహార నియమం లేకపోతే జీర్ణకోశ వ్యాధులు కలిగే అవకాశం ఉంది. అలాగే శరీరం స్థూలమయ్యే అవకాశం ఉంది. వీరి ఆలోచనలలో దాపరికం ఉండదు. మనసులోని మాటను ధైర్యంగా వ్యక్తీకరిస్తారు. వీరి ప్రవర్తన న్యాయబద్ధం అవడం వల్ల అందరూ వీరిని నమ్ముతారు. తనను నమ్మినవారికి శక్తివంచన లేకుండా ఉపకరిస్తారు.

మకర లగ్నము లక్షణాలు

వీరు గుండ్రని ముఖం కలిగి ఉంటారు. ముతక వెంట్రుకలు కలిగి ఉందురు. సన్నని బలహీనమైన దేహము కలిగి యుందురు. ఇతరుల ఆదరణను పొందే నేర్పు వీరికి ఉండును. అందుచే ఇతరుల వద్ద పలుకుబడి సంపాదించి దినదినాభి వృద్ధి గాంచగలరు. తమ వ్యవహారములందుగాని, తాము చేయు వృత్తియందుగాని చక్కని చాతుర్యము కలిగి ప్రవర్తింతురు. ధన సంబంధమైన విషయములందు మిక్కిలి జాగ్రత్త కలిగి యుందురు. మితముగా వ్యయము చేయుచు పనులు చక్కబెట్టు కొనుట వీరి స్వభావము. ప్రతిఫలము లేనిదే ఖర్చు పెట్టుట వీరికి గిట్టదు. కుటుంబ సభ్యులపై అనురాగము ఎక్కువగా కలిగి యుందురు. వీరికి కీళ్ళనొప్పులు, చర్మవ్యాధులు, అజీర్ణము మొదలగు సామాన్యమైన అనారోగ్యములు కలుగుటకు అవకాశము గలదు. వీరికి ప్రతి పనిలోను విఘ్నములు పొందుటకుగాని ఆలస్యమగుటగాని జరుగును. వీరికి ఆలోచనాశక్తి అధికముగా ఉన్నందువలన ప్రతిపనిని కూలంకషముగా ఆలోచింపనిదే ఆరంభింపరు. కొన్ని పనులు ఆలోచన తోడనే సమయము మించిపోయినందువలన ఆరంభమే కావు. వీరి ఆలస్యము కొన్ని కొన్ని సందర్భాలలో ఆకస్మిక ప్రమాదములను గూడ తెచ్చిపెట్టును. వినికిడి శక్తి వయస్సు మీరిన కొలది సన్నగిల్లును. పంటికి సంబంధించిన అనారోగ్యములకు అవకాశమున్నది. వీరికి శుక్ర, బుధులు, అనుకూల ఫలితముల నీయగలరు. గురు, చంద్ర, కుజులు దోషులగుట వలన మనస్సు చికాకుగా నుండును.

వీరు తలచిన పనులను సాధించుటకై ఎంతకాలమైనను వేచియుండగలరు. సక్రమమైన మార్గంలో పనులు సాధించుటయందు వీరికి నమ్మకము తక్కువ. అందుచే ఏదో ఒక మార్గం ద్వారా పనిని సాధించుటకే ప్రయత్నింతురు. ఇతరులకు అమాయకులవలె కన్పింతురు. లోకవ్యవహారములలో సామర్థ్యము సులువుగా సంపాదింతురు. కోపగించినవారికి దూరముగా నుందురు. సంతోషపెట్టి దాస్యము గూడ చేయించుకొనగలరు. వీరికి సక్రమాదాయముపై నమ్మకము తక్కువ. సంభాషించునపుడు గంటలతరబడి మాటలాడగలరు. అతిబాల్యమున నరములకు సంబంధించిన అనారోగ్యములు కలుగ వచ్చును. ఏ విషయమందైనను తమక్రింద పనిచేయువారికడ నిర్మొహమాటముగా సూటిగా ప్రవర్తింతురు. వీరి జ్ఞాపకశక్తి ఎదుటివారికి ప్రమాదకరము. మర్యాదలు, ఆచార వ్యవహారములు యతావిధిగా కొనసాగవలెనని భావింతురు. ఇవ్వవలసిన వారికి కొంతబాకీ తొక్కిపెట్టిట యుంచినగాని మాటవినరని వీరి అభిప్రాయం. కీడెంచి మేలెంచు స్వభావము. ఇతరులు తమకు అపకారము చేసినచో అది చాలాకాలము వరకు మరువలేరు. బంధుమిత్రులతో గూడ తనకు అనుకూలముగా ప్రవర్తించనిచో విడిపోవుదురు. వీరు ప్రయాణములు అధికముగా చేయుదురు. 30-35 సంవత్సరముల నడుమ జలగండమునకు అవకాశమున్నది. జాగ్రత్త వహించవలెను.

కుంభ లగ్నము లక్షణాలు

వీరికి లలితకళలయందు ఆసక్తి అధికముగా నుండును. స్వీయ సంస్కృతియందు అపారమైన ప్రేమ ఉండును. తెలివితేటలు అధికముగా కలిగి యుందురు. ఏకాంత జీవనమునందు ఆసక్తి కలిగియున్న కారణముచే సామాన్యముగా ఇతరులతో కలవరు. ఎదుటివారు వీరిని పలుకరించవలసినదే కాని, ఎదుటివారిని వీరు పలుకరింపరు. సోమరితనము గూడ వీరియందుండును. కార్యములను సాధించుటయందు ఉత్సాహమును అధికముగా చూపరు. ఓర్మి అధికముగా నుండును. అదృష్టము కొరకు ఎదురు చూచుటవీరిలో నుండును. పొడవైన బలిష్ఠమైన శరీరము కలిగి గుండ్రని ముఖముతో చక్కని ముఖవర్చస్సు కలిగి యందురు. గర్వము అధికముగా నున్నప్పటికిని ఎదుటి వారి కష్టనష్టములను గుర్తించి ప్రవర్తించెదరు. పరోపకారమునందు ఆసక్తి కలిగి యుందురు. ఉన్నతోద్యోగులతో కలసి మెలసి సంచరించుట వలన పలుకుబడి అధికముగా కలిగి యుందురు. వీరు వ్యసనములకు లోనుకాకుండా జాగ్రత్త పడవలసి యున్నది. స్వభావమును మార్చుకొనుట కష్టము, ధన వ్యయము అధికముగా నుండును.

వీరు కళత్రభావమును చెందిన సుఖము కొరకు అధికముగా పాటుపడుచుండిననను కళత్రసంబంధమైన విచారమునకు లోనగుచుందురు. వీరి జీవిత భాగస్వామిగాని, స్నేహసంబంధములుగాని వారి కొరకు వీరు పాటుపడుటయేగాని, వారి ప్రేమ

Padmaja Paul

వీరియందు తక్కువగా నుండును. వీరికి అపవాదులు కలుగుటకు అవకాశమున్నది. అకారణమైన అవమానములరకు గురి యగుచుందురు. వీరికి జ్ఞాపకశక్తి అధికముగా నుండును. లక్ష్యమునందు ఏకాగ్రత కలిగియుందురు. కార్యసాధనా పాటవము కలిగి యుందురు. పట్టుదల అధికముగా కలిగియుండి ప్రతి విషయమును పూర్వాపర పరిశీలన చేసి కార్యరంగమున ప్రవేశింతురు. సూక్ష్మాన్వేషణ యందు నేర్పు అధికము. వీరియందు మంచితనము ఆంతరంగికముగనే యుండునుగాని, పైకి కనిపించనీయరు. మతసంబంధమైన విషయములందు ఆసక్తి దైవభక్తి, వీరి అభిమాన విషయములై యుండును.

వీరికి వేదాంత విషయములందు ఆసక్తి అధికముగా నుండును. విచిత్ర విద్యలయందు అభిలాష కలిగి యుందురు. పూవులు, సువాసనా ద్రవ్యములు కలిగి శృంగారభావనలను, అనుభూతులకు ప్రాముఖ్యము నిత్తురు. వీరికి రక్తప్రసరణయందు లోపములుండును. పంటికి సంబంధించిన అనారోగ్యములు కలిగి యుందురు. మితిమీరిన శ్రమపడుట వీరి శరీర తత్త్వమునకు అనుకూలముగాదు. అంటువ్యాధులను పొందుటకు అనువైన శరీతత్త్వము కలిగి యున్నందున మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరింపవలెను. అజీర్ణసంబంధమైన అనారోగ్యములకు అవకాశమున్నది. కంటికి అనారోగ్యావకాశమున్నది. చర్మవ్యాధులకు గూడ అవకాశము గలదు. వీరికి శుక్రుడు అనుకూల ఫలితముల నిచ్చుచు యోగదాయకుడగును. కుజుడు గూడ శుభప్రదుడే. బుధుడు గూడ సామాన్య శుభప్రదుడు. గురు, చంద్రులు దోషప్రదులు.

వీరు పురోగమనాభిలాషులు. మానవజాతి పురోగమనమును గూర్చిగాని, శాస్త్ర పురోగతిని గూర్చిగాని, సంఘ సంస్కారమునందుగాని, లలిత కళలు ఆధ్యాత్మిక చింతన అను విషయములందుగాని పురోగతికై మిక్కిలి పాటుపడెదరు. నవీనతయందు ఆసక్తి అధికము. మనస్తత్వశాస్త్రము, యోగశాస్త్రము, విద్యుత్ శాఖ మొదలగు లోతైన విషయములందు వీరి మనస్సు ఆసక్తమగును. భౌతిక శాస్త్రములకు, ఆధ్యాత్మిక మార్గములకు సమన్వయమును ఏర్పరచుటలో వీరి మనస్సు ప్రవర్తించును. స్వచ్ఛమైన ప్రేమ, మైత్రి అనువానియందు ఆసక్తి అధికముగా నుండును. ఋజుప్రవర్తనము త్రికరణశుద్ధి అనునవి వీరికి ముఖ్యములు. వీరి స్వభావము తీవ్రమై ఆలస్యాదులను సహించనిదై యుండును. సామాన్యముగా మృదు స్వభావము, దయ, వినయము, మధురవక్కు కలిగియుందురు. వీరు వాక్చాతుర్యముచే ఎదుటివారిని తమ మనస్సులోని భావములకు అనుగుణముగా మార్చగలరు. తమ విశ్వాసములను మాత్రము మార్చుకొనరు. విఘ్నములు ఎదురైనను ఆదర్శములను సాధింతురు.

వీరు ఉత్సాహముగా కాలమును గడిపెదరు. సన్మానములు, సంపద ఇష్టమేగాని వానికొరకు ప్రాకులాడరు. శ్రమకు తగిన సపద గౌరవము లభింపదు. ధన విషయమున ఆలస్యములు, విఘ్నములు ఎదురగుచుండును. వృత్తి సంబంధమైన దూరప్రయాణములు సంభవించును. సోదరులతో కలసి ఏ కార్యము నిర్వహించినను నష్టపోవుదురు. రెండు వృత్తులలో ధనార్జనకు అవకాశము గలదు. ప్రమాదావకాశములుండుటచే జాగ్రత్త అవసరము. చిన్నపనికి గూడ ఎక్కువ ప్రయాణములు చేయవలసి వచ్చును. పితృసౌఖ్యము తక్కువ. జ్యేష్ఠ సంతతిలో కూడ వైరుధ్యముండును. జీవిత భాగస్వామికి లలిత కళలయందు ప్రావీణ్యముండును. దాంపత్యమున గౌరవం, ప్రతిష్ఠ అధికముగను, సౌఖ్యము తక్కువగను ఉండును. సంఘమున ఉన్నతులు, ఉత్తములు అగువారితో చనువు, స్నేహము, మిత్రులు అధికముగా నుండి అవసరమునకు ఆదుకొనుచుందురు. మిత్రుల వలననే మేలు కలుగును. బంధువుల వలన మేలు కలుగదు.

మీన లగ్నము లక్షణాలు

వీరు వాతావరణముననుసరించి జీవింతురు. పరిస్థితుల కనుగుణముగా మారు స్వభావము కలిగి యుందురు. ఊహా ప్రపంచమున జీవించు చుందురు. సంతోషమునకు, దుఃఖమునకు త్వరితముగా లొంగిపోవుదురు. జలమందు ఆసక్తి అధికముగా నుండును. జల సమీప ప్రదేశములందు వీరు అభివృద్ధిలోనికి రాగలరు. మనస్సు న్యాయబద్ధమై యుండును. ధర్మమార్గమునందు ఆసక్తి కలిగియుందురు. ఏకాగ్రత, ధ్యానము, ఏకాంతము వీరికి ఇష్టము. ఇతరులను బాధపెట్టుట కిష్టపడరు. సుకుమార భావన, సున్నిత ప్రవర్తన కలిగియుండి ఇతరులను కష్టపెట్టకుండగనే వారిలో క్రమశిక్షణ, సంస్కారము తీసుకొని రాగలరు. ఇతరుల ధనముగాని, వస్తువులనుగాని అభిలషించరు. ఇతరులయందు దుర్గుణములను గమనించి వారిని ఉపేక్షింతురేగాని శిక్షింపరు. వారికి దూరముగా నుండుటకు యత్నింతురు. ఎవరియందును పగగాని, ద్వేషముగాని వీరికుండవు. ఒకే పర్యాయము అనేక వ్యాసంగములందు పాల్గొని సతమతమగుచుందురు.

వీరు ఏ పనియందైనను అధిక భాగము విజయము సాధింపగలరు. కాలము యొక్క విలువ గుర్తించి క్రమబద్ధమై జీవనము గడిపెదరు. వీరికి వాగ్ధాటి, రచనా చాతుర్యము అధికముగా నుండును. శాస్త్ర పాండిత్యము, కళాప్రావీణ్యము వీరికుండును. ఆవేశము పాలు ఎక్కువ. మనసులోని మార్పులను పైకి ప్రదర్శింపకుండ జాగ్రత్త సంపాదింపబడినది మాత్రమే బాగుగా ఉపకరించును. వీర ప్రయాణములందు ఆసక్తి కలిగియుందురు. బంధుమిత్రుల సహకారము అధికముగా నుండును. వీరు రెండు మూడు ధనాదాయ మార్గములు కలిగియుందురు. ఉద్యోగమందు కంటె స్వతంత్ర వృత్తిలో అధికముగా రాణింప గలరు. ఇతరులకు విజ్ఞానమునందించుట, సలహాలు నిచ్చుట వీరిలో కాననగును. వీరి సంతానము విద్య కొరకుగాని, వృత్తి కొరకుగాని విదేశములకు వెళ్ళు అవకాశమున్నది. ఇతరుల మనోభావములను గుర్తించు శక్తి వీరిలో నుండును. భవిష్యత్తు కూడ వీరి మనస్సుకు స్ఫురించుచుండును. వీరికి సన్మానములు జరుగును. వీరిలో సానుభూతితో కూడిన అమాయకత్వ ముండును. ఒడిదుడుకులు లేని జీవితమునందు ఆసక్తి కలిగియుందురు. ఆలోచనాశక్తి అధికముగా నుండి విషయ నిర్ణయమునందు అనిశ్చిత పరిస్థితిని పొందుట కూడ కాననగును. వీరికి నరముల బలహీనత అజీర్ణము మొదలగు అనారోగ్యములకు అవకాశమున్నది. వీరు దురలవాట్లకు లోబడకుండ జాగ్రత్తపడవలసి యున్నది. వీరి శరీరము బలహీనమై యుండును. మత విషయములందు ఆసక్తి కలిగి యుందురు. వృధాకాలయాపన చేయక ఏదో ఒక పని చేయుచుందురు. చిన్నతనంలో అనేక గండములు దాటిపోవును. శత్రువుల వలనగాని, కలహముల వలనగాని కొంత నష్టమునకు అవకాశము గలదు. పరోపకార పరాయణ వీరిల అధికముగా నుండును. వీరు ఇతరులకు త్వరితముగా లొంగిపోవుదురు. ఇతరులను త్వరితముగా నమ్మి వారి వలన మోసపోవుదురు. వీరికి కణతలు ఏర్పడు నవకాశము కలదు. వీరికి మలకోశము, ఆమ్లకోశమునకు సంబంధించిన అనారోగ్యములుండుటకు అవకాశమున్నది. వీరికి ఆకస్మిక లాభములు కలుగుటకు అవకాశము గలదు.

వీరు జీవితములో న్యాయమునకు ప్రాముఖ్యము నిచ్చెదరు. వీరికి అదృష్టములు కలసి వచ్చినను ఆటంకములు కలుగుచుండును. వీరిలో ఇతరుల కొరకు తాము కష్టపడు లక్షణముండును. వీరు ధనమునందు స్వాతంత్ర్యము లేని వారివలె ప్రవర్తింతురు. ఇతరుల ధనమును ఆశింపరు. తన ధనము కూడ ఇతరుల ధనమువలె కాపాడుచుందురు. కుటుంబ సభ్యుల కొరకు, ఏదైనా పరోపకారము కొరకు ఖర్చు చేసినంత చొరవగా తనకు మాత్రమే సంబంధించిన ఖర్చులు చేయరు. బంధుప్రీతి, సోదరప్రీతి అధికముగా నుండును. వీరి త్యాగము వలన ఒక వ్యక్తి అభివృద్ధిలోనికి వచ్చును. వీరికి తల్లియందు కంటె తండ్రియందు అధిక ప్రీతి యుండును. సంతానమును ఉన్నతులుగా చక్కదిద్దుటలో ప్రజ్ఞ కలిగియుందురు. వృత్తియందు గౌరవము, శ్రద్ధ కలిగియుందురు. వీరి సలహాలు ఇతరులకు అభివృద్ధి కలిగించును.

రాహు, గుళిక కాలము యమ గండములు

సూర్యోదయ సూర్యాస్తమయములు 6 గంటలకు అయ్యే దినములకు

	రాహుకాలము		గుళిక కాలము		యమగండము	
వారము	మొదలు	వరకు	మొదలు	వరకు	మొదలు	వరకు
ఆది	4-30	6-00	3-00	4-30	12-00	1-30
సోమ	7-30	9-00	1-30	3-00	10-30	12-00
మంగళ	3-00	4-30	12-00	1-30	9-00	10-30
బుధ	12-00	1-30	10-30	12-00	7-30	9-00
గురు	1-30	3-00	9-00	10-30	6-00	7-30
శుక్ర	10-30	12-00	7-30	9-00	3-00	4-30
శని	9-00	10-30	6-00	7-30	1-30	3-00

Padmaja Rani Part 1

భాస్కర పంచాంగము

	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
6.00–6.24	క్షేమము	శుభ వినాశము	శుభారంభము	దుష్టవార్తాశ్రవణం	ధనలాభము	అర్థలాభం	ప్రయాణం
6.25–6.48	లాభము	కార్యసిద్ధి	జయలాభము	మనోక్షోభము	ఇష్టసిద్ధి	సంతాపం	రాజసన్మానం
6.49–7.12	సంకటము	అలంకారము	స్వబంధము	సంభోగము	బలనాశము	జయం	కార్యవిఘ్నం
7.13–7.36	అరిష్టము	ధనధాన్యము	భయము	కార్యసిద్ధి	జయము	రాజానుగ్రహం	ధనలాభం
7.37–8.00	పరభయము	శుభము	వాహనసుఖము	కార్యనాశనము	విద్యారంభము	మనస్తాపం	కార్యసిద్ధి
8.01–08.24	భయము	దుఃఖము	పరోపకారము	మనస్తాపము	మనస్తాపము	ఇష్టసిద్ధి	అర్థలాభం
8.25–8.48	యత్నసిద్ధి	మంత్రసిద్ధి	భూషణము	కించిత్కలము	క్షేమలాభము	నష్టం	ప్రయాణం
8.49–9.12	జయము	ఫలప్రాప్తి	యాత్రానష్టము	ఉపద్రవప్రాప్తి	మిత్రలాభము	రాజదర్శనం	కార్యానుకూలం
9.13–9.36	శుభము	మనోల్లాసము	ప్రాణహాని	ధనలాభము	యుద్ధ ము	కార్యనష్టం	కార్యవిఘ్నం
9.37–10.00	క్షేమము	భోజనప్రాప్తి	భయము	జయము	వాహనలాభము	అర్థలాభం	ప్రాణహాని
10.01–10.24	సుఖము	సంభోగము	వివాహము	శుభము	వర్తకలాభము	మిత్రప్రాప్తి	భూషణప్రాప్తి
10.25–10.48	ఆరోగ్యము	రాజదర్శనము	హాని	ధనాభివృద్ధి	శత్రునాశనము	శుభకరం	మనోవ్యధ
10.49–11.12	జయము	భంగము	భయము	మిత్రలాభము	ధనలాభము	క్షేమలాభం	కష్టప్రదం
11.13–11.36	కార్యానుకూలం	రోగపీడనము	ప్రాణాంతికము	కార్యసిద్ధి	ఉపద్రవనాశనము	జయం	ప్రియకారణం
11.37–12.00	బంధనము	శత్రునాశనము	అగ్నిభయము	కష్టనాశము	నష్టము	మరణం	మిత్రత్వం
12.01–12.24	యాత్రాసౌఖ్యం	అర్థసిద్ధి	నష్టము	సంభోగము	కార్యనాశము	శత్రునాశనం	రాజసన్మానము
12.25–12.48	విఘ్నము	అర్థలాభము	లాభము	సంభోగసుఖము	వివాదము	అతిభయం	శుభప్రదం
12.49–01.12	జయము	కార్యసిద్ధి	శుభలాభము	జయసిద్ధి	వ్యవహారజయం	విద్యావృద్ధి	నష్టప్రదం
01.13–1.36	శత్రుజయం	నూతనపురప్రవేశం	పరోద్రవము	కించిల్లాభము	స్థానభ్రంశము	క్షుద్భయం	కార్యసిద్ధి
01.37–2.00	కలహము	ఇష్టభోజనం	రాజసన్మానము	ప్రయాణభీతి	యాత్రాయుద్ధము	ధనధాన్యహాని	ఉద్యోగం
2.01–2.24	ఫలాభావము	ఇష్టసిద్ధి	నిష్ఫలము	యుద్ధము	వివాదము	వాహనం	కార్యానుకూలం
2.25–2.48	శుభనాశము	కార్యనాశనము	హాని	సంభోగము	సుఖము	సంభోగం	మనోభీష్టం
2.49–3.12	స్నేహము	యత్నసిద్ధి	దుఃఖము	సుభోద్యోగము	రాజదర్శనం	జ్వరాదిభయం	ధననష్టం
3.13–3.36	దుర్వార్తాశ్రవణము	జయప్రదము	జయము	ప్రియసంభాషము	ధైర్యభంగము	శస్త్రాదిభయం	రోగభీతి
3.37–4.00	స్థానభ్రంశము	ఉద్యానలాభము	ధనక్షయము	వ్యవహారజయము	కష్టఫలము	మానభంగం	ఆరోగ్యం
4.01–4.24	రోగము	వివాహలాభము	శుభకరము	ఫలసిద్ధి	క్షేమము	ఉద్యోగనాశం	భయప్రదం
4.25–4.48	సంతోషము	నష్టము	రాజానుగ్రహము	కార్యసిద్ధి	శుభపరంపర	బంధనం	మనోజయం
4.49–5.12	కార్యసిద్ధి	రాజగౌరవము	కార్యసిద్ధి	శత్రునాశనము	అతికష్టము	సుఖప్రాప్తి	శత్రునాశనము
5.13–5.36	మనోవ్యధ	కార్యసిద్ధి	విజయము	రాజదర్శనము	భయము	కార్యనాశం	సుఖప్రదం
5.37–6.00	లాభము	రాజపీడనము	సకలశుభము	వాహనలాభము	సకలశుభము	సకలశుభము	రాజసన్మానము

Dr. Eduvaigani Prabhakara Raju

శుభ ముహూర్తములు - నియమాలు

ముహూర్తం	వారములు	తిథులు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
గృహారంభము	బు,శు,గు	2,3,5,7,10, 11,13,15	అశ్వ,రోహి,మృగ,పున,ఉఫ,హస్త చిత్త,అనూ,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా,స్వా,రేవ	వృష,మిథు,కన్య,ధను కుంభ, మీన	చతుర్దశుద్ధి అష్టమశుద్ధి ఉండాలి కర్తరి, మీన, మిథున, ధనుర్మాసములు పనికిరావు.
కూపారంభము	సో,గు,శు	2,3,5,7,10, 11,13,15	రోహి,పుష్య,మృగ,ఉ.ఫ,హస్త,అనూ,జ్యేష్ఠ ఉషా, శ్రవ, శత, ఉ.భా	కట,మక,మీన శుభం కుం, వృష మధ్యమం	లగ్నమందు చంద్రశుక్రులు ఉత్తర, ఈశాన్య తూర్పుభాగం శుభం
గృహప్రవేశము	సో,బు, గు,శు	2,3,5,7,10, 11,13,15	రోహి,మృగ,ఉ.ఫ, చిత్త,అనూ,ఉషా,ధని శత,ఉభా,శ్రవ,రేవ శుభం,పుష్య మధ్యమ	వృష,మిథు,సింహ,కన్య,ధను కుంభ,మీన	చతుర్దశుద్ధి, అష్టమశుద్ధి, వృషభ, కలశచక్రశుద్ధి
నామకరణము	సో,బు గు,శు,ఆ	2,3,5,7,10, 11,13	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,చిత్త,ఉఫ చిత్త,హస్త,స్వాతి,అనూ,ఉషా,శ్రవ,ధని,శత ఉ.భా,రేవ	వృష,మిథు,కట,కన్య,తుల ధను, మీన	అష్టమశుద్ధి - 11,21,29 రోజులు విషమమాసం
ఊయలలోవేయుట	సో,బు గు,శు	2,3,5,7,10 11,13,15	అశ్వ,రోహి,మృగ,పుష్య,ఉఫ,చిత్త,హస్త,అనూ ఉషా,ఉ.భా,రేవ	వృష,మిథు,కట,కన్య,తుల ధను, మీనం	అష్టమశుద్ధి 1-3-5 మాసములు శుభం
అన్నప్రాశన	ఆ,సో,బు గు,శు	2,3,5,7,10 13,15	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,ఉ.ఫ,హస్త,చిత్త స్వాతి,అనూ,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా,రేవ	వృష,మిథు,కట,కన్య,తుల, ధను,మీన	దశమశుద్ధి, ఉదయకాలమున సరి మాసం, స్త్రీలకు విషమమాసం
చెవులు కుట్టటం	ఆ,సో,బు, గు,శు	2,3,5,7, 10,11,13	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,ఉఫ,హస్త, చిత్త,స్వాతి,అనూ,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా	వృష, మిథు,కన్య,కట, ధను మీనం	అష్టమశుద్ధి 6,7,8 మాసములు శుభం
కేశఖండన	సో,బు గు,శు	2,3,5,7,10 13,15	అశ్వ,మృగ,పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి శ్రవ,ధని,శత,రేవతి	వృష,మిథు,కట,కన్య,తుల ధను,మీనం	ఉత్తరాయణం మొదటిజాము ఉదయకాలం అష్టమశుద్ధి
అక్షరాభ్యాసం	సో,బు గు,శు	2,3,5,7,10 11,12	అశ్వ,పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి,అనూ అనూ,ఆర్ద్ర,శ్రవ,రేవతి	మేష,మిథు,కట,తుల,ధను మక,మీనం	అష్టమశుద్ధి, ఉత్తరాయణము, 5వ సం॥ అష్టమశుద్ధి ఉదయకాలం శుభం

DL Thulupugant 1 nagma-vani

ముహూర్తం	వారములు	తిథులు	నక్షత్రములు	లగ్నములు	విశేషములు
విద్యాభ్యాసము	ఆ,సో,బు	2,3,5,7,10	అశ్వ,మృగ,ఆర్ద్ర,పున,పుష్య,ఆశ్లే,పూ.ఫ	మిథు,కట,కన్య,తుల	అష్టమశుద్ధి కావాలి. అనధ్యాయములు
	గు,శు	11,12	హస్త,చిత్త,స్వాతి,మూల,పూ.షా,శత,పూభా	మక,మీన,మేష	పనికిరావు
ఉపనయనము	సో,బు,గు	2,3,5,7,10	అశ్వ,రో,మృగ,పున,పుష్య,ఉఫ,హస్త,చిత్త	మేష,వృష,మిథు,కట	అష్టమశుద్ధి మీన, చైత్రం శుభం
	శు,ఆది	11 (6-12)	స్వాతి,అనూ,ఉ.షా,శ్రవ,ధని,శత,ఉభా,రేవ	కన్య,ధను,మీన	
పరిణయము	సో,బు,గు	2,3,5,7,10	రోహి,మృగ,మఘ,ఉఫ,హస్త,స్వాతి,అనూ	వృష,మిథు,కట,తుల	సప్తమశుద్ధి మాఘాధి పంచకం
	శు,శ,ఆ	11,12,13,15	మూల,అశ్వ,చిత్త,శ్రవ,ధని,ఉ.షా,ఉ.భా,రేవ	కన్య,ధను,మీనం	శుభం (మీన, చైత్రం నిధ్యం)
నిషేకము	సో,బు	2,3,5,7,10	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,ఉఫ,హస్త,స్వాతి	వృష,మిథు,కట,కన్య,ధను	లగ్నశుద్ధి మాఘాది పంచకం శుభం
	గు,శు		అనూ,మూల,ఉషా,శ్రవ,శత,ఉభా,రేవ	మీన,తుల,కుంభ	సంధ్య,పర్వ,ప్రదోష,వ్రతశ్రాద్ధదినం పనికిరావు
గర్భాధానము	సో,బు,	2,3,5,7,	రోహి,మృ,పున,పుష్య,ఉఫ,హస్త,పూర్వత్రయం	మేష,వృష,కట,కన్య,తుల,	లగ్నశుద్ధి అష్టమశుద్ధి (సంధ్య,పర్వ,వ్రత
	గు,శు	10,13	చిత్త,స్వాతి,అనూ,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా	ధను,మీన	శ్రాద్ధ దినములు పనికిరావు
పుంసవనము	ఆ,సో,బు,	2,3,5,7,10	అశ్వ,రోహి,పున,పుష్య,మృగ,ఉఫ,హస్త,చిత్త ఆర్ద్ర	వృశ్చి,సింహలగ్నములు తప్ప	తృతీయ, నవమశుద్ధి,
సీమంతము	గు,శు	11,13,15	స్వాతి,అనూ,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా,రేవ	ఇతర లగ్నములు	పుంసవనమునకు 3,4,6,8 మాసము
సూతనవస్త్రధారణ	సో,బు	2,3,5,7,10	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,ఉఫ,హస్త,చిత్త	వృష,మిథు,కట,కన్య,తుల,	తృతీయశుద్ధి
	గు,శు	11,13,15	స్వాతి,అనూ,మూల,ఉషా,శ్రవ,ధని,శత,ఉభా	ధను, మీనం	
ప్రయాణము	సో,బు,	2,3,5,7	అశ్వ,మృగ,పున,పుష్య,హస్త,అనూ,శ్రవ,	మేష,వృష,కట,కన్య,తుల,	వార శూలలు పనికిరావు.
	గు,శు	10,13	ధని,మూల,రేవతి	ధను,మీన	పంచమశుద్ధి శుభశకునం
విత్తనాలు నాటటం	సో,బు,	2,3,5,7,10	అశ్వ,రోహి,మృగ,పున,పుష్య,మఖ,	వృష,మిథు,కట,కన్య,వృశ్చి	ఏ వన్నె విత్తుల ఆ వన్నె గ్రహ
	గు,శు	13,15	ఉ.ఫ,హస్త, చిత్త,స్వాతి,అనూ,మూల,ఉ.షా, శ్రవ, ధని,శత,ఉభా, రేవతి	ధను,మీనం	వారములు మంచివి అష్టమశుద్ధి 3,6లో శుభులు కూడదు.
క్షౌరము	ఆ,సో,బు	2,3,5,7,8,10	అశ్వ,మృగ,పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి,విశా	వృష,మిథు,కట,తుల	భోజనానంతరము, భార్య 6 మాసములు
	గు,శు	11,12,13	శ్రవ,ధని,శత,శుభం. జ్యేష్ట, రేవతిమధ్యమం	ధను, మీన	గర్భిణిగా నుండకూడదు

For Private Use Only

భార్గవ సిద్ధాంత పంచాంగము

ప్రతిరోజు సూర్యోదయం నుండి 24 ని॥ల చొప్పున ఫలితము చూడాలి.
దీనిని అనుసరించుట శ్రేయోదాయకం.

గం.ని.	గం.ని.	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
6-00	6-24	లాభం	వివాదం	ధనలాభం	దుర్వార్త	ధనలాభం	కార్యజయం	కష్టము
6-24	6-48	ధనలాభం	లాభం	సుఖం	మనోవ్యధ	కలహం	మిత్రలాభం	సుఖం
6-48	7-12	కలహం	క్షేమం	భయం	ధనలాభం	భయం	ధనలాభం	విరోధం
7-12	7-36	అనారోగ్యం	ధనలాభం	కష్టములు	కార్యజయం	శుభం	శుభం	ధనలాభం
7-36	8-00	చోరభయం	భూలాభం	జయం	భయం	కార్యసిద్ధి	విరోధం	జయం
8-00	8-24	శత్రువృద్ధి	ధననష్టం	సుఖం	సుఖం	కార్యజయం	జయం	కార్యజయం
8-24	8-48	కార్యసిద్ధి	కార్యసిద్ధి	సుఖం	సుఖం	ధనలాభం	హాని	కార్యలాభం
8-48	9-12	సుఖం	వస్తుప్రాప్తి	భయం	భీతి	లాభం	స్నేహం	సన్మానం
9-12	9-36	క్షేమం	ఇష్టసిద్ధి	విరోధం	ధనలాభం	కలహం	అశుభం	కార్యహాని
9-36	10-00	మిత్రవృద్ధి	సుఖం	మనోభయం	మిశ్రమఫలం	కార్యజయం	మిశ్రమఫలం	అనారోగ్యం
10-00	10-24	కార్యభంగం	స్త్రీలాభం	సుఖం	కార్యసిద్ధి	వృద్ధిలాభం	సౌఖ్యం	సౌఖ్యం
10-24	10-48	సుఖం	కార్యసాధన	కార్యహాని	మిశ్రమం	శుభం	ధనలాభం	సంతాపం
10-48	11-12	జయం	కార్యహాని	మిశ్రమం	శుభం	ధనలాభం	క్షేమం	భయం
11-12	11-36	కార్యసిద్ధి	వివాదం	భయం	లాభం	ఆరోగ్యం	కార్యసిద్ధి	మిత్రప్రాప్తి
11-36	12-00	కలహం	కార్యసిద్ధి	కష్టము	శుభం	నష్టం	వాహనభీతి	జయం
12-00	12-24	ఇష్టసిద్ధి	ఇష్టలాభం	రోగపీడ	సౌఖ్యం	పనినష్టం	సుఖం	ధనలాభం
12-24	12-48	కార్యహాని	ధనలాభం	లాభం	ఫలసిద్ధి	విరోధం	భయం	శుభం
12-48	1-12	జయం	కార్యజయం	కార్యసిద్ధి	క్షేమం	కార్యసిద్ధి	శుభం	మిశ్రమం
1-12	1-36	ఇష్టసిద్ధి	శుభం	కార్యహాని	మిశ్రమఫలం	బంధనం	సుఖహాని	కార్యసిద్ధి
1-36	2-00	సంతాపం	మిశ్రఫలం	ఉద్యోగం	వివాదం	హాని	ధనవ్యయం	కార్యజయం
2-00	2-24	ధనవ్యయం	సుఖం	వ్యర్థం	ఇష్టసిద్ధి	కలహం	కార్యజయం	జయం
2-24	2-48	విరోధం	మనస్తాపం	కార్యహాని	లాభం	జయం	సౌఖ్యం	మిశ్రమం
2-48	3-12	ధనలాభం	కార్యసిద్ధి	అపజయం	ఉద్యోగం	కార్యభంగం	భయం	విరోధం
3-12	3-36	శత్రువృద్ధి	ప్రయాణం	శత్రుజయం	విజయం	అశుభం	కార్యహాని	రోగపీడ
3-36	4-00	కలహం	ధనలాభం	ధనవ్యయం	అభీష్టసిద్ధి	స్నేహం	నష్టం	మనస్తాపం
4-00	4-24	రోగం	విద్యాలాభం	సుఖం	శుభం	అధికజయం	అపవాదులు	లాభం
4-24	4-48	ధనలాభం	కార్యనష్టం	కార్యలాభం	క్షేమం	కలహం	భయం	కార్యసిద్ధి
4-48	5-12	కార్యసిద్ధి	గౌరవం	క్షేమం	జయం	మనోభీతి	పనినష్టం	లాభం
5-12	5-36	నష్టం	శుభం	కార్యసిద్ధి	ఉద్యోగలాభం	జయం	కార్యజయం	సుఖం
5-36	6-00	భూలాభం	అధికారం	సౌఖ్యం	అశుభం	కార్యసిద్ధి	ధనలాభం	జయం

ఉపనయన వయస్సుకు ఫలం

విద్య కోరువారు	–	5వ సంవత్సరం
ఉత్తమ సంతానం	–	6వ సం॥
బ్రహ్మవర్చస్సు	–	7వ సం॥
ఆయుష్షు	–	8వ సం॥
తేజస్సు	–	9వ సం॥
అన్ని సౌఖ్యములు	–	10వ సం॥
ఇంద్రియ భోగములు	–	11వ సం॥
పశువృద్ధి	–	12వ సం॥
జయము	–	13 సం॥
పౌరుషం	–	14వ సం॥
అన్ని కోరువారు	–	15వ సం॥
రాజ్యం	–	16వ సం॥

పంచకరహితము : (1) ముహూర్త సమయమునకు గల తిథి వార నక్షత్ర లగ్న సంఖ్యలను కూడి ఆ మొత్తమును 9 చే భాగించగా మిగిలిన శేషము. 1. మృత్యు పంచకము, 2. అగ్ని పంచకము, 4. రాజపంచకము, 6. చోరపంచకము. 8. రోగ పంచకము. ఈ ఐదును పరిహార్యములు. (2) పక్షాంతరమున కృష్ణపక్షమందలి ముహూర్తములకు తిథిని శుక్లపక్షాదిగా గణన చేయవచ్చును. మతాంతరానుసారముగా గత తిథిని, లగ్న సంఖ్యను కలిపిన మొత్తమును 9 చే భాగించగా వచ్చిన శేషమును అనుసరించి పై విధముగా పంచకమును నిర్ణయింప వచ్చును. ఈ పద్ధతి యందును కృష్ణపక్షమందలి ముహూర్తములకు తిథిని శుక్ల పక్షాదిగా గణన చేయవచ్చును. (3) ధ్రువరీత్యా పంచక రహితము:- మేషమునకు 4, కన్యకు 3, తులకు 2, వృశ్చికమునకు 1, ధనుస్సుకు 0, మకరమునకు 1, కుంభమునకు 2, మీనమునకు 3. ఈ ప్రకారముగా ధ్రువక సంఖ్యను చేర్చి రహితము చేయవలెను. ప్రయాణమునకు, వ్యవసాయమునకు, వ్యాపారమునకు, చెరువులు త్రవ్వించుటకు, ధనము దాచుటకు, శివలింగ ప్రతిష్ఠాదులకు ధ్రువక యుక్తముగా రహితము చేయవలెను.

Dr. Nadupuri Raja Kumar Sharma

నవగ్రహములు - 'గోచార ఫలములు'

గ్రహం	1	2	3	4	5	6	7	8	9	10	11	12
రవి	స్థానంలోమార్పు	భయం	సంపద	మానభంగం	భయం	శత్రుభయం	దేహపీడ	రోగం	భయం	ధనలాభం	ఆరోగ్యం	ఖర్చు
చంద్ర	సౌజన్యం	ఖర్చు	ధనలాభం	రోగం	కార్యనాశనం	ధనం	ధనలాభం	వ్యయం	అశాంతి	ధనలాభం	సుఖం	దుఃఖం
కుజ	నష్టం	వ్యయం	ధనలాభం	శత్రుపీడ	శత్రుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధ	బంధనం	ధనలాభం	ఖర్చు	శత్రుభయం	దరిద్రం	ఆభరణం	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	ఖర్చు
గురు	గమనం	ధనలాభం	ఆపద	నాశనం	సంపత్తు	కష్టము	ఆరోగ్యం	ఆపద	ధనలాభం	ఆపద	సంతోషం	పీడ
శుక్ర	ఆరోగ్యం	భోగభాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	ఆపద	కష్టం	భయం	ధనలాభం	ఆపద	సౌఖ్యం	ధనలాభం
శని	విపత్తు	ఆపద	సంపత్తు	కుక్షిరోగం	సుతక్షయం	లక్ష్మీ	రాజదండం	దుఃఖం	రోగం	పీడ	ధనలాభం	కష్టం
రాహు	ఆందోళన	విరోధం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతానం	విరోధం	ధనలాభం	హాని
కేతు	భయం	విరోధం	సౌఖ్యం	గౌరవహాని	ధననాశం	సుఖం	భీతి	ఆపద	కలహం	విరోధం	ధనాగమనం	హాని

27 నక్షత్రములు, నవగ్రహ, జప, దాన హోమాదులు

నక్షత్రములు			గ్రహ నామం	నవ రత్నములు	జపపూజ	నవధాన్యములు	జపసంఖ్య	ఫలం
కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాడ	రవి	కెంపు (Ruby)	అభిషేకం	గోధుమ	6 వేలు	ఆరోగ్యం, ఆయుర్వృద్ధి
రోహిణి	హస్త	శ్రవణం	చంద్ర	ముత్యము (Pearl)	గౌరీ	బియ్యం	10 వేలు	కార్యసిద్ధి, మనశ్శాంతి
మృగశిర	చిత్త	ధనిష్ఠ	కుజ	పగడము (Coral)	సుబ్రహ్మణ్య	కందులు	7 వేలు	శత్రుజయం, ఋణవిముక్తి
ఆర్ద్ర	స్వాతి	శతభిషం	రాహు	గోమేధికము (Agate)	దుర్గాపూజ	మినుము	18 వేలు	ధనప్రాప్తి, కామనాతృప్తి
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	గురు	పుష్యరాగము (Topaz)	నమక, శివసహస్రం	సెనగ	16 వేలు	కుటుంబవృద్ధి, గౌరవం
పుష్యమి	అనూరాధ	ఉత్తరాభాద్ర	శని	నీలము (Sapphire)	శివపూజ	నువ్వులు	19 వేలు	ఆరోగ్యవృద్ధి, మృత్యుంజయం
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	బుధ	పచ్చ (Emerald)	విష్ణుపూజ	పెసలు	17 వేలు	బుద్ధిబలం, మనశ్శాంతి
మఘ	మూల	అశ్విని	కేతు	వైఢూర్యము (Cat's Eye)	గణపతి	ఉలవ	7 వేలు	ఆరోగ్యం, గ్రహపీడ
పుబ్బ	పూర్వాషాఢభరణి		శుక్ర	వజ్రము (Diamond)	లక్ష్మీపూజ	బొబ్బర్లు	20 వేలు	ధనవృద్ధి, జనాకర్షణ

Dr. Bulusu Padma Raju

అమృతాది యోగములు

నక్షత్రము	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	సిద్ధ	సిద్ధ	అసి	మర	అమృత	అమృత	సిద్ధ
భరణి	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	అసి	మృత్యు	సిద్ధ	అమృత	మర	సిద్ధ	అమృత
రోహిణి	సిద్ధ	సిద్ధ	అమృత	సిద్ధ	ఉత్సాహం	సిద్ధ	అమృత
మృగశిర	సిద్ధ	అసి	సిద్ధ	సిద్ధ	అమృత	సిద్ధ	సిద్ధ
ఆరుద్ర	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ	మర	మర	సిద్ధ
పునర్వసు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్యమి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అసి	సిద్ధ	సిద్ధ
ఆశ్లేష	మర	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర	మర
మఖ	మర	మర	సిద్ధ	సిద్ధ	అమృ	మర	అమృ
పుబ్బ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	మర	అమృ
ఉత్తర	అమృ	సిద్ధ	అమృ	అమృ	మర	సిద్ధ	ఉత్సా
హస్త	అసి	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ	అమృ	మర
చిత్త	సిద్ధ	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర
స్వాతి	అమృ	మర	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర
విశాఖ	ఉత్సా	మర	మర	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అనూ	మర	సిద్ధ	అసి	అసి	సిద్ధ	సిద్ధ	సిద్ధ
జ్యేష్ఠ	మర	సిద్ధ	ఉత్సా	సిద్ధ	ప్రభ	మర	సిద్ధ
మూల	అమృ	సిద్ధ	అమృ	మర	సిద్ధ	అమృ	సిద్ధ
పూ.షా.	సిద్ధ	ఉత్సా	సిద్ధ	అమృ	సిద్ధ	ప్రభ	సిద్ధ
ఉ.షా.	అమృ	మర	ప్రభ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శ్రవణం	అమృ	అమృ	అమృ	సిద్ధ	సిద్ధ	మర	సిద్ధ
ధనిష్ఠ	మర	సిద్ధ	సిద్ధ	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శతభిషం	సిద్ధ	సిద్ధ	మర	అసి	మర	సిద్ధ	అమృ
పూ.భా.	సిద్ధ	మర	మర	అమృ	సిద్ధ	సిద్ధ	మర
ఉ.భా.	అమృ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మర
రేవతి	అమృ	సిద్ధ	సిద్ధ	ఉత్సా	సిద్ధ	ఉత్సా	ప్రభ

సి = సిద్ధయోగము, అమృ = అమృతయోగము, ప్ర.అ.= ప్రబల అరిష్టము, మర = మరణయోగం, ఉత్సా = ఉత్సాదయోగం, అసి = అమృతసిద్ధియోగం. గమనిక : సిద్ధ, అమృత, అమృతసిద్ధ యోగాలు మంచివి.

త్రిజ్యేష్ఠ వివరణ

జ్యేష్ఠులైన వధూవరులకు జ్యేష్ఠమాసంలో పెళ్ళి చేయకూడదు. జ్యేష్ఠులు అంటే తొలిచూలు పిల్లలని అర్థం. వధువు కంటే ముందు కాని, వరునికంటే ముందుగాని, ఒకరుగాని, చాలమందిగాని పుట్టినవారు చనిపోతే ఆ చనిపోయినవారిలో ప్రథములే జ్యేష్ఠులు అవుతారు. బ్రతికి వున్నవారిని బట్టి నిర్ణయించకూడదు. జన్మక్రమం చూడకుండా స్త్రీలలో స్త్రీ జ్యేష్ఠురాలని, పురుషులలో పురుషుడు జ్యేష్ఠుడని కొందరు వ్యవహరిస్తారు. అది సరికాదు. వధూవరులిరువురు జ్యేష్ఠులై జ్యేష్ఠమాసంలో పెళ్ళి అయితే అది త్రిజ్యేష్ఠ.

వధూవరులలో ఒకరు మాత్రమే జ్యేష్ఠులు అయి వారిలో ఒకరిది జ్యేష్ఠా నక్షత్రమై జ్యేష్ఠమాసంలో పెళ్ళి అయితే అది కూడా త్రిజ్యేష్ఠ అవుతుంది. వారిరువురు జ్యేష్ఠులు కాకున్న జ్యేష్ఠమాసంలో పెళ్ళి అయిన అదికూడ త్రిజ్యేష్ఠ అవుతుంది. వధూవరులు ఇరువురు జ్యేష్ఠులు అయి వారిలో ఒకరిది జ్యేష్ఠా నక్షత్రమై జ్యేష్ఠమాసములలో పెళ్ళి అయితే అది జ్యేష్ఠ చతుష్టయం అవుతుంది. ఇద్దరూ జ్యేష్ఠులై వారిరువురి నక్షత్రాలు జ్యేష్ఠులై జ్యేష్ఠమాసంలో పెళ్ళి అయితే అది జ్యేష్ఠ పంచకం అవుతుంది. ఏవిధంగానైనా జ్యేష్ఠాచతుష్టయంగాని, జ్యేష్ఠ పంచకంగాని పనికిరాదు.

నిద్ర మేల్కొనగానే దర్శనీయ వస్తువులు

నిద్రనుండి మేలుకొనగానే సువర్ణము, దీపము, అద్దము, సూర్యనారాయణ స్వామి, భార్య తనయందు ప్రేమగలవారిని, తన కుడిచేయి, సంతోషం కలిగించే వస్తువులు, ఎర్రచందనం, సముద్రము, పొలము, మృదంగము, మేఘముచే కప్పబడిన పర్వతం,

Dr. Eluripuranam Padmanabha Sarma

దూడగల ఆవు వీటిలో ఏదో ఒకదానిని చూసిన యెడల ఉత్తమం. అడవి ఏనుగు, నల్లకోడి, రాజదర్శనము, గోపురం వీనిని కూడా చూచుట మంచిది.

అవయవములు అదురుటవలన ఫలితములు

పురుషులకు కుడి భాగములందును, స్త్రీలకు ఎడమ భాగములందు అవయవముల అదిరిన శుభ ఫలితములను, పురుషులకు ఎడమ భాగమున, స్త్రీలకు కుడిభాగమున, అవయవములు అదిరిన అ అంగములకు చెప్పిన ఫలితములు చెడు ఫలితములు కలిగించును.

తల పైభాగమున – స్థిరాస్తులు, భూలాభములు; నుదురు – గృహ మరియు స్థాన అభివృద్ధి; కనుబొమల మధ్య – స్నేహితుల లాభము; కంటికొనలయందు – ఇష్టమైన వస్తులాభము; కంటి క్రింద – విజయములు; ముక్కు – సుఖసౌఖ్యములు, ఇష్టత; చెక్కిళ్ళు – పురుషులకు భార్యాలాభము; స్త్రీలకు భర్తలాభము; చెవులు – ఇష్టమైన మాటలు వినుట; పెదవులు – విందుభోజన వసతులు; కంఠము – భోగభాగ్యములు, సౌఖ్యములు; భుజములు – భోగవృద్ధి, మనోభీష్టత, చేతులు –ధనధాన్య వస్తు లాభములు; రొమ్మునందు – విజయములు; స్థనములందు – ఇష్టమైన వస్తు, వస్త్ర, వాహన లాభము; హృదయమున – మానసిక బాధ; కడుపు – ధనము; నాభి – బదిలీలు, స్థలమార్పులు; వీపున – అపజయము; మొలయందు – సంతోషం, వెనుక తొడలు – దోషము; ముందు తొడలు – సహాయము; మోకాళ్ళయందు – వ్యాధి, పిక్కలు – శ్రమాధిక్యము, పాదములు – స్థానంలో మంచి మార్పు, పాదముల వ్రేళ్ళు – ఉపకరించే ప్రయాణాలు.

ఏకోదరులకు ఉపనయన వివాహములు

ఒకే తల్లికి పుట్టిన ఇద్దరు కుమారులకు ఒక సంవత్సరములో ఉపనయనంగాని, వివాహంగాని చేయకూడదు. కుమారునకు ఉపనయనము, కుమార్తెకు వివాహము చేయవచ్చును. కుమార్తె వివాహము కంటె కుమారుని ఉపనయనము ముందు చేయవలెను. ఒక కుమారునకు, ఒక కుమార్తెకు ఒక సంవత్సరంలో వివాహం చేయవచ్చును. అయితే కూతురు వివాహం మాత్రం ముందు చేయవలెను. ఇద్దరు కొడుకులను ఒకే సంవత్సరంలోనే ఉపనయన వివాహాలు చేయరాదు. కవల పిల్లలకు స్త్రీ పురుషులకు మాత్రము జ్యేష్ఠక్రమముగా ఒక సంవత్సరం లోనే ఉపనయన వివాహములను చేయవచ్చును.

బృహస్పతి ప్రవేశం - వివిధ నదులకు పుష్కరాలు

1. మేషరాశిలో ప్రవేశము: – గంగానది పుష్కరం – ఉత్తరప్రదేశ్‌లో కాశీ, నారణాసి, బెనారస్) హరిద్వార్
2. వృషభరాశిలో ప్రవేశం – నర్మదానది పుష్కరం – గుజరాత్‌లో నాగేశ్వర్
3. మిథునరాశిలో ప్రవేశం – సరస్వతీనది పుష్కరం – ఉత్తరప్రదేశ్‌లో భీంపూర్
4. కర్కాటక రాశిలో ప్రవేశం – యమునానది పుష్కరం – ఉత్తరప్రదేశ్‌లో మధుర
5. సింహరాశిలో ప్రవేశం – గోదావరీ నది పుష్కరం – ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి, భద్రాచలం.
6. కన్యారాశిలో ప్రవేశం – కృష్ణానది పుష్కరం – ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, అమరావతి, వేదాద్రి
7. తులారాశిలో ప్రవేశం – కావేరీ నది పుష్కరం – కర్ణాటకలో శ్రీరంగం
8. వృశ్చికరాశిలో ప్రవేశం – తామ్రవర్ణినది పుష్కరం – బాణతీర్థం,
9. ధనూరాశిలో ప్రవేశం – పుష్కరిణి నది పుష్కరం – అజ్మీర్‌వద్ద
10. మకరరాశిలో ప్రవేశం – తుంగభద్రానది పుష్కరం – ఆంధ్రప్రదేశ్‌లో మంత్రాలయం, కర్నూలు, కర్ణాటకలో హంపి, విజయనగరం
11. కుంభరాశిలో ప్రవేశం – సింధూనది పుష్కరం – కాశీ, గంగానదిలో చేయవచ్చు
12. మీనరాశిలో ప్రవేశం – ప్రణీతనది పుష్కరం – ఆంధ్రప్రదేశ్‌లో బెల్లంపల్లి, చోప్రాలోను, మార్కొండ

Dr Bhuvanagiri Padmaja Rani

పుష్కర సమయమున పుణ్యదానములు

రోజులు	పూజా దైవము	చేయవలసిన దానములు	విశేష పుణ్యకార్యక్రమములు	జపమంత్రము
1వ రోజు	శ్రీవిష్ణుపూజ	రజితం, సువర్ణం, భూమి,ధాన్యం	హిరణ్యశ్రాద్ధము	గురు
2వ రోజు	సూర్యుడు	లవణం,వస్త్రము, గోవు	అన్నదానము	పుష్కర
3వ రోజు	లక్ష్మీ	ఫలాలు, కూరలు, బెల్లం, అశ్వం	ద్రవ్యదానము	నారాయణ
4వ రోజు	గణపతి	నెయ్యి, నూనె, ఆవుపాలు, తేనె, పానకం	బ్రాహ్మణపూజ	నారాయణ
5వ రోజు	కృష్ణుడు	ధాన్యముతో నిండిన బండి, ఎద్లు, దున్నలు	స్వయంపాకం	సూర్య
6వ రోజు	సరస్వతీపూజ	గంధం, కస్తూరి, కర్పూరం	రోగులకు ఉచిత మందులు	లక్ష్మీ
7వ రోజు	గౌరీపూజ	ఆసనం, శయ్య, పల్లకి, ఊయల, గృహం	ఒకరికైనా భోజనం	గణేశ
8వ రోజు	శంకరుడు	పూలదండ, అల్లము, కందులు, కర్రతో చేసిన వస్తువులు	వస్త్రదానం	కృష్ణ
9వ రోజు	అనంతుడు	దుప్పట్లు, కన్యాదాన నిమిత్తం, దాసదాసీనిమిత్తం ధనం	పితృదేవతలకు పిండప్రదానం	సరస్వతి
10వ రోజు	నరసింహస్వామి	సువర్ణము, రజితం, కలశం, ముత్యాలు	కలశం, వస్త్రం	పార్వతి
11వ రోజు	వామనపూజ	యజ్ఞోపవీతం, గ్రంథములు, వస్త్రాలు, తాంబూలం	అన్నదానం	శివమంత్రము
12వ రోజు	శ్రీరామపూజ	షోడశమహాదానాలు, తాంబూలం	సాలగ్రామదానం	రామమంత్రము

నవగ్రహములు - మహాదశ - అంతర్దశా పట్టిక

దశలు	రవి సం.నె.రో.	చంద్ర సం.నె.రో.	కుజ సం.నె.రో.	రాహు సం.నె.రో.	గురు సం.నె.రో.	శని సం.నె.రో.	బుధ సం.నె.రో.	కేతు సం.నె.రో.	శుక్ర సం.నె.రో.	మొత్తము సం॥
రవి	0-3-18	0-6-0	0-4-6	0-10-24	0-9-18	1-11-12	0-16-6	0-4-6	1-0-0	6
చంద్ర	0-6-0	0-10-0	0-7-0	1-6-0	1-4-0	1-7-0	1-5-0	0-7-0	1-8-0	10
కుజ	0-4-6	0-7-0	0-4-27	1-0-18	0-11-16	1-1-9	0-11-27	0-4-27	1-2-0	7
రాహు	0-10-24	1-6-0	1-0-18	2-8-12	2-4-24	2-10-6	2-6-18	1-0-18	3-0-0	18
గురు	0-9-13	1-4-0	0-11-6	2-4-24	2-1-18	2-3-12	2-3-6	0-11-6	2-8-0	16
శని	0-11-12	1-7-0	1-1-9	2-10-6	2-6-2	3-0-3	2-8-9	1-1-9	3-2-0	19
బుధ	0-10-6	1-5-0	0-11-27	2-6-8	2-3-6	2-8-9	2-4-27	0-11-27	2-10-0	17
కేతు	0-4-6	0-7-0	0-4-27	1-0-18	0-11-6	1-1-9	0-11-27	0-4-27	1-2-0	7
శుక్ర	1-0-0	1-3-0	1-2-0	3-0-0	2-8-6	3-2-0	2-10-0	1-2-0	3-4-0	20

Dr Fouupugani Padmaja Rani

శకున ప్రకరణము

శుభశకునములు : పండ్లు, పుష్పములు, మంగళ వాయిద్యములు, ఛత్రచామరములు, ఐరావతము, గుఱ్ఱము, పూర్ణకుంభము, చెరకు, పాలు, అన్నము, పెరుగు, ఆవు, బియ్యము, కల్లుకుండ, మాంసము, పొగలేని నిప్పు, తేనె, చలువ వస్త్రాలు, అక్షతలు, వీణ, మృదంగం, శంఖం, నల్లకోతి, భ్రమరము, ఘంటానాదం, జయశబ్దము, మంగళవస్తువులు, ఎదురుగా మృదువైన వాయువులు వీచుట, లేదా వెనుక నుండి ప్రయాణమునకు అనుకూలమైన గాలులు వీచుట, తెల్లని వృషభము, అద్దము మొలైనవి ఎదురునుండి వెళ్ళుటను, వధూవరులు తెల్లని వస్తువులు శుభప్రదము, కన్య, ముత్తైదువు, పెండ్లి ఊరేగింపు, ఇద్దరు బ్రాహ్మణులు.

అశుభశకునములు : నూనె, కట్టెలమోపు, ముష్టివాడు, కుంటికుక్క, ముక్కులేనివాడు, గ్రుడ్డివాడు, రోగి, కుంటివాడు, రజస్వల, గర్భిణీ స్త్రీ, బొగ్గులు, రాళ్ళు, నువ్వులు, మినుములు, గొఱ్ఱెలు, నపుంసకులు, పిల్లి, పంది, దూది, మజ్జిగ, బూడిద, కురూపి, చెడు జంతువులు, ఆయుధమును ధరించినవాడు, విరోధి, ఒకే తుమ్ము (రెండు తుమ్ములు వినిపిస్తే మంచిది) (బయలుదేరిన తరువాత వినిపించిన తుమ్ము మంచిది), ఏడుపు వినబడుట, అకాల వర్షము, అపానవాయువు విడచుట, ముక్కు చీదుట, బల్లి పడుట, ఊక, కలహము, చెడుమాట, వెళ్ళవద్దని కోరుట, భోజనం చేయమని అడుగుట, సిద్ధవస్తువులు జారుట, దెబ్బతగులుట, తొట్రుపడుట, మనసు కీడు శంకించుట, ఆరోగ్యం లేకుండుట, గుడ్లగూబ అరచుట, ఎక్కడికి వెళున్నావు అని ప్రశ్నించుట, నేను కూడా వస్తాను అని చెప్పుట ఇవన్నియు అశుభశకునములు, వితంతువులు, జుట్టు విరబోసుకున్నవారు, జుట్టులేనివారు, ఒంటి బ్రాహ్మణుడు, కాషాయబట్టలు కట్టినవారు, పాము, కొత్తకుండ.

అశుభ శకునములు ఎదురైన వెంటనే ఇంటిలోనికి వెళ్ళి కాళ్ళు, చేతులు కడుగుకొనవలెను. కూర్చొని కొంచెం నీటిని త్రాగి ఇష్టదైవమును ప్రార్థనచేసి, తదుపరి మరియొక శుభశకునమును చూసుకొని ప్రయాణం చేయవలెను. ప్రయాణమై వెళ్ళిన వెంటనే ఇల్లు కడుగుట, ఇల్లాలు తలస్నానము చేయుట అనునవి పనికిరాదు.

బల్లిపాటునకు ఫలములు

శిరస్సు – కయ్యము, ముఖము – బంధుత్వము, కనుబొమల నడుమ – అధికారి అనుగ్రహము, పైపెదవి – ధననష్టము, క్రింద పెదవి – ధనలాభము, ముక్కు చివర – అనారోగ్యము, కుడిచెవి – దీర్ఘాయువు, ఎడమచెవి – వ్యాపార లాభము, నేత్రములు – శిక్ష, గడ్డము – అధికార దండనము, నోరు– ఆందోళన, కంఠము – శత్రుహాని, కుడిభుజము – ఆరోగ్యం, ఎడమభుజము– స్త్రీ లాభము, కుడిముంజేయి – పేరుప్రతిష్టలు, ఎడమ ముంజేయి – అనారోగ్యము, స్తనయుగ్మము – ధాన్యలాభం, రొమ్మున, నాభి – ధనలాభం, గోళ్లు – ధననష్టం, జుట్టుకొన – ప్రాణభయము. ఈ ప్రదేశములలో తొండ పాకినను ఫలమిటులనే ఉండునని తెలుసుకొనవలయును.

పుట్టు మచ్చల ఫలితములు

పుట్టు మచ్చ నుదుటి కుడి భాగంపైనా, కుడి కణత మీదైనా వున్న భాగ్యము, సంపదలు కలుగును. కుడిచెవి చివరనున్న జలగండము, కుడి చెవి మీదగాని, ఎడమ చెవిమీదగాని వున్న వారు భాగ్యవంతులు. గౌరవనీయులు. కండ్ల ఎడమ, కొలకులయందున్న మనసుకు కష్టం కలవారు, కనుబొమల పైన వున్న వివాహం త్వరగా అవుతుంది. ముక్కు రంధ్రముల

కింద భాగంలో వుంటే భాగ్యశాలురవుతారు. ముక్కుపైన వుంటే అధిక ప్రయాణాలు. కుడి బుగ్గపైన వుంటే యుక్త వయస్సులో వివాహం, గడ్డంపైన వుంటే గొప్పవారు అవుతారు. పెదవులుపైన వుంటే తిండిపై ఆసక్తి, మెడపైన వుంటే భాగ్యశాలి అయిన భార్య దొరుకుతుంది. మెడ కుడి ప్రక్కన వుంటే చాలా గొప్పవారవుతారు. భుజముపైన వుంటే బాధ, ఎడమ భుజముపైన వున్న బుద్ధిమంతులు, దూరదృష్టి, చంకకు, గుండెకు దగ్గర వుంటే భాగ్యవంతులు, గౌరవనీయులవుతారు. చేతిమీద ఉన్నవారు ఐశ్వర్యము కలిగి, సంతానం, సుఖసంతోషాదులు పొందుతారు. కుడిరొమ్ముపైన ఉన్నవారు మంచి తెలివితేటలున్నవారై కష్టపడి పనిచేయువారై వుంటారు. రొమ్ము ఎడమభాగంలో వుంటే దారిద్ర్యంచే బాధలు పొందుతారు. గుండెకు ఎడమ భాగమున వున్న కఠినంగా, మోటుగా మాట్లాడతారు. తొందరపాటు స్వభావం గలవారు అవుతారు. కడుపుపైన వున్న తిండిపై ఆసక్తి, కడుపు కింద భాగమున వున్న అనారోగ్యంతో బాధపడుతారు. కడుపునకు ఎడమ ప్రక్కన వుంటే సంతోషమును, మితిమీరిన సౌఖ్యాన్ని కోరతారు. కడుపు మధ్యభాగమున వున్న అనారోగ్యంతో బాధపడతారు. ఎడమ తొడపై వున్న అనారోగ్యము, కుడి తొడపై వున్న వివాహం మూలంగా కాని వివాహానంతరం గాని గొప్ప ధనవంతులవుతారు. మోకాలిపై వున్న స్త్రీ మంచి నడవడి కలిగి, ప్రేమ, అనురాగముగల భర్తను కలిగి వుంటుంది. కుడిపాదం మీద కలవారు మంచి తెలివితేటలు గలవారును, మంచి వాక్చాతుర్యం, ఎడమ మోకాలిపై వున్న స్త్రీ సత్ సంతానవతి అవుతుంది. కాళ్ళ గుత్తులమీదను, పాదాలమీదను వున్న పురుషులు, సున్నిత స్వభావులుగాను, స్త్రీలు కఠిన స్వభావులుగాను వుంటారు.

కలలు - ఫలితములు

స్వప్నములో గుఱ్ఱములు, రథములు, ఏనుగులు, పర్వతములు వీటిని ఎక్కినట్లుగా, ఫలవృక్షములు, బంగారము, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, ఆవు పాలు, ఆవు నేయి, కన్య, వేశ్య, రత్నాలు,ముత్యాలు, శంఖము దేవతా విగ్రహాలు, చందనము, తీర్థయాత్రాస్థలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పాయసం తింటున్నట్లు, ఆభరణములు ధరించినట్లు, జయించినట్లు, ఇష్టదేవతా దర్శనప్రాప్తి, విమానయానము, ఉన్నత పదవి అలంకరించుట, పౌర సన్మానాలు, పల్లకి, గాలిలో తేలిపోవుట, సూర్యచంద్రులు, సాధు పురుషులు, గురువులు, తల్లి, చెల్లెలు, భార్య, వదిన, అత్త, సంగీత పరికరములు, నాట్యము, కల్లు, మంటలు, నక్షత్రములు, నిండుగా ప్రవహించే నదులు, తోటలు, ఉద్యానవనాలు మొదలైనవి స్వప్నమునందు కనిపించుటను శుభప్రదముగా భావించవలయును.

చెరసాలలో నుండుట, నదీ ప్రవాహమున కొట్టుకుపోవుట, వాహనముల నుండి పడుట, బురదలో కూరుకుపోవుట, మరణవార్త వినుట, క్షవరం చేయించుకొనుట, ముండ్లపొదలో చిక్కుకొనుట, ఉరిశిక్ష పడినట్లు, తనను ఇతరులు కొట్టినట్లు, తనచేతిలోని ఫలములు ఇతరులు లాగుకొనునట్లు, సర్పము, దున్నపోతు, గాడిద, కాకి, పిల్లి, నక్క, ఆముదము, నువ్వులు, నల్లని వస్తువులు, బూడిద, బొగ్గులు, ఎముకలు, ఆయుధములు, ముండ్లు, యమకింకరులు, భూతప్రేత పిశాచాదులు, క్షుద్రవిద్యలు చేసే వ్యక్తులు, మంత్రగాండ్లు, వధ్యుడు, రక్షకభటులు, సంకెళ్ళు, ఇనుప గొలుసులు, బిచ్చగాండ్లు, రోగగ్రస్తులయినవారు, రైలు, ఓడ, పడవ, అరణ్యములలో సంచరిస్తున్నట్లు, క్రూరజంతువులు, వేట, శవాలు, స్మశానము, రక్తము, పొగ, మలిన వస్త్రములు ధరించినట్లు, పసిపిల్లలు, చీకటి గుహలు, శత్రువు, కోతి (హనుమద్భక్తులకు కలలో కనిపిస్తే ఆంజనేయ స్వరూపంగా, శుభప్రదంగా భావించొచ్చు) మొదలగు దుష్టస్వప్నములు చెడును సూచించును.

Padmashree Dr. Ganapathi Sthapathi

వైద్య జ్యోతిషము - శాంతి క్రియలు

పూర్వజన్మ కృతం పాపం వ్యాధిరూపేణ పీడ్యతే ।
తచ్ఛాంతి రౌషధైర్దానైః జపహోమ క్రియాదిభిః ॥

పూర్వజన్మ పాపము, వ్యాధిరూపములో బాధిస్తుంది. దానికి శాంతి ఔషధులు. దానాలు, జపాలు హోమాదులు నిర్వహించడము. ఇవి అనారోగ్యాన్ని నివారిస్తాయి. ఈ విషయాన్ని ఆయుర్వేద గ్రంథాలలో కూడా గమనించవచ్చును. భారతీయమైన వైద్యవిధానములో దోష నిరూపణ, దోషనివారణ, ప్రధాన పాత్రను కలిగివున్నాయి. మందులు వేసినా అనారోగ్యము తగ్గని పరిస్థితులలో దోషనివారణ చర్యలు చేయడం లోకంలో కనిపిస్తూ వున్నది. కానీ దోషము కలిగాక ఆ నివారణ చర్యలు చేపట్టడము, చేతులు కాలాక ఆకులు పట్టుకోవడము లాంటిది. వాస్తవస్థితిలో మనము జ్యోతిషశాస్త్రాన్ని ముందుగా అనారోగ్యము నివారించడము కోసము వినియోగించుకోవటము వలన ఎక్కువ మేలు పొందగలుగుతాము. జ్యోతిర్వైద్యము అంటేనే 'అనారోగ్యాన్ని ముందుగా గుర్తించి నివారించుకునే విధానము. "Prevention is better than cure" అనారోగ్యము రాకముందే దాన్ని నివారించుకునే విధానము మన భారతీయ జ్యోతిష్యములో మాత్రమే దొరుకుతుంది. ఆ కారణంగా దోషనివారణ చర్యలు కోసము ఆలోచించే వైద్యవిధానాన్ని మనము జ్యోతిర్వైద్యంగా గుర్తించవచ్చును. మిగిలిన దేశాలలోని జ్యోతిషములో (అనగా వెస్టర్న్ జ్యోతిషము మొదలైనవానిలో) ఈ రకమైన నివారణ చర్యలు అంతగా గోచరించవు. భారతీయ జ్యోతిషములో మాత్రమే ఈవిధమైన నివారణ చర్యలకు పెద్దపీట వేయటం జరిగింది.

జ్యోతిషశాస్త్రరీత్యా గ్రహదోషాలు అనే పదము సామాన్యంగా వింటుంటాం. గ్రహాలు చెడ్డవనీ, పీడాకారులనీ కాదు. గ్రహాలు తమ వాతావరణానికి అనుగుణంగా విభిన్న కాంతులను భూమిపై ప్రసరింపచేస్తాయి. గ్రహసంబంధమైన కాంతి ప్రభావాలు సరిగా లేకపోవటము వలన ఆ శరీరంలో ఆయా కాంతులకు సంబంధించిన ధాతువుల వృద్ధి ఆగిపోతుంది. అందువలన గ్రహశాంతులకు ప్రాధాన్యమిచ్చి ఆయా గ్రహాలను ఆరాధిస్తారు. సంహితలోని ఈ విభాగమే ఒక రకమైన వైద్యప్రక్రియ. జప, హోమ, దానాదులు ఆధునిక కాలంలో హోమ థెరపీ, జెమ్ థెరపీ, మ్యూజిక్ థెరపీ, నక్షత్ర గ్రహానుకూలమైన చెట్లు పెంచడంద్వారా వైద్యములాంటి అనేకమైన ప్రాకృతిక వైద్యాలు అన్నీ కలిపి జ్యోతిర్వైద్యము అనే ప్రత్యేక విభాగంగా పరిగణిస్తున్నారు. జ్యోతిషశాస్త్రము ప్రకారము వ్యక్తి జాతకాన్ని బాగుగా పరిశీలించి ఏ గ్రహమువల్ల అననుకూల పరిస్థితి ఏకాలంలో ఏర్పడుతుందో అధ్యయనము చేసి ఆయా సమయాలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తెలియజేసేది మన జ్యోతిర్వైద్యము.

Dr. Padmaja Nair

(శరీర ప్రక్రియలు ఏవి సరియైన విధంగా జరగాలన్నా మనస్సుయొక్క ప్రాధాన్యమే అధికము. మనస్సు ప్రభావము లేకపోతే ఇబ్బందులు అధికంగా ఉంటాయి. మనస్సుకు జ్యోతిషశాస్త్రరీత్యా చంద్రుడే కారకుడు. ఇంద్రియాలద్వారా విషయాన్ని గ్రహించేవాడు, ఆలోచించేవాడు, ఆసక్తి పెంచేవాడు, ఇష్టాయిష్టాల మూలకారకుడు చంద్రుడే. ప్లాస్మా అనే ద్రవపదార్థము ద్వారా శరీరాన్ని స్పందింపజేసేవాడు చంద్రుడు. అదేవిధంగా రోగానికి కూడా మూలమైన వాడు చంద్రుడే. అంటే రోగానికి మూలస్థానము మనస్సు అయితే రోగనివారణ కూడా మనస్సు మూలం కావాలి. అందుకే వైద్యం ముందుగా మనసుకి కావాలి. జ్యోతిర్వైద్యంలో మనస్సు ప్రాధాన్యం అధికము. శాంతి ప్రక్రియలన్నీ మనసుని గట్టి పరిచేవి. హోమం, జపం, దానం, అర్చనం మొ॥ అన్నీ మనస్సుపైనే ప్రభావాన్ని చూపిస్తాయి. రోగాన్ని తగ్గిస్తాయి.

ఓషధులు : ఏ రోగం ఏ గ్రహమువల్ల జన్మించిందో ఆ గ్రహముయొక్క శుభకిరణాలు ద్వారా జనించిన మూలికలు స్నానంలో ఉపయోగించే విధానము.

దానము: ఏ అనారోగ్యానికి ఏ గ్రహము కారణమో ఆ గ్రహానికి చెందిన పదార్థాలను (ఉదా: రవి–గోధుమలు, బియ్యం – చంద్రుడు) ఇతరులకి దానము చేయుటవలన ఒక వ్యక్తి ఒక వస్తువును తాను అనుభవించినప్పటికన్నా ఇతరులకి ఇచ్చి వారు ఆనందము అనుభవిస్తే తానెక్కువ ఆనందిస్తాడు. ఇతరులకు దానము చేస్తూ ఆనందము అనుభవించుటవలన అనారోగ్యము తగ్గుతుంది.

జపము : జపముద్వారా మనస్సు ఏకాగ్రము అవుతుంది. విశిష్టమైన శక్తితో, మనస్సు అనారోగ్యము నివారించబడుతుంది. తాను చేసిన జపముతో అనారోగ్యాన్ని నివారించగలరు. తనకాశక్తి లేనపుడు ఇతరులు చేసిన జపము కూడా తన రోగాలను నివారించగలదు. కారణం మనసులన్నింటిలోనూ పదార్థము ఒక్కటే. అత్యాశకు లోనుకాని వ్యక్తి చేసే జపం, ప్రార్థన, స్తోత్రపారాయణ వలన అనారోగ్యాలు నివారించబడతాయి.

హోమం : ఏ అనారోగ్యానికి కారణమైన గ్రహమునకు చెందిన మూలికలను ఆ గ్రహము యొక్క మంత్రంద్వారా ధ్యానించి హోమం చేస్తే ఆ మూలికలు పొగద్వారా వ్యాపించి వాతావరణంలో ప్రవేశించి అనారోగ్యాలను నివారిస్తాయి.

మొక్కల పెంపకం : జన్మనక్షత్రానికి సంబంధించిన వృక్షాలను పెంచి వాటిపై నుండి వచ్చే గాలిని పీల్చడంద్వారా సూక్ష్మీకృతమైన ఆ వృక్షశక్తి వ్యక్తికి, ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతిని అందిస్తుంది. ఆ వృక్షాలను పెంచడం, పూజించడం, వాటిని సంబంధ ఆహారపదార్థాలను స్వీకరించడం శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

జెమ్ థెరపీ : (ఆధునిక కాలంలో జెమ్ థెరపీ పేరుతో రత్నములు వైద్యంలో ఉపయోగించే విధానము ఒకటి ఉంది) రత్నాలకు సంబంధించిన ప్రధాన భస్మం (పగడం భస్మం, మౌక్తిక భస్మం మొ॥నవి) ఆయుర్వేదంలో

Dr. Eduppuvani Padmaja Rani

వినియోగిస్తున్నారు. దాన్ని మనము దృష్టిలో పెట్టుకుంటే హోమియో వైద్యవిధానములో రత్నాల సూక్ష్మపు కాంతి వినియోగించి వైద్యం చేసే విధానము. ఆయుర్వేద విధానములో భస్మాలు వినియోగించే వైనము అనారోగ్యము చేశాక తీసుకునే నివారణ చర్యలుగా గోచరిస్తాయి.(రత్నముల యొక్క సూక్ష్మకాంతులను వినియోగించుటవలన అనారోగ్యము రాకుండానే ముందు జాగ్రత్త తీసుకునే విధానము గోచరిస్తుంది) దీన్ని మనము దృష్టిలో పెట్టుకుంటే వర్తమాన కాలములో ఖరీదైన వైద్యవిధానాలు, వైద్యమందే భయము సృష్టిస్తున్నాయి. ఆ కారణంగా మనము ఈ జ్యోతిర్వైద్య విధానాన్ని అనుసరిస్తే (శాంతి ప్రక్రియలద్వారా) అనారోగ్యం రాకుండానే అనారోగ్యానికి ప్రతిక్రియగా రత్నధారణను వినియోగించవచ్చు.

❖ ❖ ❖

రాజకీయనేతల భవిష్యత్తు(2018-2019)

శ్రీ నరేంద్రమోడీ :

వీరికి గతంలో వున్న సానుకూలత లేకున్నా కొంతవరకూ సానుకూలంగా నడుస్తుంది. ఎప్పుడో జరిగిన నేరాలు కూడా బహిర్గతమైన ఈ సమయంలో వాటి ప్రభావాలకు లోనుకాక తప్పదు. గతంలో గౌరవించిన వ్యక్తులు కూడా ప్రస్తుతం విమర్శలకు పూనుకుంటారు. అసాధ్యాలను సుసాధ్యం చేసుకొని ఘనత ఉన్నప్పటికీ వాటిని విస్మరించి లోట్లు వెతకడానికి ఎక్కువమంది ప్రయత్నిస్తారు. మొత్తంపై గౌరవాన్ని నిలబెట్టుకోవడం జరుగుతుంది. తన లక్ష్యాలను కూడా చాలావరకూ సాధించగలుగుతారు. వాస్తవానికి సమాజం అంతా పుణ్య బలాన్ని పెంచుతూ సరి అయిన పాలకులను మంచి మార్గాల్లో నడిచేట్లు చేయటానికి వారిద్వారా సమాజాన్ని కాపాడటానికి "స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీం మహీశాః" మొదలగు రీతిలో దైవాన్ని ప్రార్థించడం అవసరం.

శ్రీ కె.చంద్రశేఖరరావు :

ప్రజాభిమానం బాగుంటుంది. నిరుద్యోగులకు విద్యార్థులకు సంతృప్తి పరచే అంశంలో తగిన శ్రద్ధ అవసరం. అసంతృప్తులే ఉద్యమాలకు

Dr Eduupuganti Nadhaja Rani

కారణాలు అవుతాయి. ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరము. దైవారాధన ఎల్లవేళలా కాపాడుతుంది. హోమాలకు యాగాలకు ప్రాధాన్యత ఇచ్చి వ్యక్తిగా ఆయా కార్యాలను కొనసాగించటం వారికి, రాష్ట్రానికి కూడా మేలు చేస్తుంది. ఆరోగ్యపరంగా వైద్య రక్షణతోపాటు ఆధ్యాత్మిక రక్షణ కూడా అవసరం. రైతుల రక్షణ పుణ్య బలాన్ని పెంచుతూ ఒడిదుడుకుల నుంచి కాపాడుతుంది.

శ్రీ చంద్రబాబు నాయుడు :

పిండికొద్దీ రొట్టె అంటారు. కానీ రొట్టె కొద్ది పిండిని సంపాదించే ప్రయత్నంలో ఉంటారు. పిండినా కూడా అవసరాలు తీర్చకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయడం కొంత ఇరకాటంలో పెడుతుంది. సముద్రాన్ని ఈదుకొచ్చినట్లుగా మొత్తంపై లక్ష్యాలను సాధించే ప్రయత్నాల్లో శ్రమ పడుతుంటారు. ఆశ్రమ ప్రజలు గుర్తిస్తారు. అక్కున చేర్చుకుంటారు. విజయావకాశాలు మధ్యమంగా ఉంటూ మొత్తంపై ప్రజల మన్ననలను పొందుతారు.

శ్రీ రజనీకాంత్ :

కళారంగంలో ఉన్న ప్రజాదరణ ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తమైన ఆ అభిమానం పాలన విషయంలో పూర్తిగా కనబడుతుందని అనుకోవడం కష్టం. అయినప్పటికీ కలుపుకొనే లక్షణం వలన పాలనలో కూడా ఆదరణ ఉంటుంది. ముఖ్యంగా ప్రజల అవసరాలు ఏంటి అని ప్రజల నుండి సమాచారం సేకరించే పద్ధతి వీరి విజయానికి దోహదం చేస్తుంది. ఆధ్యాత్మిక ప్రగతి పరిణతి:ఆరోగ్యాన్ని మెరుగు చేస్తే .... పాలనలోని ఒడిదుడుకులు ఆందోళనలు ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశాలు ఉంటాయి అని గ్రహించాలి.

శ్రీ పవన్ కళ్యాన్ :

ప్రజాదరణ ఉంది కానీ పనులలో ఆలస్యాలు ప్రజలకు రుచించవు. వాస్తవానికి సినిమా యొక్క గెలుపుకి పలువురి ప్రజ్ఞ తోడ్పడుతుంది ఆ విజయము అంతా తానొక్కడిదే అనుకోవడం వల్ల ఏకైక వ్యక్తిగా ప్రజల ముందుకి రావడం వలన ప్రజల ఆదరణని పొందటం కష్టం. ప్రజల అవసరాలని గుర్తిస్తున్నప్పటికీ ఎక్కడ చూసినా తానొక్కడే కనిపించుట వలన ప్రజలలో విశ్వాసాన్ని కలిగించడం కష్టం. కొందరితో కలిసి పనిచేయడం వలన సమిష్టి కృషి సత్ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంది.

D:\Roopa\grant-i-Padma-ia-rani

శ్రీ కేటీఆర్ :

ఘర్షణలకు తావు లేని ప్రవర్తన ముందడుగు వేయటానికి దోహదం చేస్తుంది. ప్రజలకోసంనేను అనే భావన నుంచి పదవికై పోరాటం ఆరాటం ఇబ్బందికి గురిచేసే అవకాశం ఉంది. ప్రజల అవసరాలు గుర్తిస్తుంటే పదవులు వెనకాలే వస్తాయి. పదవులను ముందు పెట్టుకొని వాటికోసమే పయనం అన్నట్లు వ్యవహరించుట వలన చిక్కులు ఎదురవుతాయి ప్రజాసేవ జీవిత లక్ష్యం కావాలి కానీ పదవి సేవనం లక్ష్యం కావటం అయితే చిక్కులకి గురి చేస్తుంది.

శ్రీ జగన్ :

అనుకరణ సహజమైన ప్రజా సేవ కాదు .ఎన్నికల ముందు గుర్తొచ్చే సేవాభావాన్ని ఆలోచనాపరులు మేధావులు గుర్తిస్తూనే ఉంటారు. ప్రజలు ఆలోచనపరులు . మతము,వర్గము మాత్రమే ఇచ్చే ఆదరం దీర్ఘకాలికం కాదు, ఎత్తుగడలకు కూడా : ఇతరులను ఆశ్రయిస్తే అవసరాలకు సరైన నిర్ణయాలు రావడం కష్టం. ప్రజాదరణ మనసులోంచి రావాలి. అవసరాలకి తగినట్లుగా తాత్కాలిక వేషధారణలతో తాత్కాలిక ఆశ్రితులను నమ్ముకుంటే విజయం అంచు మీదే ఉంటుంది.

శ్రీ రాహుల్ గాంధీ :

తానేమీ తప్పులు చేయకుండా జరిగిన తప్పులను తాను బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉంటే అనుభవ రాహిత్యం గెలుపునకు దూరం చేస్తుంది. అనుభవజ్ఞుల అనుభవాన్ని స్వీకరించటానికి కూడా కష్టమై మన మాట వినే వారు మంచివారు అన్న విధానాన్ని పాటిస్తే తాత్కాలిక విమర్శల వల్ల కొద్ది కొద్ది విజయాలు దక్కినా దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బతినే అవకాశాలున్నాయి. ఆధ్యాత్మిక బలం అనుకరణవల్ల రాదు ..సహజం అయితే ఆదినుంచి ఉండాలిగా

శ్రీ అమిత్ షా :

పదవిలోని వారికి అంటిపెట్టుకొని ఉండినీ నుంచే పదవులను తాము పొంది స్వప్రయోజనాల లో ఉపయోగించుకుంటే పక్కవారి బలంతో తాత్కాలిక విజయములు పొందిన వాస్తవాన్ని గ్రహించిన ప్రజలు సరియైన సమయంలో సరియైన భావాలు ప్రకటించగల రు. ఈ సత్యాన్ని గుర్తించి పక్కవారు ప్రజా సేవకులు అయితే వారి ప్రక్కన ఉన్నంత మాత్రం చేత మనకి కూడా తిరుగులేదన్నకోవడం భ్రాంతి. సత్యమైన అంశాలను గుర్తించి నిజమైన ప్రజాసేవకు పూనుకుంటే దీర్ఘకాలిక ప్రయోజనాలు దక్కుతాయి.

Dr. Eguvuganti Padmaja Rani

శ్రీ దినకరన్ :

ప్రజలను మభ్య పెట్టడం వల్ల వచ్చే విజయాలు నిజమైన విజయాలని అనుకోవడం మంచిది కాదు. శక్తినంతటినీ ఒకేచోట కేంద్రీకరించు కోవడం వల్ల వచ్చిన విజయాలకు సానుభూతి తోడుఐనందున ఘనవిజయం అయినప్పటికీ విస్తృతమైన విజయావకాశాలకు ఆ బలం సరిపోదు. అంతా నేనే అన్న భావన దీర్ఘకాలం కొనసాగటం కష్టం. ఆరోగ్యవిషయంపై ప్రత్యేక శ్రద్ధ అవసరము .నలుగురితో కలసి పనిచేయటం వలన కొన్ని విజయాలకు అవకాశం ఉంది. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్న ప్పుడు ఇంకా మభ్య పెట్టడం కష్టం.

శ్రీ యోగీఆదిత్య నాథ్ :

ప్రజలనే దైవాలుగా భావిస్తూ చేసే సేవ అనుకోని అవకాశాలను ఇస్తుంది. పాలనలోకి దిగాక క్రిందివారు చేసే తప్పులు కూడా నాయకత్వానికే వర్తిస్తాయి, ఈ సత్యాన్ని గుర్తించి వచ్చిన అవకాశాలను మరింత పటిష్టత తో ప్రజాసేవకు వినియోగించుట వలన దీర్ఘకాలికత్వాన్ని సాధించగలుగుతారు. పనిలో వేగం కంటే ఆచితూచి వ్యవహరించడం, అందరిని కలుపుకుంటూ సమన్వయమైన ధోరణిలో వ్యవహరించటం, ఆరోగ్యము పై శ్రద్ధ చూపటం కనీస కర్తవ్యాలు అని గ్రహించాలి.

రచయిత్రి పరిచయం

పేరు	:	**డా॥ ఈడ్పుగంటి పద్మజారాణి**
వృత్తి	:	చీఫ్ ఆస్ట్రో వాస్తు కన్సల్టెంట్ శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లిమిటెడ్, హైదరాబాద్. పద్మముఖి జ్యోతిర్వాస్తునిలయం...కన్సల్టెంట్
భర్త	:	శ్రీ ఈడ్పుగంటి నందగోపాల్, ఎం.ఎస్సీ, ఎం.బి.ఎ., సీనియర్ మేనేజర్ (ఐ.టి), బ్యాంక్ ఆఫ్ బరోడా, హైదరాబాద్.
సంతానం	:	చి॥ ఈడ్పుగంటి హరిహర్‌నందన్, 8 సం॥
గౌరవ డాక్టరేట్	:	ఇంటర్ అమెరికన్ యూనివర్సిటీ ఫ్లోరిడా (అమెరికా) (జ్యోతిషంలో అంతర్జాతీయ స్థాయిలో)
ఇతర రంగములు	:	ఆధ్యాత్మిక, యోగా, సాహిత్య, జ్యోతిష, వాస్తు, సంఖ్యా శాస్త్రాలు మరియు జ్యోతిషం, వాస్తు ద్వారా ప్రొఫెషనల్ కౌన్సిలింగ్
ముద్రిత రచనలు	:	నటులు - జాతక యోగాలు, యోగులు - యోగ జాతకులు, ఖర నామ సంవత్సర నుండి పంచాంగ రచన
అవార్డులు / టైటిల్స్ (జ్యోతిషంలో)	:	జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్ వారి బంగారుపతకం, కులపతి స్మారక పురస్కార్, జ్యోతిర్ వాస్తు ప్రజ్ఞా విశారద, జ్యోతిష విశ్వ విజయ్, సంకట మోచనాచార్య (కలకత్తా) జ్యోతిష చూడామణి - మహర్షి కాలజ్ఞానం పత్రిక వారి పురస్కారం జ్యోతిష రత్నాకర, భవిష్య వాణి మాసపత్రిక వారి పురస్కారం, పంచాంగ భారతి, జ్యోతిర్వాస్తు విజ్ఞాన దీపిక - అరుణోదయ ఆర్ట్ క్రియేషన్స్.
అవార్డులు / టైటిల్స్	:	కృషి రత్న, మాతృశ్రీ, ప్రకృతి మాత, వంశీ వేద ఉగాది పురస్కారం, రాజీవ్‌గాంధీ సద్భావనా అవార్డ్, విద్యాపూర్ణిమ ఎన్.టి.ఆర్ పంచరత్న స్మారక పురస్కారం, ఎక్స్‌లెన్సీ అవార్డు, ఉగాది పురస్కారం - ఆం.ప్ర. సాంస్కృతిక శాఖ, ATA ఉగాది పురస్కారం (ఉత్తమరచన), విశ్వసాహితీ దామోదరం సంజీవయ్య అవార్డు (ఉత్తమ హాస్యకథలు), కోడూరి లీలావతి స్మారక అవార్డు (ఉత్తమ రచన)
ఇతరములు	:	ఇండియాబుక్, యునీక్ వరల్డ్ రికార్డ్స్, స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్

dr.eduguganti padmaja Rani

Selected among top 100 Indian record holder Padmaja Rani by India Book Of Records



జ్యోతిష కేసరి, జ్యోతిర్వైద్యరత్న

డా॥ సి.వి.బి. సుబ్రహ్మణ్యం

హెడ్ - జ్యోతిషశాఖ,

శ్రీ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాద్ - 500 001.

భారతీయ పంచాంగం ప్రకృతితో సహజీవనం చేసేది. ఆ కారణంగా చిత్తుకార్తెతో ప్రారంభం అయి ఆకు రాలు కాలంతో పూర్తయ్యే సంవత్సరం మనకే ఉంది. చైత్రమాసం, పౌర్ణమి, తిథి, ఇలాంటివన్నీ ఆకాశంలో ప్రత్యక్షంగా కనిపించేవి. మిగిలిన కాలమానాలకు సంవత్సర గణనాలకు ఆకాశంలో ప్రమాణం ఏమీలేదు. తేదీలు మాత్రమే గుర్తుపెట్టుకొని తిథి, సంస్కృతిని మరిచిపోతే సామాజిక స్థితి చాలా చాలా బాధాకరము. మనం ఈ తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాల సంస్కృతిని సమాజంలో ఎక్కువమందికి చేర్చాలనే సత్సంకల్పంతో చేసిన ఈ ప్రయత్నం ముదావహం. చి. ఉప్పుగుండ్ల పద్మజారాణి, ఎం.ఫి. (జ్యోతిషం)లో ఆ సంవత్సరం విద్యార్థులలో విశ్వవిద్యాలయ అగ్రశ్రేణి పొందిన తొలి మహిళా జ్యోతిష వాస్తుశాస్త్ర పట్టభద్రురాలు. శ్రీ ఖర నామ సంవత్సరమునుండి పంచాంగరచనకు వీరు శ్రీకారం చుట్టారు. మహిళా పంచాంగకర్తగా వీరు ధైర్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి మేలు చేయాలని కోరుతున్నాను.

సుబ్రహ్మణ్యం

ఈ పంచాంగము దొరకు ప్రదేశములు

పద్మముని జ్యోతిర్వాస్తు నిలయము, మ్యూసల్లగుంట, హైదరాబాద్	9440250852
పద్మముని జ్యోతిర్వాస్తు నిలయము, పెవాయ్, ముంబాయి	9849250852
పద్మముని జ్యోతిర్వాస్తు నిలయము, అక్కయ్యపాలెం, విశాఖపట్టణం	9849250852
హెచ్.ఎస్.పబ్లికేషన్స్, హైదరాబాదు	9393007560
హెచ్.ఎస్.పబ్లికేషన్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు	9912222976
హెచ్.ఎస్.పబ్లికేషన్స్, విశాఖపట్టణం	8143383814
హెచ్.ఎస్.పబ్లికేషన్స్, ముంబాయి	7506976164
మేక్ ఆస్ట్రో సర్వీసెస్, విశాఖపట్టణం	9949334383
మేక్ ఆస్ట్రో సర్వీసెస్, విశాఖపట్టణం	9908180260

Archive.org Digitized by eGangotri